అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

సోమవారం 27-01-2025
సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 11 | సంచిక : 27 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

అరుణపతాకమా..రెడ్ సెల్యూట్



సీపీఐ(ఎం) జెండాను ఎగురవేసిన మాజీ ఎంపీ మిడియం బాబురావు

ఆకట్టుకున్న చిన్నారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జీవీ రాఘవులు

14లో



బీజేపీ మనుగడ హిందూత్వ..కార్పొరేట్లపైనే

సరళీకరణ విధానాలు, సామాజిక అణచివేతపై పోరు

కాషాయ కుయుక్తులను ఐక్యంగా తిప్పికొట్టాలి

- స్వతంత్ర బలాన్ని పెంచుకోవాలి
- వామపక్షాల ఐక్యత కీలకం : సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ ప్రారంభ ఉపన్యాసంలో పార్టీ సమన్వయకర్త ప్రకాశ్ కరత్

సంగారెడ్డి నుంచి బి.వి.యన్.పద్మరాజు

హిందూత్వ సిద్ధాంతం, కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడటమనే రెండు స్తంభాల మీద ఆధారపడి బీజేపీ మనుగడ సాగిస్తోందని సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు, ఆ పార్టీ సమన్వయకర్త ప్రకాశ్ కరత్ వ్యాఖ్యానించారు. విశాల ప్రజా ఉద్యమాల ద్వారా వాటిని ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. వీటితోపాటు సరళీకరణ ఆర్థిక విధానాలు, సామాజిక అణచివేత, కుల వివక్షపై పోరాడాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. స్వతంత్ర బలాన్ని పెంచుకోవటంతోపాటు వామపక్షాల ఐక్యత కోసం కృషి చేయాలని సూచించారు. సంగారెడ్డి పట్టణం (సీతారాం ఏచూరి నగర్, మల్లు స్వరాజ్యం ప్రాంగణం)లో కొనసాగుతున్న సీపీఐ (ఎం) నాలుగో రాష్ట్ర మహాసభలు ఆదివారం నాటికి రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా జి.నాగయ్య, పోతినేని సుదర్శన్, టి.జ్యోతి, జాన్‌వెస్లీ, ఎమ్‌డీ అబ్బాస్ అధ్యక్షవర్గంగా నిర్వహించిన ప్రతినిధుల సభలో ప్రకాశ్ కరత్ ప్రారంభోపన్యాసం చేశారు. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను ఆయన ఈ సందర్భంగా సోదాహరణంగా వివరించారు. గత మూడేండ్లుగా అంతర్జాతీయ స్థాయిలో పలు మార్పులు సంభవించాయని తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధాలను ప్రస్తావించారు. ఇతర దేశాలు, ప్రజలందరూ శాంతిని కోరుకుంటున్న ప్రస్తుత తరుణంలో అమెరికా మాత్రం ఇజ్రాయిల్‌కు మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో మన భారత ప్రభుత్వం కూడా ఇజ్రాయిల్‌కు మద్దతునివ్వటం శోచనీయమని అన్నారు. ఇప్పుడు అమెరికాలో అధికారాన్ని చేపట్టిన ట్రంప్ 'అమెరికా ఫస్ట్' అనే నినాదాన్ని ఇవ్వటం ద్వారా ఆర్థికంగా, రాజకీయంగా, వాణిజ్యపరంగా ఇతర దేశాలపై ఆధిపత్యాన్ని చెలాయించేందుకు ప్రయత్నిస్తున్నారని ...14లో



ప్రశ్న ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుంది

ప్రాణత్యాగాలు చేసేదివారే..

రోజుకోపార్టీ మారే వాళ్లు విమర్శిస్తే భయపడాల్సిన అవసరం లేదు 14లో.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సౌహార్ద సందేశం

CPIM

కార్మికుల విరాళాలతోనే మహాసభ

భవిష్యత్ ఉద్యమాల కోసం స్కీం వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికుల చందాలు

చారిత్రాత్మక వేతన ఒప్పందాలు చేయడంలో విజయవంతం 14లో.

ఆహ్వాన కమిటీ చైర్మెన్ చుక్కరాములు



హిందూత్వ అంటే.. హిందువుల సంక్షేమం కాదు

బీజేపీ భావజాలాన్ని నిరోధించాలి



మూఢ విశ్వాసాన్ని పెంచేలా కుట్రలు

కాషాయపార్టీ ప్రమాదాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఐక్య పోరాటాలు : సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో కార్యదర్శి తమ్మినేని

సంగారెడ్డి నుంచి బొల్లె జగదీశ్వర్

అఖిల భారత స్థాయిలో బీజేపీ ప్రమాదకరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా బీజేపీతోనే ప్రమాదమని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ ఎనిమిది ఎమ్మెల్యే సీట్లు, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సమానంగా ఎనిమిది ఎంపీ సీట్లు గెలిచిందని గుర్తు చేశారు. బీజేపీని ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ నడుపుతున్నదని చెప్పారు. అది మన దేశాన్ని హిందూత్వ దేశంగా మార్చాలని భావిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీ హిందూత్వ భావజాలానికి వ్యతిరేకంగా సైద్ధాంతిక పోరాటం చేస్తామన్నారు. సంగారెడ్డి పట్టణంలోని సీతారాం ఏచూరి నగర్, మల్లు స్వరాజ్యం ప్రాంగణం (గోకుల్ గార్డెన్స్)లో కొనసాగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభల్లో రెండో రోజైన ఆదివారం తమ్మినేని రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి రావడం బీజేపీకి ఒక సాధనం మాత్రమేనని అన్నారు. ఇండియాను హిందూత్వ దేశంగా మార్చడమే ఆ పార్టీ అసలు లక్ష్యమన్నారు. మనుధర్మాన్ని, కులధర్మాన్ని, సనాతన ధర్మాన్ని అమలు చేయటం ద్వారా అది దేశాన్ని మధ్యయుగాల నాటికి తీసుకెళ్తుందని చెప్పారు. ప్రజల్లో మూఢవిశ్వాసాలు పెంచేలా కుట్రలు పన్నుతోందని అన్నారు. బీజేపీ చెబుతున్న హిందూత్వ అంటే హిందువుల సంక్షేమం గురించి ఆలోచించడం కాదని విశ్లేషించారు. ప్రజాతంత్ర ఉద్యమాలను ముఖ్యంగా కమ్యూనిస్టులను దెబ్బకొట్టడమే దాని లక్ష్యమని చెప్పారు. ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించడం తమ కర్తవ్యమని అన్నారు. అంతవరకే పరిమితం కాకుండా బీజేపీ భావజాలాన్ని ప్రజల్లోకి వెళ్లనీయకుండా సాంస్కృతిక రంగంలో విశేష కృషి ...2లో

CPIM

ఓపెన్ వర్సిటీ విద్యార్థులకూ ఫీజు రీయింబర్స్‌మెంట్

త్వరలోనే అన్ని అధ్యాపక ఖాళీల భర్తీ

ప్రొఫెసర్ల రిటైర్‌మెంట్ వయసు 65కి పెంచే యోచన

రాష్ట్రాల హక్కుల్ని కాలరాస్తున్న కేంద్రం

యూజీసీ ద్వారా వీసీల నియామకానికి యత్నం

ఇది రాజ్యాంగంపై దాడే..పద్మ అవార్డుల్లోనూ రాష్ట్రానికి అన్యాయం : అంబేద్కర్ విగ్రహావిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదివే పేద విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపచేస్తామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామనీ, త్వరలోనే అన్ని అధ్యాపక ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ఆదివారంనాడిక్కడి అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విశ్వవిద్యాలయంలో నాలుగు నూతన భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయస్సును 65 ఏండ్లకు పెంచడాన్ని పరిశీలిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తున్నదనీ, యూజీసీ ద్వారా యూనివర్సిటీలకు వైస్ చాన్సలర్ల నియమించాలని ప్రయత్నిస్తున్నదని చెప్పారు. ఈ విషయంలో కేంద్రం జోక్యాన్ని సహించేది లేదన్నారు. ఇది ముమ్మాటికీ రాజ్యాంగంపై కేంద్ర చేస్తున్న దాడే అని స్పష్టం చేశారు. గతానికి భిన్నంగా ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని ఆయా వర్గాల్లో నిష్ణాతులైన వారిని వైస్ చాన్సలర్లుగా నియమించామని తెలిపారు. సీఎం గ్రాడ్యుయేషన్ స్కీం ద్వారా లక్ష మంది దళిత, పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడాన్ని పరిశీలిస్తామని చెప్పారు. రాష్ట్రంలో మరో పదేండ్లు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందనీ, విద్యా వ్యవస్థను తప్పకుండా ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాల పరిధిలో జరిగే వీసీల నియామకాన్ని కేంద్రం లాగేసుకొని, వాళ్ళే వీసీలను నియమించేలా మార్గదర్శకాలు రూపొందించి డ్రాఫ్టును రాష్ట్రాలకు పంపారని వివరించారు. దీన్ని తమ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని స్పష్టంచేశారు. దీనిపై ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం సహా మరికొందరు ముఖ్యమంత్రులతో మాట్లాడుతున్నామని ...13లో

దేశ ప్రజల చూపు చంద్రవంచ వైపు..

వ్యవసాయాన్ని పండుగగా మార్చాం

కాంగ్రెస్ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు : ముఖ్యమంత్రి

వివరాలు 6లో

ఘణతంత్రం



జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

జాతీయ యుద్ధ స్మారక చిహ్నాన్ని సందర్శించిన ప్రధాని మోడీ

అమరవీరులకు నివాళి

వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను ఢిల్లీలోని రాజ్‌పథ్‌లో (కర్తవ్య పథ్) ఘనంగా నిర్వహించారు. తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధాని మోడీ జాతీయ యుద్ధ స్మారక చిహ్నాన్ని సందర్శించి, అమరవీరులకు నివాళులర్పించారు. ఆయనతో పాటు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సైనిక అధికారులు హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ కూడా పాల్గొన్నారు. ఢిల్లీలోని వీధి మార్గంలో జరిగే ...13లో

హుస్సేన్‌సాగర్‌లో అగ్ని ప్రమాదం



13లో..

రెండు బోట్లలో చెలరేగిన మంటలు..

'భారతమాత ఫౌండేషన్' మహా హారతి కార్యక్రమంలో బాణసంచా పేలి ఘటన

కనీస మద్దతు ధరపై చట్టం చేయాలి



మార్కెట్ విధాన ముసాయిదాను వెనక్కి తీసుకోవాలి

రిపబ్లిక్ డే సందర్భంగా ట్రాక్టర్లతో రైతుల నిరసన

వివరాలు 13లో

కూటి కోసం వలసొచ్చి



ఒకే కుటుంబంలోని నలుగురు మృతి

ఆటోలను ఢీకొన్న లారీ 13లో.

విద్యుత్ స్తంభాలు మీద పడి ప్రమాదం

వరంగల్ జిల్లా మామునూరులో ఘటన

వన్ షాట్.. టూ బర్డ్స్ — ఎలక్ట్రిక్ షాక్ — అటు ఆర్టీసీ.. ఇటు ఎలక్ట్రిసిటీ

మోడీ సర్కార్ మాయాజాలం సామాన్యంగా లేదు. ప్రభుత్వరంగ సంస్థల జోలికి వస్తే ప్రజా తిరుగుబాటు తప్పదని గ్రహించి, వాటిని అలాగే వదిలేసి, ప్రయివేటు, కార్పొరేట్లకు అనుకూలంగా విధాన నిర్ణయాలు తీసుకుంటున్నారు. దేశంలో ఆర్టీసీలను అలాగే ఉంచేసి, వాటిలోకి విద్యుత్ అద్దె బస్సుల్ని ప్రవేశపెట్టి, కోట్ల రూపాయల సర్కారు సబ్సిడీలు ఇస్తూ దొడ్డి తోవలో ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలకు అప్పగించేస్తున్నారు. విద్యుత్ సంస్థల జోలికి వస్తే, ఉద్యోగుల మెరుపుదాడి తప్పదని గ్రహించి, వాటిని అలాగే ఉంచేసి, క్లీన్ అండ్ గ్రీన్ పునరుత్పాదక ఇంధనం పేరుతో కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. దీనికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తందానా అంటుంది. ఏకంగా దాదాపు లక్ష ఎకరాల భూమిని అప్పనంగా కార్పొరేట్లకు అప్పగించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేసింది. ఆర్టీసీలకు విద్యుత్ బస్సుల్ని తయారుచేసుకొనే అవకాశం ఇవ్వలేదు. టీజీజెన్‌కో వంటి ప్రభుత్వ విద్యుత్ సంస్థలకు 'పునరుత్పాదక' అవకాశం ఇవ్వలేదు. రెంటి కథా ఒకటే. ఇప్పుడు ఆర్టీసీతో పాటు ప్రభుత్వ విద్యుత్ సంస్థల్ని కాపాడుకోవాల్సిన తక్షణ బాధ్యత ప్రజలు, ఉద్యోగుల ఐక్య పోరాటాలపైనే ఆధారపడి ఉంది. మరోసారి 2000 సంవత్సరం నాటి విద్యుత్ ఉద్యమ స్ఫూర్తిని పొందాల్సిన తరుణం ఆసన్నమైంది. ఉపేక్షిస్తే రెండు సంస్థల ఉనికీ ప్రశ్నార్థకంలోకి వెళ్లడం తథ్యం! అది ఇతర సంస్థలకు విస్తరించేందుకు ఎంతో సమయం పట్టదని గ్రహించడం అనివార్యం!!

విద్యుత్ బస్సులతో ఆర్టీసీకి ముప్పు

యుద్ధానికి సిద్ధమవుతున్న కార్మికసంఘాలు



విద్యుత్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రయివేటుపరం చేయొద్దంటూ ఆర్టీసీ కార్మిక సంఘాలు ఆందోళనల బాట పట్టాయి. ఆర్టీసీలను నేరుగా ప్రయివేటీకరిస్తే, కార్మికులు, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నదని భావించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్య నియంత్రణ పేరుతో విద్యుత్ బస్సుల్ని తెరమీదికి తెచ్చాయి. ఈ బస్సుల్ని తయారుచేసేది వందశాతం ప్రయివేటు సంస్థలే. ఎలక్ట్రిక్ బస్సుల్ని ...13లో

పొంచిఉన్న 'పునరుత్పాదక' ముప్పు

కాలుష్యం పేరుతో కార్పొరేట్లకు అప్పగించే యత్నం


ఎస్ఎస్ఆర్ శాస్త్రి



సంఘటితంగా ఉన్న విద్యుత్‌రంగాన్ని విచ్ఛిన్నం చేయడం కేంద్రంలోని మోడీ సర్కారుకు సవాలుగా మారింది. ఆ శక్తిని ఎదుర్కోలేక దొడ్డితోవ మార్గాలను వెతుకుతోంది. ఆయాచితంగా 'పునరుత్పాదక ఇంధనం' అనే ఆయుధం లభించింది. ఇప్పుడున్న సిస్టంను టచ్ చేయకుండానే విద్యుత్‌రంగాన్ని మొత్తంగా కార్పొరేట్లకు అప్పగించేందుకు చకచకా పావులు కదులుతున్నాయి. రెండు ...13లో

సోలార్ విద్యుత్ భూమి లెక్కలు

- ఒక మెగావాట్ సోలార్ విద్యుత్‌కు కావల్సిన భూమి 4 ఎకరాలు
- ప్రస్తుతం (2023-24) రాష్ట్రంలో సోలార్ వ్యవస్థాపిత సామర్థ్యం 7,889 మెగావాట్లు
- 1 మెగావాట్‌కు 4 ఎకరాలు చొప్పున, 7,889 మెగావాట్లకు భూమి విస్తీర్ణం 31,556 ఎకరాలు
- 2030 నాటికి రాష్ట్రంలో సోలార్ వ్యవస్థాపిత సామర్థ్యం అంచనా 19,874 మెగావాట్లు
- 19,874 మె.వా (-) 7,889 మె.వా., = 11,985 మె.వా.,
- 11,985 మె.వా., X 4 ఎకరాలు = 47,940 ఎకరాలు



- తెలంగాణ స్టేట్ జాగ్రఫికల్ ఏరియా మొత్తం - 1,12,077 చదరపు కిలోమీటర్లు
- ఒక చదరపు కి.మీ.,కు 247.1 ఎకరాలు 2.47 ఎకరాలు ఒక హెక్టార్
- 1,05,496 ÷ 247.1= 426.96 చదరపు కిలోమీటర్లు

- 2035 నాటికి టార్గెట్ కెపాసిటీ అంచనా - 26,374 మెగావాట్లు
- 26,374 మె.వా., (-) 19,874 మె.వా.,= 6,500 మె.వా.,
- 6,500 మె.వా., X 4 ఎకరాలు = 26,000 ఎకరాలు

మొత్తం కావల్సిన భూమి వివరాలు

- 47,940 X 26,000 = 73,940 ఎకరాలు

ఇప్పటికే ఉన్న ఎకరాలు + 31,556 ఎకరాలు

మొత్తం : 1,05,496 ఎకరాలు

(అంచనా)

ప్రస్తుత పాలక శక్తులతోనే రాజ్యాంగానికి ముప్పు



రాజ్‌భవన్‌లో వైభవంగా తేనీటి విందు

- పలువులు ప్రముఖుల హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆదివారం సాయంత్రం ఇచ్చిన తేనీటి విందు కార్యక్రమంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, హైకోర్టు యాక్టింగ్ ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్, కేంద్ర బొగ్గు, గనుల మంత్రి జీ.కిషన్ రెడ్డి, కన్హా శాంతివనం వ్యవస్థాపకులు కమలేష్ డీ.పటేల్, రాష్ట్ర మంత్రులు, పలువురు ఎంపీలుబీ ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 10 మందికి 'గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024'ను గవర్నర్ అందజేశారు.

గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024 అవార్డులకు ఎంపికైన సభ్యులు

ప్రత్యేక జీవితకాల సాఫల్య పురస్కారం:

1. డాక్టర్ జీ. చంద్రశేఖర్ రెడ్డి, ఐ.ఎఫ్.ఎస్., (పర్యావరణ పరిరక్షణ)

వ్యక్తిగత విభాగము:

2. దుశర్ల సత్యనారాయణ (పర్యావరణ పరిరక్షణ)
3. అరికపూడి రఘు (వికలాంగుల సంక్షేమం)
4. కుమారి జీవన్‌జీ దీప్తి (ఆటలు మరియు క్రీడలు)
5. శ్రీమతి పి.బి. కృష్ణ భారతి (సంస్కృతి)
6. ప్రొఫెసర్ యం. పాండు రంగారావు (సంస్కృతి)

సంస్థాగత విభాగము:

7. ధ్రువాంశ్ ఆర్గనైజేషన్ (పర్యావరణ పరిరక్షణ)
8. ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ (వికలాంగుల సంక్షేమం)
9. ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఆటలు మరియు క్రీడలు)
10. సంస్కృతి ఫౌండేషన్ (సంస్కృతి)

అత్యుత్తమ సేవలందించిన అధికారులకు పురస్కారాలు

సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన రిపబ్లిక్ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలందించిన అధికారులకు గవర్నర్ పురస్కారాలను అందజేశారు.

ఐఏఎస్ అధికారులు

1. ఈ.వీ.నర్సింహారెడ్డి
2. ఎస్.హరీశ్
3. అనురాగ్ జయంతి
4. ముషారఫ్ ఫారూఖీ
5. అనుదీప్ దురుశెట్టి
6. కె.వరుణ్ రెడ్డి

ఐపీఎస్ అధికారి

7. విక్రమ్ సింగ్ మాన్

ఇతర అధికారులు

8. జి.రాజేశ్వర్ రెడ్డి
9. కె.విద్యాసాగర్
10. మామిడి హరికృష్ణ
11. ఐ.నర్సింగరావు
12. కె.మనోహర్ బాబు
13. వి.సర్వేశ్ కుమార్

సత్యనారాయణ మరణం పట్ల మహేష్ కుమార్ గౌడ్ సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ జర్నలిస్ట్ ఆర్.సత్యనారాయణ మరణం పట్ల టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించిన సత్యనారాయణ శాసన మండలి సభ్యులుగా కూడా సేవలందించారని ఆయన గుర్తు చేశారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

మణిపూర్‌లో నలుగురి అరెస్టు

ఇంఫాల్ : హింసాకాండ ప్రారంభమై రెండేళ్ల దాటుతున్నా మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు ఇంకా నెలకొనలేదు. రాష్ట్రంలో రెండు వేర్వేరు ఆపరేషన్లలో నలుగురు ఆందోళనకారుల్ని అరెస్టు చేసినట్లు పోలీసులు ఆదివారం తెలిపారు.

ఇంఫాల్ వెస్ట్ జిల్లాల్లో పిఆర్‌ఇపిఎకె (ప్రొగ్రెసివ్)కు చెందిన ఇద్దరు క్రియాశీల సభ్యుల్ని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. వీరిని రిషికుమార్ సింగ్ (24), లాంగ్‌జామ్ స్గంతోయిబా (22)గా గుర్తించారు. వీరి వద్ద నుంచి ఆరు సెల్‌ఫోన్లు, రెండు పిస్టల్స్, మ్యాగజైన్లు, ఒక నాలుగు చక్రాల వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీరు ఇంఫాల్, తౌబాల్‌ల్లో దోపిడీలకు పాల్పడుతున్నారని పోలీసులు చెప్పారు.

అలాగే చురచాంద్ పూర్ జిల్లాలో యుకెఆర్‌ఎ గ్రూపునకు చెందిన మరో ఇద్దర్ని పోలీసులు అరెస్టు చేశారు.

మౌంజాంగ్ గ్రామంలో అదుపులోకి తీసుకున్న వీరిని థాంగ్రింగ్ సాంగ్ కోమ్ (45), ఎల్ వాషింగ్టన్ కోమ్ (42)గా గుర్తించారు. వీరు మాజీ సైనికులని బలవంతంగా దోపిడీలకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. వీరి వద్ద నుంచి ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.



రిపబ్లిక్ డే సందేశంలో ప్రకాశ్‌కరత్

- రాజ్యాంగ రక్షణ కోసం పునరంకితమవ్వాలని పిలుపు

న్యూఢిల్లీ : 'లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సమాఖ్యవాదాన్ని వ్యతిరేకించే శక్తులు నేడు అధికారంలో ఉన్నాయి. రాజ్యాంగానికి ప్రస్తుతం అదే ముప్పుగా మారింది' అని సీపీఐ(ఎం) నాయకులు ప్రకాశ్‌కరత్ విమర్శించారు. రిపబ్లిక్ డే స్ఫూర్తిగా మనమంతా రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. రిపబ్లిక్ డే సందేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రకాశ్‌కరత్ రిపబ్లిక్ డే ప్రసంగం పూర్తి వివరాలు.......

'ఈ గణతంత్ర దినోత్సవం ఒక ముఖ్యమైన రోజు. ఎందుకంటే ఇది భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు. మన లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రానికి ఆధారాన్ని అందించినదే రాజ్యాంగం. ఈ 75 సంవత్సరాల కాలంలో, భారతదేశం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను అభివృద్ధి చెందడం చూశాము. లౌకిక, ప్రజాస్వామ్య, సమాఖ్య సూత్రంపై రచించిన రాజ్యాంగం కారణంగానే ఇప్పటి వరకూ మనం దేశాన్ని ఐక్యంగా ఉంచగలిగాం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోగలిగాము. మన రాజ్యాంగాన్ని రూపొందించిన వారు మన భారతదేశాన్ని ప్రగతిశీల, సమ్మిళిత, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఉండాలని భావించారు. అయితే నేడు రాజ్యాంగ మనుగడ ముప్పులో ఉంది. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సమాఖ్యవాదానికి విరుద్ధమైన శక్తులు నేడు రాజ్యాధికారంలో ఉండడమే రాజ్యాంగానికి ముప్పు కలిగిస్తోంది. ఒకవైపు, మన ప్రస్తుత సమాజంలోని వైవిధ్యం, బహుళత్వ స్వభావాన్ని అంగీకరించని హిందూత్వ శక్తులు ఉన్నాయి. వీరు హిందూమతాన్ని ఇరుకైన మతపరమైన భావజాలంలోకి మార్చడానికి ప్రయత్నిస్తు న్నారు. దేశ ఐక్యత, వైవిధ్యాన్ని బలహీన పరుస్తున్నారు. లౌకిక వాదాన్ని వ్యతిరేకించే శక్తులకు సమాజంలో, ప్రభుత్వ సంస్థలలో అధికారం ఇచ్చారు.మరొక అంశం ఏమిటంటే, ఆదేశిక సూత్రాలతో ప్రభుత్వం సంపదల్లో అసమానతలను తగ్గించడానికి కషి చేయాలని, సామాజిక న్యాయం ఉండాలని రాజ్యాంగం పేర్కొంది. అయితే గత దశాబ్దంలో అన్ని వనరులను కేంద్రీకరించి కార్పొరేట్ల చేతుల్లో పోయడం ద్వారా ఈ ఆదర్శాలు కూడా బలహీనపడ్డాయి. ఇది మన సమాజంలో తీవ్ర అసమానతలకు దారితీస్తోంది. రాజ్యాంగంలో నిర్దేశించిన ఆదేశిక సూత్రాలకు విరుద్ధంగా పాలన ఉంది.

ప్రజలకు సామాజిక, ఆర్థిక సమానత్వం లేనప్పుడు, అలాగే సామాజిక-ఆర్థిక అసమానతలు పెరిగేకొద్దీ రాజకీయ సమానత్వం- రాజకీయ ప్రజాస్వామ్యం కూడా బలహీనపడతాయి. ప్రజాస్వామ్యం స్థానంలోకి నిరంకుశత్వం వస్తుంది. ఈ 75వ వార్షికోత్సవం సమయంలో గణతంత్రం ఎదుర్కొంటున్న సవాళ్లు ఇవే. కాబట్టి మన రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొన్న ఆదర్శాలను కాపాడుకోవడానికి అన్ని ప్రజాస్వామ్య, లౌకిక, ప్రగతిశీల శక్తులు కలిసి రావడం చాలా అవసరం. గణతంత్ర దినోత్సవం అంటే కేవలం ఉత్సవ కవాతులు, సంబరాలే కాదు. లౌకిక, ప్రజాస్వామ్య భారత దేశంలో మనం నిరంతరం కృషి చేస్తూ, పోరాడుతూనే ఉంటామని ప్రతినబూనడం కూడా. సోషలిజం అనే లక్ష్యం ఉన్న రాజ్యాంగం వైపు మనం ముందుకు సాగుతామనే ప్రతిజ్ఞ చేయడానికి, మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి గణతంత్ర దినోత్సవం సందర్భం కావాలి' అని కరత్ పేర్కొన్నారు.

హిందూత్వ అంటే.. హిందువుల సంక్షేమం కాదు

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని సూచించారు. ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోతే దాని భావజాలం ఓడినట్టు కాదన్నారు. ప్రజల్లో సనాతన ధర్మ భావజాలం ఉందని గుర్తు చేశారు. దాన్ని పోగొట్టేందుకు పార్టీ శ్రేణులు విస్తృతంగా పనిచేయాలని కోరారు. మతోన్మాదాన్ని ఎదుర్కొనేందుకు లౌకికవాదాన్ని సమర్థించే పార్టీలు, శక్తులు, సంఘాలు, మేధావులందర్నీ కలుపుకుని పోవాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అందుకవసరమైన విశాల ఐక్య వేదికను ఏర్పాటు చేయాలన్నారు. ఇది రాజకీయ కర్తవ్యంగా ఉండాలనీ, ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

నయా ఉదారవాద విధానాలపై పోరాడాలి

కేంద్రంతోపాటు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సరళీకృత ఆర్థిక విధానాలనే ఆయా ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని తమ్మినేని ఈ సందర్భంగా విమర్శించారు. ఆ రెండింటితోపాటు ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా ఆయా విధానాలను సంపూర్ణంగా సమర్థిస్తున్నాయని అన్నారు. బీఆర్‌ఎస్, వైసీపీ, టీడీపీ వంటి ప్రాంతీయ పార్టీలు రాజకీయ అవసరం కోసం వాటిని కొన్నిసార్లు సమర్థిస్తున్నాయనీ, మరికొన్ని సార్లు వ్యతిరేకిస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నపుడు ప్రజా సమస్యలను పరిష్కరించని బీఆర్‌ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పలు అంశాలపై విమర్శిస్తున్నదని చెప్పారు. లగచర్ల పోరాటంలో సీపీఐ (ఎం) విజయం సాధించిందన్నారు. ప్రజా సమస్యలపై కలిసి పని చేద్దామంటూ బీఆర్‌ఎస్ నేతలు అడుగుతున్నారనీ, అయితే ఆ పని చేయాలంటే బీజేపీ మతోన్మాదం పట్ల వారి వైఖరేంటో స్పష్టం చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీలు.. బీజేపీ విధానాలను విమర్శించకపోవడం రాష్ట్రానికి ప్రమాదమని హెచ్చరించారు. ఈ విషయాన్ని ఆ పార్టీలు గుర్తించడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రధాన శత్రువు బీఆర్‌ఎస్, బీఆర్‌ఎస్‌కు శత్రువు కాంగ్రెస్‌గా ఉందని చెప్పారు. బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తే బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ను కలుపుకునిపోవడానికి, వాటిని ఒక వేదికమీదకు తేవడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. బీజేపీని విమర్శించడంతోపాటు ప్రజాసమస్యలపై స్పందించే తీరు ఆధారంగానే కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పట్ల తమ వైఖరి ఉంటుందని వివరించారు. టీడీపీ, జనసేన బీజేపీతో కలిసి ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయన్నారు. ఇక్కడ కూడా ఆ మూడు పార్టీలు కలిసే ఉంటాయని చెప్పారు. బీఎస్పీ దేశంలో, ఇక్కడ ఐక్యంగా పనిచేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. మత ఘర్షణలను ఉపయోగించుకుని ఎంఐఎం ఏడు ఎమ్మెల్యే స్థానాలను గెలిచిందని అన్నారు. ముస్లిం మైనార్టీ మతోన్మాదం కూడా ప్రమాదమని వ్యాఖ్యానించారు. అయితే హిందూ మతోన్మాదంతో పోలిస్తే ముస్లిం మతోన్మాద ప్రమాదం తక్కువగా ఉంటుందని చెప్పారు. ముస్లింలు దేశంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు. కానీ హిందూ మతోన్మాదం పేరుతో బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉందని అన్నారు. అందుకే బీజేపీ, ఎంఐఎంను ఒకే గాటన కట్టలేమని చెప్పారు. సీపీఐతో కలిసి పనిచేయాలని అనుకుంటున్నామని అన్నారు. అయితే ఎన్నికల సమయంలో కలిసి పోటీ చేసే పరిస్థితి ఉండడం లేదనీ, భవిష్యత్తులో అది నెరవేరాలని చెప్పారు. వామపక్ష ఐక్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని నొక్కి చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలను నిర్మించే దిశగా మహాసభల్లో చర్చించాలని పిలుపునిచ్చారు.

కేంద్రమంత్రి వ్యాఖ్యలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం

- రాజ్యాంగంపై సదస్సులో ఎమ్మెల్సీ కే కవిత

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణలో ఇండ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వబోమని కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా 'రాజ్యాంగ పరిరక్షణ' అంశంపై తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ఏర్పాటు చేసిన సెమినార్‌లో ఆమె మాట్లాడారు. హక్కులను కాపాడటం, పరిపాలనలో పారదర్శకత, ఆదేశిక సూత్రాలు అమలు చేస్తే రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేసినట్టే అని చెప్పారు. బండి సంజయ్ బాధ్యతాయుతమైన కేంద్రమంత్రి పదవిలో ఉండి ఒక్క ఇల్లు కూడా ఇవ్వబోమని చెప్పడం సరికాదన్నారు. ఆయన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్రం రాష్ట్రాల హక్కులను హరించే చర్యలకు పాల్పడుతున్నదనీ, దాన్ని నివారించాల్సిన బాధ్యత ప్రజాస్వామికవాదులపై ఉందని స్పష్టంచేశారు. పాకెట్ డైరీలాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని దేశమంతా తిరుగుతున్నారనీ, ఆయన మొదట తెలంగాణలో హననమవుతున్న ప్రజా హక్కుల గురించి మాట్లాడాలని చెప్పారు. రాజ్యాంగ విలువల్ని సీఎం, డిప్యూటీ సీఎం తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు.



ఐఅండ్‌పీఆర్ కమిషనర్ హరీశ్‌కు పురస్కారం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్. ఎస్.హరీశ్‌ను గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రత్యేక పురస్కారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనతోపాటు పలు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంలో విశేష కృషి జరిపినందుకు ఈ పురస్కారం అందజేశారు. అలాగే వివిధ విభాగాలలో అత్యుత్తమ సేవలందించిన 13 మంది అధికారులను గవర్నర్ సత్కరించారు. ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి, పలువురు సీనియర్ అధికారులు హరీశ్‌ను అభినందిచారు.



గవర్నర్ చేతుల మీదగా అవార్డును అందుకుంటున్న టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ.ముషారఫ్ ఫారూఖీ



ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను అభినందిస్తున్న ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా



రైల్వే రక్షక దళం నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

నిర్మలమ్మ ఏం చేస్తారో !?



బడ్జెట్‌లో ఊరట కోసం సామాన్యుల ఎదురుచూపులు

- ధరాఘాతంతో బెంబేలెత్తుతున్న ప్రజానీకం
- ఎదుగూ బొదుగూ లేని ఆదాయం
- వెంటాడుతున్న నిరుద్యోగం
- పన్నుల భారంతో కుదేలు



న్యూఢిల్లీ : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతుండగా సామాన్య ప్రజలు మాత్రం ఆమె ప్రకటించే 'ఊరట' చర్యల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. ఆకాశాన్ని తాకుతున్న ఆహార వస్తువులు...ముఖ్యంగా కూరగాయల ధరల్ని నేలకు దించాలని వారు కోరుకుంటున్నారు. అరకొర ఆదాయంతో బతుకు బండిని లాగుతున్న కుటుంబాలు ధరాఘాతంతో బాగా ఇబ్బంది పడుతున్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వారి వేతనాలు పెరగడం లేదు. మరోవైపు ఉద్యోగాల కోసం ఆశగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు నిరాశే ఎదురవుతుంది. చాలినన్ని ఉద్యోగాలు అందుబాటులో లేకపోవడమే దీనికి కారణం. గత కొద్ది నెలలుగా పేద, మధ్య తరగతి కుటుంబాలు వినియోగ వస్తువుల కొనుగోలును వాయిదా వేసుకోవడమో లేదా కుదించుకోవడమో చేస్తున్నాయి. ఫలితంగా కార్పొరేట్ సంస్థల ఆదాయం కూడా పడిపోతోంది.

దిగిరానంటున్న ద్రవ్యోల్బణం


బడ్జెట్‌లో పరిష్కారం చూపాల్సిన ఐదు కీలక అంశాలపై ఆర్థిక మంత్రి దృష్టి సారించాలని సామాన్యుడు కోరుకుంటున్నాడు. వాటిలో ముఖ్యమైనది ద్రవ్యోల్బణం. కూరగాయలు, వంట నూనెలు, పాల ధరలు పైపైకి ఎగబాకుతుండడంతో వంటింటి అవసరాలు తీరడం లేదు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా కూరగాయల ధరలు బాగా పెరుగుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం సుంకాలు పెంచడంతో వంట నూనెలూ సలసలా కాగిపోతున్నాయి. ఉత్పాదక వ్యయం పెరగడంతో పాలు కూడా ప్రియమయ్యాయి. పాల ధరను లీటరుకు ఒక రూపాయి మేర తగ్గిస్తున్నట్లు అమూల్ సంస్థ ఆదివారం చేసిన ప్రకటన కొంత ఊరట కలిగించేదే. బిస్కట్ల వంటి ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల ధరలు బాగా పెరగడంతో ఇటీవలి కాలంలో కుటుంబ బడ్జెట్ అంచనాలు తప్పుతోంది. ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల్లో పామాయిల్‌ను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఖర్చులు పెరగడంతో ధరలు పెంచక తప్పదని ఇప్పటికే పలు కంపెనీలు హెచ్చరించాయి. దిగుమతి సుంకాన్ని తగ్గిస్తే వంట నూనెల ధరలు కొంతమేర దిగివస్తాయి. కంపెనీల ఉత్పత్తి వ్యయం కూడా తగ్గుతుంది.

పెరగని జీతాలు, వేతనాలు

కార్మికులు, జూనియర్ నుండి మధ్య శ్రేణి ఎగ్జిక్యూటివ్‌ల వరకూ వేతనాలు, జీతాల్లో పెరుగుదల నెమ్మదించడంతో వినియోగ వస్తువుల కొనుగోళ్లపై ఖర్చు తగ్గుతోంది. పట్టణ ప్రాంతాల్లో నెలవారీ జీతాలపై కాకుండా రోజువారీ వేతనాలపై ఆధారపడుతున్న వారి ఆదాయం గత 12 నెలల్లో కేవలం 3.4 శాతం మాత్రమే పెరిగిందని, అదే జీతాలు తీసుకునే వారి ఆదాయం 6.5 శాతం పెరిగిందని బ్రిటానియా సంస్థ తెలిపింది. పట్టణ కార్మికుల్లో రోజువారీ వేతనాలపై ఆధారపడే వారే సగం మంది కంటే ఎక్కువగా ఉంటారు. ఇంజినీరింగ్, తయారీ, ప్రాసెస్, మౌలిక సదుపాయాల కంపెనీల్లో పనిచేసే వారి వార్షిక ఆదాయ వృద్ధి రేటు 0.8 శాతం మాత్రమేనని ఫిక్కీ తెలిపింది. వినియోగ వస్తువుల అమ్మకాలు బాగా జరిపే పరిశ్రమల్లో పని చేసే వారి ఆదాయం 2019-23 మధ్య కేవలం 5.4 శాతం మాత్రమే పెరిగింది.

నెమ్మదించిన ఆర్థిక వృద్ధి

దేశాన్ని కుదిపేస్తున్న ఆర్థిక మాంద్యంపై కూడా నిర్మలా సీతారామన్ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మన దేశం 6.4 శాతం వృద్ధి రేటు సాధిస్తుందని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై (మూలధనపు వ్యయం) ప్రభుత్వం పెద్దగా ఖర్చు చేయకపోవడం కూడా ఆర్థిక వృద్ధి రేటు తగ్గడానికి కారణమవుతోంది. ప్రభుత్వం మూలధనపు వ్యయంపై నిధులు వెచ్చిస్తే సిమెంట్, స్టీల్, నిర్మాణ యంత్రాలకు డిమాండ్ పెరుగుతుంది. అప్పుడు ఫ్యాక్టరీల వినియోగ సామర్థ్యం పెరుగుతుంది. ఫలితంగా అవి మరిన్ని పెట్టుబడులు పెడతాయి. తయారీ, నిర్మాణ రంగంలో ఉద్యోగాల కల్పన జరుగుతుంది.



ఉద్యోగాల కల్పనలో వైఫల్యం

దేశంలో ఉద్యోగ, ఉపాధి కల్పన కూడా నత్తనడక నడుస్తోంది. కోవిడ్ సమయంలో లక్షలాది మంది కార్మికులు తమ గ్రామాలకు వలస వెళ్లి వ్యవసాయ పనులు చేసుకున్నారు. వారంతా నేటికీ తిరిగి పట్టణాలు, నగరాలకు చేరలేదు. పట్టణ ప్రాంతాల్లో జీవన వ్యయం అధికంగా ఉండడం, పని దొరక్కపోవడం దీనికి ప్రధాన కారణం. లేబర్ ఫోర్స్‌లో చేరుతున్న వారికి ప్రభుత్వం సరైన ఉద్యోగాలు చూపలేకపోతోంది. మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచడంతో పాటు ప్రైవేటు రంగం కూడా కార్మికులను ప్రోత్సహించే కార్యకలాపాలు చేపడితే పరిస్థితి మెరుగుపడుతుంది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మద్దతుగా కేంద్రం మరిన్ని ప్రోత్సాహకాలు అందించాల్సిన అవసరం కూడా ఉంది.

భారంగా మారిన పన్ను పోటు

స్వల్ప, మధ్య ఆదాయ వర్గాలపై పన్ను పోటు అధికంగా ఉంటోంది. జీఎస్టీ వంటి పరోక్ష పన్నుల విషయంలో ప్రభుత్వం పెద్దగా చేసేదేమీ ఉండదు. ఎందుకంటే వాటిపై కేంద్ర, రాష్ట్ర ఆర్థిక మంత్రులతో కూడిన జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకుంటుంది. కానీ వంట నూనెల వంటి అత్యవసరాలపై దిగుమతి సుంకాలను తగ్గించడం, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నుల్ని హేతుబద్ధీకరించడం వంటి చర్యల ద్వారా కొంత ఊరట కల్పించవచ్చు. దిగువ, మధ్య తరగతి వారిపై ఆదాయపన్ను భారాన్ని తగ్గించాల్సిన అవసరం కూడా ఉంది. ఈ డిమాండ్ ఎప్పటి నుండో వినిపిస్తోంది. ఆదాయపన్నును తగ్గిస్తే ప్రజల జేబుల్లో మరింత డబ్బు చేరుతుంది.

కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ కీలక అంశాలపై దృష్టి సారించి తమకు ఊరట కలిగించే చర్యలు చేపట్టాలని పేద, మధ్య తరగతి ప్రజలు కోరుకుంటున్నారు.



జెండా ఆవిష్కరణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారి



లోకాయుక్త ఆఫీసులో..



టీజీపీఎస్సీలో..



టీఎన్జీవోలో..

అంతం కాదు ఆరంభం

భారమైనా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తాం

- రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను అడ్డుకుంటాం
- పదేండ్లు దోచుకుని ప్రజలను పట్టించుకోని బీఆర్ఎస్ :
- నాలుగు సంక్షేమ పథకాల పంపిణీలో డిప్యూటీ సీఎం భట్టి



నవతెలంగాణ-కొణిజర్ల/ ముదిగొండ

రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇది అంతం కాదని ఆరంభం మాత్రమేనని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో ప్రజాపాలన నాలుగు పథకాలు (ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు) ప్రారంభోత్సవ గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు పథకాలకు ప్రతేడాది రూ.45 వేల కోట్లు ఖర్చవుతాయని, భారమైనా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు వెనకడుగు వేయబోమని తెలిపారు. నాలుగు గోడల మధ్య కూర్చొని పథకాలు అమలు చేయబోమని, గ్రామ సభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. గ్రామ సభల్లో పేర్లు రాని లబ్ధిదారులు అధైర్య పడొద్దని, సంక్షేమ పథకాలకు నిరంతరం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పదేండ్ల పాటు పరిపాలించిన బీఆర్ఎస్.. ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేకపోకపోవడం సిగ్గు చేటన్నారు. పదేండ్లు ప్రజల నుంచి పన్నుల రూపంలో దోచుకొని దాచుకోవడం తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదని తెలిపారు. పైగా మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని, అందరం కలిసి ఐక్యంగా అడ్డుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యంగానికి లోబడి ఉండాలని, రాజ్యంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలన్నారు.

పెండింగ్ రుణమాఫీ త్వరలోనే పూర్తి చేస్తాం

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రజలకిచ్చిన ప్రతి హామీని క్రమపద్ధతిలో అమలు చేస్తామని, పెండింగ్ రుణమాఫీ సైతం త్వరలో పూర్తి చేస్తామని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాలకు మోడల్ గ్రామంగా ఎంపికైన ముదిగొండ మండలం ఖానాపురంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ నాలుగు పథకాలను ఆయన లాంఛనీయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో.. పదేండ్ల నుంచి రేషన్ కార్డు లేక బియ్యాన్ని రూ.50 పెట్టి కొనుక్కుంటున్నామని గ్రామానికి చెందిన చెందిన ఓ మహిళ మంత్రి ముందు వాపోయారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డు లేని కుటుంబానికి తప్పకుండా కార్డులు అందజేస్తామని చెప్పారు. ఖానాపురం వంటి చిన్న గ్రామంలో నూతనంగా 107 ఇందిరమ్మ ఇండ్లు, 32 నూతన రేషన్ కార్డులు, 144 మంది రైతులకు రైతు భరోసా, 35 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందజేస్తున్నామన్నారు. ఉగాది నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రతి మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తామన్నారు.

భవిష్యత్తులో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన వెంటనే రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి రూ.15 వేలు పెట్టుబడి సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డా పి శ్రీజ, ఆర్డీవో నరసింహరావు, డీఎస్పీవో రాంబాబు, ట్రాన్స్ కో ఎస్ఈ సురేందర్, ముదిగొండ తహసీల్దార్ కె. సునీత ఎలిజిబెత్, ఎంపీడీఓ ఎస్.శ్రీధర్ స్వామి, ఖానాపురం గ్రామ మాజీ సర్పంచ్ మాలోజి ఉషా గోవింద్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొట్ల నాగేశ్వరరావు, కొణిజర్ల పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిబద్ధ కమ్యూనిస్టు ఐలయ్య

ఆయన మరణం పార్టీకి తీరని నష్టం

- కాసాని ఐలయ్య సంతాప సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్



నవతెలంగాణ-సుజాతనగర్

కాసాని కాదు.. కమ్యూనిస్టు ఐలయ్య అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, మాజీ ఎమ్మెల్యే సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సుదర్శన్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య శనివారం గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా ఆదివారం ఆయన మృతదేహాన్ని జిల్లాలోని సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. ఈ సందర్భంగా వెంకట్, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు, సాయిబాబు తదితరులు ఆయన భౌతికకాయానికి నివాళు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో వెంకట్, జూలకంటి మాట్లాడారు. చరిత్రలో నిలిచిపోయే నాయకుల్లో కొద్దిమందికే స్థానం లభిస్తుందని, అందులో కాసాని ఒకరని అన్నారు. ఆయన మరణం ఈ ప్రాంత ప్రజలకే కాదు, పార్టీకీ తీరని లోటని తెలిపారు. 50 సంవత్సరాల్లో అనేక ఉద్యమాలు చేశారని, నేటి యువతకి ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. బతికున్నప్పుడు త్యాగం చేసినా, చనిపోయిన కూడా తన భౌతికకాయం ఏదో ఒక విధంగా ఉపయోగపడాలని మెడికల్ కళాశాలకు ఇవ్వటం కూడా అతి పెద్ద త్యాగమని చెప్పారు. ఇటువంటి నాయకులు నేటి సమాజానికి చాలా అవసరమని, నేటి రాజకీయ నాయకులు ఈయనను చూసి స్ఫూర్తి పొందాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. ఇండ్ల స్థలం, పోడు భూముల పోరాటాల్లో ఎనిమిది వేల ఎకరాలు భూమిని పేదలకు పంచారని గుర్తుచేశారు. సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు మాట్లాడుతూ.. నేటి తరంలో ఇలాంటి నాయకులు అరుదుగా కనిపిస్తారని, తన కోసం కాకుండా జీవితాంతం జనాల కోసం బతికిన ఒకే ఒక వ్యక్తి కాసాని అని అన్నారు. అనేక సమస్యలపై గుండె ధైర్యంతో పోరాడారని, తన మరణం కూడా జనాల కోసం పనిచేసే విధంగా ఉండాలని పరితపించిన వ్యక్తి అని కొనియాడారు. గొప్ప విప్లవకారుడని, నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహించారని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా మాట్లాడుతూ.. ఈ ప్రాంతం లో పీడిత ప్రజల కోసం ఎల్లప్పుడూ జనం దగ్గరే ఉంటూ వ్యవసాయ కార్మికులు కూలి రేట్ల కోసం పోరాటాలు చేశారని అన్నారు. అనంతరం కాసాని ఐలయ్య భౌతికకాయంతో ప్రభుత్వ ఆస్పత్రి వరకు అంతిమయాత్ర నిర్వహించి ఆస్ప త్రిలో అప్పగించారు. ఈ సంతాప సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, అన్నవరపు కనకయ్య, గొర్రెల మేకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉడుత రవీందర్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతా రావు, వనమా రాఘవ, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, కంచర్ల చంద్రశేఖర్, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, జేబీ శౌరి, సొసైటీ డైరెక్టర్ మండే వీర హనుమంతరావు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, వీర్ల రమేష్, కొండపల్లి పవన్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కామన్వెల్త్ దేశాల్లో భారత్‌లోనే క్యాన్సర్ కేసులు అధికం



న్యూఢిల్లీ : కామన్వెల్త్‌లోని ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లోనే క్యాన్సర్ ఉనికి అధికంగా ఉంది. 2008-2018 మధ్య కాలంలో దేశంలో క్యాన్సర్ నిర్ధారణ అయిన రోగుల సంఖ్య 35 శాతం పెరిగింది. భారత్‌లో ప్రతి తొమ్మిది మందిలోనూ ఒకరు తన జీవితకాలంలో ఎప్పుడో ఒకప్పుడు క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఊపిరితిత్తులు, రొమ్ము క్యాన్సర్లు సర్వసాధారణమై పోయాయి. ఇక్కడ ఆందోళన కలిగించే ముఖ్య విషయమేమంటే భారత్‌లో క్యాన్సర్ కేసుల సంఖ్య అంతర్జాతీయ సగటును కూడా దాటిపోయే అవకాశాలు కన్పిస్తున్నాయని లాన్సెట్ అంకాలజీలో ఇటీవల ప్రచురితమైన ఓ పత్రం తెలిపింది. 2020లో దేశంలో 1.39 మిలియన్లుగా ఉన్న క్యాన్సర్ రోగుల సంఖ్య ఈ ఏడాది చివరి నాటికి 1.57 మిలియన్లకు చేరుకుంటుందని పత్రం సహ రచయిత డాక్టర్ భావనా సిరోహి తెలిపారు.మన దేశంలో క్యాన్సర్ కేసుల్లో సుమారు 40 శాతం వరకూ పొగాకు వినియోగం కారణంగా నమోదవుతున్నవే. పొగాకు వినియోగంతో ఊపిరితిత్తులు, నోరు, గొంతు క్యాన్సర్లు వచ్చే ప్రమాదం అధికంగా ఉంది. ఆహారం సరిగా తీసుకోకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం వల్ల 10 శాతం కేసులు నమోదవుతాయని డాక్టర్ భావనా సిరోహి చెప్పారు. ఆమె ఛత్తీస్‌గఢ్‌లోని నయా రాయపూర్‌లో వేదాంత మెడికల్ రిసెర్చ్ ఫౌండేషన్ వైద్య డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. యాభై ఆరు కామన్వెల్త్ దేశాల్లో క్యాన్సర్ మహమ్మారి ఉనికి కన్పిస్తోందని, 2008-2018 మధ్యకాలంలో ఈ దేశాల్లో క్యాన్సర్ వ్యాధిగ్రస్థుల సంఖ్య 35 శాతం పెరిగిందని కామన్వెల్త్‌లోని లాన్సెట్ అంకాలజీ కమిషన్‌లో ప్రచురితమైన పత్రం తెలియజేస్తూ ఇది ఆందోళన కలిగించే పరిణామమని చెప్పింది. ఆస్ట్రేలియా, కెనడా వంటి పెద్ద దేశాల్లోనూ, భారత్ వంటి అధిక జనాభా కలిగిన దేశాల్లోనూ, బార్బడాస్, బ్రూనై వంటి చిన్న దేశాల్లోనూ క్యాన్సర్ ఉనికి అధికంగా ఉందని, ఈ మహమ్మారిపై పోరాడేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఆ పత్రం సూచించింది.

120 మున్సిపాల్టీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదవీ కాలం ముగిసిన మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు సర్కార్ ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని 120 మున్సిపాల్టీలు, 9 కార్పొరేషన్లకు ఆదివారంతో పదవీకాలం ముగియనుండగా, కరీంనగర్ కార్పొరేషన్‌కు మాత్రం ఈనెల 28తో ముగుస్తుంది. కాగా నస్పూర్ మున్సిపాల్టీని మంచిర్యాలలో, కొత్తపల్లిని కరీంనగర్ కార్పొరేషన్ ప్రభుత్వం విలీనం చేసింది. ఈ క్రమంలో మిగతా 120 మున్సిపాల్టీలు, 10 కార్పొరేషన్లకు స్పెషల్ అధికారులను నియమించారు.. కొత్తగా ఎన్నికలు జరిగి, పాలక వర్గం అధికారం చేపట్టే వరకు వీరు ఆ పదవిలో కొనసాగనున్నారు.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి

తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి వీడియో సందేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ పథకాల ప్రారంభం సందర్భంగా ప్రజలకు సీఎం వీడియో సందేశమిచ్చారు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను పరిష్కరిస్తూ, ఇచ్చిన గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. పేద ప్రజలందరికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను పెద్ద మనసుతో ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మినిమం చాలు మిత్రమా...

ఒక్కో బంధాన్ని
భుజం నుండి దింపేసుకోవాలి
ఎవరి దుఃఖాన్ని వారే
మోయడానికి అలవాటు పడాలిగా

ఒంటరి తనాన్ని
దేహం అంతా కప్పుకోవాలి
తడుము దామని వెతికినా
తన వారు దరికి రాని

రోజు వుండ వచ్చు

షాంపూ సాచెట్ దండలా వున్న
కాంటాక్ట్ లిస్ట్ ఖాళీ అయి
వెతికి వెతికి ఎంతో నొక్కినా
అందుబాటులో లేరని ఆన్సర్ రావొచ్చు

తేలికగా తేలిపోదాం

దిల్ కా తుకడాలను డిలీట్ చేయాలి
బాకీలు బంధాలు
మరో జన్మకు పోస్టింగ్ చేయలేం

మినిమలిజం నయా ఇజం
అతి తక్కువ అనుబంధాలతో
పొద్దు మాపును తోస్తూ

అంతిమ ప్రయాణానికి సిద్ధం అవ్వాలి


స్మాల్ పెగ్ చాలు మిత్రమా
నిద్రలో నిండా మునిగి పోతే
కొత్త కలలు మొలకెత్తు తాయి
మనసుకు మోహించడం
తగదు ఇంకా...

- దాసరి మోహన్, 9985309080



మత్స్యకార కులాల జీవన చిత్రణ

మత్స్యకార కులాలన్నీ చేపల వేటను వృత్తిగా చేసుకొని జీవిస్తున్నాయి. అలా చేపల వేట పైనే ఆధారపడ్డ కులాలు, వర్గాలు మన రాష్ట్రంలో చాలా ఉన్నాయి. ప్రాంతాలవారీగా గమనిస్తే అగ్నికుల క్షత్రియ, బెస్త, పల్లి, వాడబలిజ, జాలరి, గంగపుత్ర, వన్యకుల క్షత్రియ, బోయ, నెయ్యల, పట్టపుకాపు- ఇలా వివిధ పేర్లతో వీరిని పిలుస్తుంటారు. ఇందులో ఎవరికి వారికి ప్రత్యేకమైన జీవన విధానం, ఆచార వ్యవహారాలు, వృత్తిపరమైన అలవాట్లు, కట్టుబాట్లు ఉన్నాయి.



విశాఖపట్నం సముద్రతీరం అంతటా ఊళ్ళలో వాడబలిజలు ఎక్కువగా కనిపిస్తారు. వాళ్ల వృత్తి చేపలు పట్టడం. చేపలు పట్టే వాళ్ళని చాలా పేర్లతో పిలుస్తారు. ప్రధానంగా బెస్తలు, జాలర్లు అంటారు. వాడబలిజలు మాత్రం తమని తాము 'వాడోళ్లు' అనే చెప్పుకుంటారు. జాలర్లను వాళ్లకంటే కాస్త తక్కువ వాళ్ళుగా పరిగణిస్తారు. అనేక ఓడరేవులు, సువిశాలమైన సముద్ర తీర ప్రాంతంతో ఉన్న మన దేశంలో నౌకా నిర్మాణ కేంద్రాలు కూడా ఉండేటివి. ఆంగ్లేయుల నిర్బంధాలు- ఆంక్షల వల్ల అవన్నీ మూతబడ్డాయి. ఓడ నిర్మాణంలో పాలుపంచుకునే వాడబలిజలు నిరాశ్రయులై, గత్యంతరం లేక చేపలు పట్టుకునే వృత్తిలోకి మళ్లాల్సి వచ్చింది. అందుకే వారు "మేము పూర్వకాలంలో ఓడలు తయారు చేసే వాళ్ళం అనీ, ఏదో ఒక కాలంలో చేపలు పట్టుకునే వృత్తికి మారిపోయాం" అని అంటారు. ఒక విధంగా ఈ మారిన పరిణామ క్రమాన్ని ప్రసాద సూరి "మైరావణ" నవలలో చిత్రించడానికి ప్రయత్నం చేశారు.



కె పి అశోక్ కుమార్
9700000948

ఈ నవలలో పలు రకాల వలలు, అవి తయారు చేసే విధానం, వాటితో చేపలు పట్టడం, వలలో పడిన రకరకాల చేపల గురించిన వర్ణన ఉంది. అంతవరకు వెదురు బద్దలతో అల్లిన పుట్లలోనే చేపలు పట్టేవారు. ఇది మూడు నాలుగేళ్ల పని చేస్తుంది. తర్వాత మళ్లీ కొత్త పుట్టు చేయించుకోవాలి. మన్నిక- నాణ్యత కోసం మైరావుడు ఆలోచించి ఫైబర్‌తో పుట్టు చేయిస్తాడు. ఫైబర్ పుట్టు పనితనం బాగానే ఉండటం చూసి ఊర్లో జనాలు కూడా మెల్లమెల్లగా ఫైబర్ పుట్లు కట్టించుకోవడం మొదలెడతారు.

మైరావుడు అందరిలాగే వలతాళ్లు, పుట్లు, కత్తావలు చేసుకుని పాటోడ్డం మొదలెట్టాడు. పాటుపడటమే పాటోడ్డం. చేపలు పట్టడానికి వేటాడటం లాగే ఈ మాట కూడా ఎక్కువ వాడుతారు. అయితే పాటోడ్డటానికి అందరిలాగా మైరావుడు చేపలు కొనుక్కునే సేట్ల దగ్గర పెట్టుబడి తీసుకోలేదు. అది కొంతమందికి ఆశ్చర్యం అనిపించింది. మాచర్లలో మేదరి శీను దగ్గర ఓ మంచి దిట్టమైన గుండ్రటి బద్ద పుట్టు ఒకటి తయారు చేయించాడు. రెండు వాటమైన కత్తావలు, రెండు కుదురైన పుట్టుకర్రలు, నాలుగు వలమూటలు- ఆయన్ని ఏసుకొని మైరావుడు ఏటకు వెళ్తే చేపలు ఎదురువచ్చి వలలో పడిపోయేవి. ఊర్లో జనాలు మైరావుడి పాటుకు కుళ్ళుకునే వాళ్లు. పైగా చేపలు బాగా పడే జాగాలు అంజనం ఏసి చూసినట్టు పోయి అక్కడే వలలు ఏసివోడు. రాను రాను చేపలు పట్టడంలో కూడా కొత్త పద్ధతులు వచ్చాయి. బాంబులతో చేపలు పట్టడం మొదలుపెట్టారు.

> రామాయణం (అవాల్మికం) లో కనిపించే జిత్తులమారి, సాహస వీరుడు మైరావణుడికి ఈనాటి సాంఘిక రూపమే "మైరావణ" నవల. ఈ నవలలో మైరావుడు చేసే పనులు, సాహసాలకు ప్రజలు కల్పనలు, అతిశయోక్తులు జోడించి అతన్ని ఒక జానపద కథానాయకుడిగా చెప్పుకునే విధానం ఇందులో కనిపిస్తుంది.

ఆ ఏడాది కాలవ పాటు ఇరుక్కుమేసింది. పుట్లు అన్నీ చేపల బరువుకి దండి (అంచులు) దాకా మునిగిపోయి ఒడ్డుకు వస్తున్నాయి. ఆడా మగా పిల్లా జెల్లా అంతా నీళ్లలోనే ఉన్నారు. రాత్రి వేసిన వలలు ఉదయం ఎత్తేసి, మళ్ళీ అప్పుడే ఏసేసి, పడిన చేపలు జీపు దగ్గర గుమాస్తాలకి జోకేసి, మధ్యాహ్నం అన్నాలు తినేసి, మళ్ళీ నీళ్లలోకి వెళ్లి ఉదయం వేసిన వలలు ఎత్తివేసేసి, సాయంత్రం మళ్లీ చేపలు జోకేస్తున్నారు. ట్రేలు సరిపోవడం లేదు. ఐస్ మిగలట్లేదు. చేపల జీపు ఎప్పటికప్పుడు మాచర్ల వెళ్లి రావాల్సి వస్తుంది. రవ్వలు, చిత్తర్లు ఇరగబడి తగిలేస్తున్నాయి. ఇళ్ల దగ్గర ఆడోళ్ళు కత్తిపీటల ముందు నుంచి లేవడం లేదు. ఉన్న చేపలు కోసి, ఉప్పు ఎట్టేలోపు బేసిన్ల కొద్దీ చేపలు వచ్చేస్తున్నాయి. ఐస్ లేక చేపలు కుళ్ళిపోతే 100 కిలోల చిత్తర చేప పారబోశారు.

బుగ్గవాగు చెరువులో నీళ్ల నిండిపోయాక ఆరునెల్లు చేపలు పట్టకూడదు. ఆ సమయంలో చాలా కుటుంబాలు తాత్కాలికంగా వలతాళ్ళు, తట్టా బుట్టా సర్దుకొని లారీలకెత్తుకుని గుమ్మడం వస్తుంటాయి. అలా వచ్చిన కుటుంబాలు అక్కడ చేపలు కొనే శేట్ల దగ్గర పెట్టుబడి తీసుకొని కొత్తవలలు కొనుక్కొని, ఆ కొన్ని నెలలు చేపలు పట్టి, పెట్టుబడి అప్పు తీరిపోను మిగిలిన దానితో తిరిగి వెళ్తారు. దసరాకి ముందు వచ్చిన వాళ్ళు సంక్రాంతి తర్వాత వెళ్లిపోతారు.

రామాయణం (అవాల్మికం) లో కనిపించే జిత్తులమారి, సాహస వీరుడు మైరావణుడికి ఈనాటి సాంఘిక రూపమే "మైరావణ" నవల. ఈ నవలలో మైరావుడు చేసే పనులు, సాహసాలకు ప్రజలు కల్పనలు, అతిశయోక్తులు జోడించి అతన్ని ఒక జానపద కథానాయకుడిగా చెప్పుకునే విధానం ఇందులో కనిపిస్తుంది. తెలుగునాట నెలకొన్న సమకాలీన సంఘటనలు, రాజకీయాలను కూడా అత్యంత నేర్పుగా ఇందులో జోడించిన ఈ నవల, మ్యాజిక్ రియలిజం ధోరణిలో ఉండి పాఠకులను ఆకట్టుకుంటుంది.



కలకత్తా, నన్ను వెలివెయ్

కలకత్తా, నువ్వు నన్ను బహిష్కరించేట్టయితే
నేను వెళ్లేలోగా నా పెదాలను గాయపరుచు
కేవలం పదాలు మాత్రమే మిగిలి వున్నాయి
నా పెదవులపై నీ మృదవైన
చేతివేళ్ల స్పర్శతో పాటు
కలకత్తా, నేను రాత్రిలోకి జారుకునేలోగా
నా కళ్లను తగులబెట్టెయ్

ధాకురియా పక్కసందులో తలలేని శవం
దెబ్బతిన్న యువకుడు
తన మెదడును వెదజల్లాడు
పొంచి వున్న నిశ్శబ్దం
నిన్ను పాతల్ దంగా దారిలోకి తీసుకెళ్తుంది
అక్కడ, నీపై పగ ద్వేషం లేకపోయినా
వాళ్లు తుపాకీతో కాల్చి పారేస్తారు

కలకత్తా, నువ్వు నన్ను
బహిష్కరించేట్టయితే
నేను వెళ్లేలోగా నా కళ్లను కాల్చు
వాళ్లు నిన్ను అక్టెర్లోనీ
స్మారక స్థూపం నుంచి కిందకు లాగి

ఉబికిన వక్షోజాల క్రిందనున్న
ప్రతి పక్క టెముకనీ విరగ్గొడతారు
ఆగ్రహంతో పెల్లుబికిన
నీ కళ్ల నుంచి వేదనను పెకలిస్తారు
తొడల మధ్య బొయొనైట్ దించుతారు

కలకత్తా, వారు నిన్ను
జరాసంధుడినిలా చీలుస్తారు
వాళ్లు నీ చేతులను ఇరువైపులా కట్టి
పదాలు లేని శిలువకు నిన్ను వేలాడదీస్తారు
నీ మౌనం నిరసన తెలిపినప్పుడు
వాళ్లు అన్ని పదాలనూ ఉరి తీస్తారు
అలా మీరు కలకత్తాను కలిసి,
కలగలిసిపోతారు
అప్పుడే వాళ్లు నిన్ను తగులబెట్టేస్తారు

కలకత్తా, నీ తొడలలో
దాచుకున్న ప్రతీకారాన్ని
నిశ్శబ్దంగా మాంసం
కనబడకుండా తగలడిపోనీ
నీకు ఆత్మహత్య చేసుకోవాలనిపిస్తే
రిక్షా ఎక్కి సోనాగచ్చివెళ్లు

చావడానికి సిద్ధంగా వున్న ఆడవాళ్ల కళ్లల్లో
నీ గర్వాన్ని చల్లార్చుకో
ఉజ్జల థియేటర్ బయట
నా కోసం వేచివుండు

తన గాయాలను మృత్యువు, ఆకలి
సోకక ముందే పిచ్చివాడైన
చేతుల్లేని కుష్టువాని నెత్తురు
నీ కోసం తీసుకొస్తాను

కేవలం విసుగెత్తిపోయి
చిత్పూర్ దగ్గర మరణించిన
ఆమె అలసటను చూపిస్తాను

ఎప్పుడూ రాని శృంగార రహిత యుద్ధం కోసం
బుర్రాబజార్ బోనులలో
ముడతలుపడ్డ ముఖాలలో
మోహాన్ని దాచేసుకున్న
వృద్ధ కన్యలను చూపిస్తాను
శీతాకాలం వారి తొడల మధ్య
ప్రవేశించిన తరువాత
వారి కళ్లలో మిగిలిన కామాన్ని చూపిస్తాను

కలకత్తాను కళ్లలో పొదవుకుని మరణించిన
వీధి వ్యాపారిని కూడా చూపిస్తాను
కలకత్తా, నువ్వు నన్ను బహిష్కరించేట్టయితే
నేను వెళ్లేలోగా నా చిత్తశుద్ధిని తగలెట్టెయ్

(ఈ నెల 8వ తేదీన కార్డియాక్ అరెస్ట్‌తో కన్నుమూసిన ప్రముఖ కవి, చిత్రకారుడు, జర్నలిస్ట్, ఫిల్మ్ మేకర్, రాజకీయవేత్త ప్రీతిష్ నందికి నివాళి)

ఇంగ్లీష్ : ప్రితిష్ నంది
తెలుగు : దేశరాజు

ఆధునిక 'ఆంగ్ల కవిత్వ' ధోరణులు

భారతీయ కవులపై ప్రభావం

ఆంగ్ల కవిత్వంలో ఈ మధ్యకాలంలో చోటు చేసుకుంటున్న వినూత్న ధోరణులు సాహిత్య ప్రపంచానికే కాకుండా భారతీయ కవుల రచనల్లో కూడా విప్లవాత్మక మార్పులను తెచ్చాయి. సామాజిక న్యాయం, వ్యక్తిగత భావోద్వేగాలు, సాంస్కృతిక సంక్లిష్టత వంటి అంశాలను ఆధునిక కవులు తమ రచనల ద్వారా వ్యక్తీకరిస్తున్నారు. ఈ ధోరణుల ప్రభావాన్ని మనం రుపీ కౌర్, సుశీల దేవి, కె. శ్రీకాంత్ రెడ్డి వంటి ప్రముఖుల రచనల్లో స్పష్టంగా చూడవచ్చు.

రుపీ కౌర్ : వ్యక్తిగత భావోద్వేగాల శక్తి : రుపీ కౌర్ తన కవిత్వం ద్వారా మనిషి ఆత్మను మృదుత్వంతో మేల్కొల్పుతారు. ఆమె *'Milk and Honey'* లోని పంక్తులు.

"You were a dragon long before he came around and said you could fly. You will remain a dragon long after he's left."




ఈ పంక్తులు స్వతంత్రమైన వ్యక్తిత్వాన్ని, స్త్రీ ఆత్మవిశ్వాసాన్ని ప్రతిఫలిస్తున్నాయి. ఈ ధోరణి భారతీయ కవయిత్రులైన సుశీలా దేవి వంటి వారి కవిత్వంలోనూ కనిపిస్తుంది. ఉదాహరణకు, సుశీలా దేవి రచన "సమాన హక్కుల కోసమైన నినాదం" లో **"పాత చక్రాల శబ్దం ఆగిపోవాలి, కొత్త భూములు కలవాలి మా అడుగుల క్రింద."**

ఈ రెండు రచనలు వ్యక్తిగత సంఘర్షణల నుండి సామాజిక పోరాటాల దిశగా కవిత్వాన్ని విస్తృతపర్చడం ఎలా జరుగుతుందో తెలియజేస్తాయి.

కె. శ్రీకాంత్ రెడ్డి : గ్లోబల్ అంశాల భావపరిచయం : కె. శ్రీకాంత్ రెడ్డి తన రచన *"Facts for Visitors"*లో వలసల మూలంగా వచ్చిన భావోద్వేగాలను చర్చిస్తారు.

"To cross a sea is to leave a memory of salt, and take the weight of water."

ఈ పంక్తులు వలస జీవనంలో అనుభవించే దుఃఖాన్ని, సంఘటనల తేటతెల్లతను చక్కగా ప్రతిబింబిస్తాయి. ఇదే విధంగా, శంకరన్ కిషోర్ తన కవితల్లో సంప్రదాయ పఠనాన్ని ఆధునిక సమస్యలతో మేళవిస్తారు. తన రచన "ప్రకృతి శ్లోకం" లో పంచ మహా భూతా లను వినియోగించి పర్యావరణ పరిరక్షణ కోసం పిలుపునిచ్చారు.



"భూమి అంతరి పిడుగుల నిద్ర, నీరే మాకు జీవన గీత."

ఇదే ఆధునిక ఆంగ్ల కవిత్వం భారతీయ కవుల పాఠకులను ఎలా ప్రభావితం చేస్తుందో సూచిస్తుంది.

స్పోకెన్ వర్డ్ పోయెట్రీ : సామాజిక న్యాయం కోసం వేదిక -
స్పోకెన్ వర్డ్ కవిత్వం ప్రదర్శన కవిత్వానికి కొత్త ఊపును తెచ్చింది. ఉదాహరణకు, బ్లాక్ లైవ్స్ మ్యాటర్ ఉద్యమంపై అమెరికన్ కవి రుడి ఫ్రాన్సిస్ రచనలతో ప్రభావితమైన భారతీయ కవి గౌతమ్ దీపకర్ తన రచన "కురుక్షేత్రం నేటి కాలం" లో దళిత సమస్యలను వ్యక్తీకరిస్తారు.

"అభిమన్యుల కవచాల్లే రక్షణ, కానీ ఈ దళిత గుండెకు ఆ గుణమేమి దక్కలేదు."



డా.కోలాహలం రామ్‌కిశోర్
9849328496

ఇలాంటి వేదికల ద్వారా కవులు సామాజిక విప్లవానికి అనుకూలంగా ప్రజల మనస్సులను ఆకర్షిస్తున్నారు.

ఇన్‌స్టా పోయెట్రీ : సాంకేతికతతో భావలయనం -
సాంకేతిక పరిజ్ఞానం ఆధునిక కవిత్వంలో కొత్త రుచిని తెచ్చింది. రుపీ కౌర్ వంటి కవులు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కవిత్వాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారు. ఇందుకు ప్రభావితమైన భారతీయ కవులు కవిత్వాన్ని మరింత సంక్షిప్తంగా, కానీ ఆలోచింపజేసే విధంగా రాయడం ప్రారంభించారు. ప్రియాంక దూబే తన కవిత *"Unheard Women"* లో:

"We whisper, not because we are weak, but because the storm listens better in silence."

ఈ విధానాలు భారతీయ కవిత్వాన్ని యువతకు చేరువ చేస్తున్నాయి.

> సాంకేతిక పరిజ్ఞానం ఆధునిక కవిత్వంలో కొత్త రుచిని తెచ్చింది. రుపీ కౌర్ వంటి కవులు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కవిత్వాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారు. ఇందుకు ప్రభావితమైన భారతీయ కవులు కవిత్వాన్ని మరింత సంక్షిప్తంగా, కానీ ఆలోచింపజేసే విధంగా రాయడం ప్రారంభించారు.

సంప్రదాయ-ప్రయోగాల మేళవింపు -
భారతీయ కవులు తమ కవిత్వంలో సంప్రదాయ మూలాలను ఆధునిక ప్రయోగాలతో మేళవిస్తున్నారు. ఉదాహరణకు, ప్రసిద్ధ కవి వేదాంత శర్మ తన "గజలులో గోదావరి" అనే కవితలో, ఉర్దూ గజల్ శైలిని(సినారే,దాశరథీ) తెలుగు జీవిత చిత్రాలతో మేళవించారు.

"చల్లటి గోదావరి రేఖ, నీ లోపలి అగ్నికి దారంగా ప్రవహించాలి."

ఈ ప్రయోగాత్మకత భారతీయ కవిత్వాన్ని కొత్త దశదిశలోకి నడిపిస్తోంది.

మొత్తానికి, ఆధునిక ఆంగ్ల కవిత్వ ధోరణులు భారతీయ కవుల రచనల్లో కొత్త కోణాలను సృష్టిస్తున్నాయి. ఇవి కేవలం సాహిత్య ప్రక్రియను మాత్రమే మార్చడంమే కాకుండా, సమాజానికి కొత్త దృక్కోణాన్ని అందించడంలో కీలకంగా ఉన్నాయి.

30న 'గూడు చెదిరిన దృశ్యం' ఆవిష్కరణ

కొండి మల్లారెడ్డి కవితా సంపుటి "గూడు చెదిరిన దృశ్యం" కవిత్వం ఆవిష్కరణ సభ 30 జనవరి, గురువారం తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో జరుగుతుంది. ప్రొఫెసర్ కోదండరాం, జూకంటి జగన్నాథం, బూర్ల వేంకటేశ్వర్లు, పర్కపెల్లి యాదగిరి, గఫూర్ శిక్షక్ హాజరవుతారు. సభను విజయవంతం చేయగలరని కోరుతున్నాం.

సైన్స్ ఫిక్షన్ కథల పోటీ -2025

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బాలబాలికల కోసం సైన్స్ ఫిక్షన్ కథల పోటీలను నిర్వహిస్తున్నారు. ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు తెలుగు భాషలోనే రచనలను ఆహ్వానిస్తున్నారు. పది కథలకు రూ.1000/- బహుమతి చొప్పున అందజేయనున్నారు. ఎనిమిది పేజీలకు మించకుండా రాసి, ప్రిన్సిపల్ ధృవీకరణ పత్రాన్ని జత చేసి ఫిబ్రవరి 20లోగా వి.ఆర్. శర్మ, 304, ఎండికోస్ కౌంటి అపార్ట్‌మెంట్, జెక్ కాలనీ, వీధి నెం. 2. సనత్‌నగర్, హైదరాబాద్ - 018, సెల్ : 9177887749 ; గరిపెల్లి అశోక్, 404, వి.యల్.ఆర్. రెసిడెన్సీ, శ్రీనివాస నగర్, సిద్ధిపేట్ - 502103, సెల్ : 9849649101 చిరునామాలకు పంపవచ్చు.

సాహితీ వార్తలు

నేడు డా.పోతుకూచి సాంబశివరావు 97వ జయంతి ఉత్సవాలు

అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో డా. పోతుకూచి సాంబశివరావు 97వ జయంతి ఉత్సవాలు నేడు సోమవారం ఉదయం 10:30లకు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్కృతి కేంద్రంలో ఆచార్య కడారి సత్యమూర్తి సభాధ్యక్షతన నిర్వహించ నున్నారు. ముఖ్య అతిథిగా ఆచార్య డా॥ గంగిశెట్టి లక్ష్మీ నారాయణ, విశిష్ట అతిథిగా డా॥ టి.గౌరీ శంకర్, ఆత్మీయ అతిథిగా ఆచార్య డా॥ కసిరెడ్డి వెంకట రెడ్డి, గౌరవ అతిథిగా బైసా దేవదాస్‌లు పాల్గొననున్నారు.

హోషియారీ

తాతలకాలం నుంచీ
మా పాతింట్లో గోడకు
వేలాడేసిన గడియారంలో లోలకం
ఉయ్యాలూగినట్టు అటూ ఇటూ
ఊగుతూ
టిక్కి టిక్కి మనేది



ఇప్పుడు గోడకు కొట్టిన
క్లాక్‌లో సెకండ్ల ముల్లు
బండి చక్రంలా
గుండ్రంగా తిరుగుతూ
చక్కర్లు కొడుతోంది

కొత్తగా ముంజేతికి కట్టిన
వాచీ లోనేమో
1 2 3 అంటూ అంకెలు
వెలుగుతూ ఆరుతూ వున్నాయి

దశాబ్దాలుగా
నా లోపల గుండేమో
లబ్ డబ్ అంటూ
కొట్టుకుంటూనే వుంది


అన్ని ఇసిరెలూ మారాయి
అన్ని విలువలూ మారాయి
నేనే ఇంకా గతి తప్పలేదు
మనసూ మారలేదు
హోషియారీ నేర్వలేదు




- వారాల ఆనంద్

తెలంగాణ 'కథా కచ్చీరు'

డెబ్బయి రెండు కథలు, కథకుల గురించి రాసిన సాహిత్య వ్యాసాలతో వెల్దండి శ్రీధర్ తెచ్చిన సంకలనం 'కథా కచ్చీరు'. ఇందులోని కథా వస్తువులన్నీ ప్రధానంగా తెలంగాణ స్థానికత నేపథ్యంగా సాగినవి. తెలంగాణ నేలపై జరిగిన అనేక పోరాటాలు, ఉద్యమాలు, ఇక్కడి సంస్కృతి, జీవన శైలులనాధారంగా చేసుకున్న కథలు కావడం మూలాన ఈ సంకలనంలోని వ్యాసాలు తెలంగాణ ప్రజల సంక్షుభిత జీవితాలు, వారి సంఘర్షణలను అద్దం పడతాయి.



డా.రూప్‌కుమార్ డబ్బీకార్
9177857389



నిజాం నిరంకుశ పాలన నాటి కాలంలోని స్థితిగతులను తెలిపే, గ్రామాల్లో దొరల పెత్తనం, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే వస్తు వైవిధ్యంతో సాగే కథలను 'కథా కచ్చీరు' పేరుతో విశ్లేషిస్తూ తెలంగాణ ముఖచిత్రాన్ని మన ముందుంచే ప్రయత్నం చేసారు. శ్రీధర్ వ్యాసాలను చదువుతుంటే కథా రచయితలు స్త్రీలు, బడుగు జీవితాలపై, ఆదివాసీ గిరిజన జీవితాలపై ప్రత్యేక దృష్టి సారించారని తెలుస్తుంది. అలాగే వైవిధ్యంతో కూడుకొని సమకాలీన రాజకీయ, ఆర్థిక పరిస్థితులను వెలుగులోకి తెస్తాయి. ఇందులోని వ్యాసాలు చాలా వరకు 'సారంగ' వెబ్ మ్యాగజైన్ కాలమ్‌లో వచ్చినవి. జింబో రాసిన 'చెప్పులు' కథ ఒకవైపు దళితుల మీద దొరల పెత్తనాన్ని తెలుపగా, ఆదివాసీలపై అటవీ అధికారుల దోపిడీ, దౌర్జన్యాన్ని బి.ఎస్.రాములు కథ 'అడవిలో వెన్నెల'లో చూడవచ్చు. తెలంగాణలో బలహీన వర్గాలపైన పెత్తందారీ వ్యవస్థలే కాదు ప్రభుత్వాధికారుల అతి ప్రవర్తన కారణంగా ప్రజలు ఎలాంటి పీడనకు గురయ్యేవారో ఈ కథలు తెలుపుతాయి. సామాజికపరమైన సమస్యలు ఒక వైపు, కుటుంబ వ్యవస్థలోని పురుషాధిక్యతలు, మహిళలపై చూపే వివక్షలు, కుటుంబ హింస కూడా బాధకు గురిచేస్తాయి. ఈ దృష్టి కోణంతో రాసిన అన్వర్ కథ 'బక్రి'. భాగ్యలక్ష్మి 'జంగుబాయి కథ' గిరిజన స్త్రీల సమస్యలపై దృష్టి పెట్టగా దిలావర్ 'ఉరితాళ్లు' చేనేత కార్మికుల సంక్షుభిత జీవితాలకు అద్దం పడుతోంది. తెలంగాణ కథకుల్లో అల్లం రాజయ్యది ఒక ప్రత్యేకమైన శైలీ, శిల్పం. ఈ పుస్తకంలో 'ఎద్దు' కథను ప్రస్తావించడం జరిగింది. ఈ కథ గ్రామీణ ప్రజల అమాయకత్వాన్ని, వారిపై జరుగుతున్న ఆధిపత్య వర్గాల ప్రచ్ఛన్న దాడిని ప్రతీకాత్మకంగా దర్శింపజేస్తుంది. భండారు అచ్చమాంబ 'స్త్రీ విద్య' కథ, పి.వి.నరసింహారావు కథ 'గొల్ల రామవ్వ', సి. వి.కృష్ణారావు 'నోటీసు' కథ, దాశరథి 'నిప్పులు', బిరుదురాజు 'పీడకల', ముదిగంటి సుజాతా రెడ్డి 'విసుర్రాయి' కథల నుండి శీలం భద్రయ్య 'లొట్టపీసు పూలు' కథ వరకు వైవిధ్యంతో కూడిన వివేచనాత్మక వ్యాసాలున్నాయి.

తెలంగాణ పాత తరం, కొత్త తరం కథకుల కథలను పరిచయం చేయడంతో తెలంగాణ కథను ఏ విధంగా చూడవచ్చు, కథా వస్తువు ఎన్నిక, సమస్యను చూపడంలో రచయితల మనోభావన, వ్యక్తీకరణలు ఒక్క చోట చదవగలిగే అవకాశం వుంది. వర్తమాన కథాసాహిత్య పరిశోధకులకు, విమర్శకులకు తెలంగాణ కథా సాహిత్య కాన్వాసును ఒక్క చోట చూసే అవకాశం ఉంటుంది. రెండు తరాల మధ్య స్థల కాలాదుల ప్రభావం కథల్లో ఏ విధంగా ప్రతిఫలించాయి అన్నది కూడా గమనించవచ్చు. లబ్ధప్రతిష్ఠులైన కథకుల కథలు, యువ రచయితల కథల పైన విమర్శ, సమీక్షా వ్యాసాలతో సాహిత్యాన్నీ అధ్యయనం చేసే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. తెలంగాణ కథాకథనంపై కచ్చీరు పెట్టిన అఫ్సర్ చక్కటి ముందుమాట రాశారు. తను చెప్పినట్లుగా కథానిర్మాణం, కథా విస్తృతిని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడే మౌలికమైన అంశాలను ఇందులో అన్వేషించవచ్చు. శ్రీధర్ ప్రతి వ్యాసానికి కథా వస్తువు వివరణ, శిల్ప వైవిధ్య ప్రస్తావన చేయడంతో పాటు కథకుల నేపథ్యాన్ని స్పర్శించడం అభినందించదగిన విషయం.

> సామాజికపరమైన సమస్యలు ఒక వైపు, కుటుంబ వ్యవస్థ లోని పురుషాధిక్యతలు, మహిళలపై చూపే వివక్షలు, కుటుంబ హింస కూడా బాధకు గురిచేస్తాయి. ఈ దృష్టి కోణంతో రాసిన అన్వర్ కథ 'బక్రి'. భాగ్యలక్ష్మి 'జంగుబాయి కథ' గిరిజన స్త్రీల సమస్యలపై దృష్టి పెట్టగా దిలావర్ 'ఉరితాళ్లు' చేనేత కార్మికుల సంక్షుభిత జీవితాలకు అద్దం పడుతోంది. తెలంగాణ కథకుల్లో అల్లం రాజయ్యది ఒక ప్రత్యేకమైన శైలీ, శిల్పం.

నవచిత్రం

అవన్నీ అవాస్తవాలే.. : దిల్ రాజు


దిల్ రాజు

గత మూడు, నాలుగు రోజులుగా తెలుగు చిత్ర పరిశ్రమలోని కొందరు నిర్మాతల మీద ఐటీ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నిర్మాత దిల్ రాజు తన మీద జరిగిన ఐటీ దాడులు, మీడియాలో వచ్చిన ఆరోపణలు, కొందరు రాసిన రూమర్ల మీద స్పందించారు. ఆయన మాట్లాడుతూ, 'ఐటీ రైడ్స్ అనేవి కామన్‌గా జరుగుతుంటాయి. 2008లో మాపై ఐటీ రైడ్స్ జరిగాయి. మళ్లీ ఇప్పుడు జరిగాయి. ఏ వ్యాపారంలో ఉన్న ఇలాంటి రైడ్స్ అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయి. కానీ మీడియాలో కొందరు తెలిసీ తెలియక ఇష్టమొచ్చినట్టుగా వార్తలు రాశారు. ఖరీదైన డాక్యుమెంట్లు లభ్యం అయ్యాయని, కోట్ల రూపాయల నగదు లభ్యం అయ్యిందనే ప్రచారాలు చేశారు. కానీ అవన్నీ అవాస్తవాలే. మా అందరి దగ్గర అన్ని కలిపి రూ.20 లక్షల నగదు మాత్రమే దొరికింది. వాటికి కూడా అన్నీ లెక్కలు ఉన్నాయి. డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్ ఇలా అన్నింటికి సంబంధించిన పత్రాలు అడిగారు. అన్నింటినీ చూపించాం. అలాగే బంగారంకి లెక్కలు చూపించాం. గత ఐదేళ్లలో మేము ఎలాంటి ఆస్తులను కొనుగోలు చేయలేదు. సినీ పరిశ్రమలో బ్లాక్ మనీ అనేది లేదు. దాదాపుగా ఎనభై శాతం మంది ఆడియన్స్ టిక్కెట్స్‌ను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటున్నారు. ఇక బ్లాక్‌మనీ ఎక్కడి నుండి వస్తుంది. మా అమ్మకు గత కొన్ని రోజులుగా జలుబు, దగ్గు ఉంది. ఇటీవల దగ్గు ఎక్కువ కావడంతో ఆసుపత్రిలో జాయిన్ చేశాం. దాంతో ఆమెకు గుండెపోటు అంటూ వార్తలు రాశారు. లంగ్స్ ఇన్‌ఫెక్షన్ వల్ల కాస్త దగ్గు ఎక్కువైంది. ఆమె వయసు 81 ఏళ్లు.. ఆమె పూర్తి ఆరోగ్యంగా ఉన్నారు. ఆసుపత్రి నుంచి ఇప్పటికే ఆమె డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చారు. మీడియాలో ఇలా తెలిసీ తెలియక ఇష్టమొచ్చినట్టుగా రాస్తున్నారు. సెలెబ్రిటీలం కాబట్టి మా మీద ఎక్కువ క్యూరియాసిటీ ఉంటుంది. కానీ నిజాలు తెలుసుకుని రాయండి' అని అన్నారు.

భిన్న కాన్సెప్ట్‌తో 'రాక్షస'


ప్రజ్వల్ దేవరాజ్

ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రాక్షస'. ఈ చిత్రాన్ని శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. గతంలో శివరాజ్ కుమార్ నటించిన 'వేద' చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ 'రాక్షస' తెలుగు రైట్స్ ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్ కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

తాజాగా ఈ మూవీ తెలుగు ట్రైలర్ ను శనివారం రిలీజ్ చేశారు. ఇందులో ప్రజ్వల్ దేవరాజ్ డిఫరెంట్ లుక్ లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. కూతురుపై ఉన్న ప్రేమతో ఇందులో హీరో చేసిన చర్యలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నోబిన్ పాల్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలెట్ గా నిలిచింది. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ టైమ్ లూప్ హర్రర్ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై బజ్ ను పెంచగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేలా ఉంది. ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ,'ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్ ను అందిస్తుంది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కుతుందని నమ్మకం ఉంది'అని చెప్పారు. ఈ చిత్రానికి సంగీతం : నోబిన్ పాల్, సినిమాటోగ్రఫీ : జైబిన్ పి జాకబ్, దర్శకుడు : లోహిత్ హెచ్ .

'నువ్వే కావాలి'..


మహబూబ్,శ్రీ సత్య

మహబూబ్ దిల్ సే, శ్రీ సత్య కలిసి ప్రైవేట్ ఆల్బమ్ కోసం చేసిన యూత్ ఫుల్ సాంగ్ 'నువ్వే కావాలి' లాంచ్ ఘనంగా జరిగింది. ఈ పాటకి సురేష్ బనిశెట్టి లిరిక్స్ అందించగా, భార్గవ్ రవడ డిఓపి, ఎడిటింగ్, డైరెక్షన్ అన్ని తానే అయ్యి చిత్రీకరించారు. ఈ పాటకి మనీష్ కుమార్ మ్యూజిక్ అందించి పాట పాడగా, వైషు మాయ ఫిమేల్ వాయిస్ కి ఆయనతో జతకట్టారు. యూరోప్ లోని బార్సిలోన, మెక్సికో, పారిస్ వంటి అద్భుతమైన లొకేషన్స్ లో అందంగా చిత్రీకరించారు.


ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సోహెల్, నోయల్, రాహుల్ సిప్లిగంజ్, రోల్ రైడా, గౌతమ్ కృష్ణ, ప్రియాంక, సిరి హనుమంత్, గీతు రాయల్, క్రియేటివ్ హెడ్ క్రాఫ్టీ చందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డైస్ ఆర్ట్ ఫిలిమ్స్ నిర్వహించింది. ఈ సందర్భంగా శ్రీ సత్య మాట్లాడుతూ,' కచ్చితంగా ఈ సాంగ్ అందరికీ నచ్చుతుంది. మెహబూబ్ తో కలిసి సాంగ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ముఖ్యంగా ఈ సాంగ్ కి నన్ను తీసుకున్నందుకు భార్గవ్ కి ధన్యవాదాలు. ప్రేక్షకులందరూ ఈ సాంగ్ ని సపోర్ట్ చేసి, పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. మహబూబ్ మాట్లాడుతూ, 'ఈ సాంగ్ చూసిన ప్రతి ఒక్కరు బాగుందని ప్రశంసిస్తున్నారు. ప్రేక్షకులు కూడా ఈ పాటని ఆదరించి, పెద్ద సక్సెస్ చేయాలని ఆశిస్తున్నాను'అని చెప్పారు

సినర్ విన్నర్

- ఫైనల్లో జ్వెరెవ్‌పై మెరుపు విజయం
- మెన్స్ సింగిల్స్ టైటిల్ సినర్ వశం

ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ 2025

23 ఏండ్ల ఇటలీ స్టార్ జానిక్ సినర్ అదరగొట్టాడు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను నిలుపుకున్నాడు. వరుసగా రెండో ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్‌గా అవతరించాడు. రెండో సీడ్ జర్మనీ కుర్రాడు అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై వరుస సెట్లలో సూపర్ విక్టరీ నమోదు చేసిన జానిక్ సినర్ కెరీర్ మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్ ఖాతాలో వేసుకున్నాడు.



నవతెలంగాణ-మెల్‌బోర్న్

ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ పోరు. రికార్డు గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల వేటగాడు నొవాక్ జకోవిచ్ బరిలో లేడు, కార్లోస్ అల్కరాజ్ సైతం పోటీ నుంచి నిష్క్రమించాడు. ప్రపంచ నం.1 జానిక్ సినర్, వరల్డ్ నం.2 అలెగ్జాండర్ జ్వెరెవ్‌లు ఆఖరు సమరంలో తలపడ్డారు. జకోవిచ్ వంటి మేటి ఆటగాడు బరిలో నిలిస్తే.. ఏకపక్ష ఫలితం ఊహించవచ్చు. కానీ జానిక్ సినర్ సైతం తను అదే కోవలోని ఆటగాడినని నిరూపించుకున్నాడు!. జర్మనీ స్టార్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై 6-3, 7-6(7-4), 6-3తో వరుస సెట్లలోనే ఘన విజయం సాధించాడు. 23 ఏండ్ల జానిక్ సినర్ 2024లో యుఎస్ ఓపెన్, ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిళ్లు సాధించాడు. 2025 సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను నిలబెట్టుకున్నాడు. కెరీర్ గ్రాండ్‌స్లామ్ విజయాలను మూడుకు మెరుగుపర్చుకున్నాడు. ఇక మహిళల డబుల్స్‌లో టాప్ సీడ్ టేలర్, సైనికోవ జోడీ 6-2, 6-7(4-7), 6-3తో మూడో సీడ్ సు వీ, జెలెనె ఒస్టాపెంకోలపై గెలుపొంది టైటిల్ సాధించారు.

సూపర్ సినర్

పురుషుల సింగిల్స్ ఫైనల్లో జానిక్ సినర్ ఏకపక్ష విజయం సాధించాడు. అలెగ్జాండర్ జ్వెరెవ్ నుంచి ఆశించిన ప్రతిఘటన ఎదురు కాలేదు. మూడు సెట్ల మ్యాచ్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్ కనీసం ఒక్క బ్రేక్ పాయింట్ సాధించలేకపోయాడు. అలెగ్జాండర్ జ్వెరెవ్ 12 ఏస్‌లు సంధించినా.. సినర్ ఆరు ఏస్‌లే కొట్టాడు. ఇద్దరూ చెరో రెండు డబుల్ ఫాల్ట్స్ చేశారు. కానీ ఒత్తిడితో కూడిన ఉత్కంఠభరిత ఫైనల్లో జానిక్ సినర్ రెండు బ్రేక్ పాయింట్లు సాధించాడు. అలెగ్జాండర్ జ్వెరెవ్ ప్రత్యర్థి సర్వ్‌ను బ్రేక్ చేసే అవకాశాన్ని సైతం సృష్టించుకోలేదు. పాయింట్ల పరంగా సినర్ 107-83తో జ్వెరెవ్‌పై పైచేయి సాధించాడు. గేముల పరంగా 19-12తో సినర్ ఆధిపత్యం చూపించాడు. స్వీయ సర్వ్‌లో సినర్ 16 గేములు గెల్చుకోగా.. సినర్ 12 గేములు గెల్చుకున్నాడు. సినర్ ఓ టైబ్రేకర్‌లో పైచేయి సాధించి.. మ్యాచ్‌ను మూడు సెట్లలోనే ముగించాడు.

ఫైనల్లో అలెగ్జాండర్ జ్వెరెవ్ రెండో సెట్లో మెప్పించాడు. 5-4తో సినర్‌ను వెనక్కి నెట్టాడు. ఆరో గేమ్ గెల్చుకునే అవకాశం ఉన్నప్పటికీ జ్వెరెవ్ తడబాటుకు గురయ్యాడు. 5-5తో స్కోరు సమం చేసిన సినర్.. సెట్‌ను టైబ్రేకర్‌కు తీసుకెళ్లాడు. టైబ్రేకర్‌లో సినర్ 7-4తో పైచేయి సాధించాడు. తొలి, మూడో సెట్లను సినర్ అలవోకగా నెగ్గాడు. జ్వెరెవ్ నుంచి ఎటువంటి ప్రతిఘటన ఎదురు కాలేదు. 2019లో ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో ప్రపంచ నం.1, నం.2 ఆటగాళ్లు నొవాక్ జకోవిచ్, రఫెల్ నాదల్ తలపడగా.. ఆ తర్వాత 2025లో మళ్లీ ఆ సమీకరణం పునరావృతమైంది. 2019లో సైతం నం.2 నాదల్‌ను నం.1 జకోవిచ్ వరుస సెట్లలో ఓడించటం విశేషం. 1992-93 తర్వాత ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అత్యంత పిన్న వయసులో వరుసగా రెండు సార్లు చాంపియన్‌గా నిలిచిన ఘనతను సైతం జానిక్ సినర్ దక్కించుకున్నాడు. ఈ ఏడాది జరిగిన ఐదు మేజర్ టోర్నమెంట్లలో జానిక్ సినర్ ఏకంగా మూడింట చాంపియన్‌గా అవతరించాడు.

టెన్నిస్ ఓపెన్ శకంలో జానిక్ సినర్, అలెగ్జాండర్ జ్వెరెవ్ భిన్నమైన రికార్డులు సాధించారు. 1968 తర్వాత ప్రొఫెషనల్ కెరీర్‌లో తొలి మూడు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో విజయాలు సాధించిన ఎనిమిదో ఆటగాడిగా ఇటాలియన్ జానిక్ సినర్ నిలిచాడు. ఇదే సమయంలో కెరీర్ తొలి మూడు గ్రాండ్‌స్లామ్స్ టైటిల్ పోరులో పరాజయాలు చవిచూసిన ఏడో ఆటగాడిగా అలెగ్జాండర్ జ్వెరెవ్ నిలిచాడు. 2020 యుఎస్ ఓపెన్, 2024 ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్స్‌లో ఐదు సెట్ల మహా సమరంలో పరాజయం పాలైన అలెగ్జాండర్ జ్వెరెవ్.. ఆదివారం మెల్‌బోర్న్‌లో అంతటి పోరాట పటిమ చూపించలేదు. సినర్‌కు కేవలం మూడు సెట్లలోనే టైటిల్‌ను కోల్పోయాడు.

హైదరాబాద్ ఘన విజయం

హిమాచల్‌పై ఇన్నింగ్స్ 43 పరుగులతో గెలుపు



నవతెలంగాణ-హైదరాబాద్ : రంజీ ట్రోఫీ గ్రూప్-బిలో హైదరాబాద్ రెండో విజయం నమోదు చేసింది. స్పిన్నర్ అనికెత్ రెడ్డి (5/72, 4/46) తొమ్మిది వికెట్ల మాయజాలంతో హిమాచల్ ప్రదేశ్ విలవిల్లాడింది. తొలి ఇన్నింగ్స్‌లో 275 పరుగులకు కుప్పకూలిన హిమాచల్ ప్రదేశ్.. ఫాలోఆన్‌లో 247 పరుగులకే ఆలౌటైంది. హైదరాబాద్ ఇన్నింగ్స్ 43 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ (6/118)తో రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్ల ప్రదర్శనతో మ్యాజిక్ చేశాడు. 45.4 ఓవర్లలో 247 పరుగులే చేసిన హిమాచల్ ప్రదేశ్ టీ విరామానికి ముందే చేతులెత్తేసింది. తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 565 పరుగులు చేసింది. రంజీ లీగ్ దశ ఆఖరు మ్యాచ్‌లో ఈ నెల 30 నుంచి విదర్భతో హైదరాబాద్ తలపడనుంది.

నేడు దేశవ్యాప్తంగా యూపీఎస్‌పై నిరసనలు

- ఎన్ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ పిలుపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏకీకృత పెన్షన్ పథకం (యూపీఎస్)ను వ్యతిరేకిస్తూ సోమవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని ఎన్ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ పిలుపునిచ్చారు. ఆదివారం కేరళ కోజికోడ్ జిల్లా కేంద్రంలో ఎన్ఎంఓపీఎస్ ఆధ్వర్యంలో స్టేట్ ఎన్‌పీఎస్ ఎంప్లాయిస్ కలెక్టివ్ సమక్షంలో క్విట్ ఎన్‌పీఎస్- నో యూపీఎస్ మహా ర్యాలీని నిర్వహించారు. అనంతరం స్టేడియం కార్నర్‌లో క్విట్ ఎన్‌పీఎస్‌బహిరంగ సభ జరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ ఈనెల 24న కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన ఏకీకృత పెన్షన్ విధానం అమలుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సోమవారం ఉద్యోగ, ఉపాధ్యాయ కార్యాలయాల్లో యూపీఎస్ ప్రతుల దహనం చేయాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా నిరసనలు వివిధ రూపాల్లో తెలియజేయాలని కోరారు. కేరళలో మొదలైన నిరసనలు, వచ్చేనెల ఏడున కర్నాటక బెంగళూరు కేంద్రంగా ఫ్రీడం పార్కులో యూపీఎస్ వద్దంటూ ధర్నా చేపడుతున్నామని వివరించారు. మార్చి రెండున రాష్ట్రంలో హైదరాబాద్‌లో చలో ధర్నా చౌక్ పేరుతో నిరసన కార్యక్రమాలఉ చేపడతామని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో హాజరై నిరసనలు తెలపాలని కోరారు. రెండు దశాబ్దాలుగా సీపీఎస్ ఉద్యోగులను గందరగోళపరిచిందనీ, ఇప్పుడు కేంద్రం యూపీఎస్‌ను తెరపైకి తెచ్చి ఉద్యోగులను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూషన్ లేకుండా ప్రభుత్వమే పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ కుటుంబాలకు యూపీఎస్ సామాజిక భద్రత కల్పించబోదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ సీపీఎస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ రఫీక్, ప్రధాన కార్యదర్శి షాజీవ్, రాష్ట్ర నాయకులు లాజర్ తెలంగాణ నుంచి సీపీఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిండు గర్భిణీగా స్వాతంత్య్రం కోసం జైలుకు

- ఇందిరమ్మను విమర్శించే వయస్సు

బండికి లేదు : జగ్గారెడ్డి



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిండు గర్భిణీగా స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీని విమర్శించే వయస్సు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు లేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. ఆదివారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఏ మారుమూల గ్రామానికి వెళ్లిన ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తుందనీ, ఏ ఊర్లో ముసలి అవ్వను, తాతను అడిగినా ఇందిరమ్మ గురించి చెబుతారన్నారు. రాష్ట్రంలో బీజేపీకి బలం లేదనీ, పొరపాటున 8 ఎంపీ సీట్లు వచ్చాయని కామెంట్ చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే నిధులు ఇవ్వబోమని బండి సంజయ్ బెదిరించడం తగదని హితవు పలికారు. బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

భారతీయులంతా సమానులే

చరిత్రలో తొలిసారిగా చెప్పిన రాజ్యాంగం : సుద్దాల అశోక్ తేజ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారతీయులందరూ సమానులే అని దేశ చరిత్రలో మొదటిసారి నిర్దేశించి చెప్పిన న్యాయం గ్రంథం మన రాజ్యాంగం అని ప్రముఖ సినీ, జాతీయ కవి సుద్దాల అశోక్ తేజ తెలిపారు. భారత రిపబ్లిక్ దినోత్సవం, దాశరథి థియేటర్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ, దాశరథి ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు ఎస్.వినయ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. రాజ్యాంగ ప్రవేశికను అందరికీ అర్థమయ్యే రూపంలో తాను పాటగా రాయనున్నట్టు ప్రకటించారు. కమర్షియల్ చిత్రాల్లో చెప్పడానికి సాధ్యం కాని సామాజిక సందేశాన్ని షార్ట్ ఫిల్ముల ద్వారా చెప్పడానికి అవకాశం ఉందన్నారు. రెండేళ్లుగా దాశరథి ఫిల్మ్ సొసైటీ షార్ట్ ఫిల్ములను ప్రదర్శిస్తూ గొప్ప సామాజిక సేవ చేస్తుందని ప్రశంసించారు. ఒక పాఠశాల, రెండు కళాశాలలను స్థాపించి వేలాది మంది పేదలకు బంగారు బాటు చూపెట్టిన పాలెం సుబ్బయ్య బయోపిక్ కు తాను ఉచితంగా పాట రాసిస్తానని ప్రకటించారు.

ప్రముఖ దర్శకుడు కెమెరామెన్, నటుడు మీర్ మాట్లాడుతూ లాభం కోసం కాకుండా సొంత డబ్బును వెచ్చించి నిర్మిస్తున్న షార్ట్ ఫిల్ములను నెలలో రెండు సార్లు ప్రదర్శిస్తూ దాశరథి థియేటర్ నిర్మాతలకు అందిస్తున్న ప్రోత్సాహం సామాన్యమైంది కాదని అన్నారు. దాశరథి ఫిలిం సొసైటీ, సుందరయ్య విజ్ఞాన కేంద్రం చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయం అందిస్తానని చెప్పారవు. మహేంద్ర విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగం డీ.ఎస్.మాడభూషి శ్రీధరాచార్యులు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ఒడిసిపట్టి దాని సారాంశం రాసిన రాజ్యాంగ ప్రవేశికను విస్తృతంగా ప్రజల దృష్టికి తీసుకెళ్లాల్సిన కర్తవ్యం మిగిలే ఉందన్నారు. ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా ఆకట్టుకునే విధంగా ప్రవేశిక పాట రూపంలో రావాలని అభిలషించారు. దాశరథి ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి బీడీఎల్ నారాయణ స్వాగతోపన్యాసం చేస్తూ, రెండేళ్ల నివేదికను సభికుల ముందుంచారు. దాశరథి రచనలను కూర్పు చేసి దాశరథి చైతన్య శరథి పేరుతో ప్రముఖ కవి నందిని సిద్ధారెడ్డి రూపొందించిన నిత్య రూపంలోనే మూడు పాటలను త్రైలోక్య ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు పరాశరం బృందం ప్రదర్శించి సభికుల, ఆహ్వానితుల ప్రశంసలు పొందారు.

జమ్మూకాశ్మీర్ సర్కారు ఉత్తర్వులు వివాదాస్పదం



- ప్రభుత్వం ఆదేశాలు.. ఏబీవీపీ ర్యాలీకి విద్యార్థులు
- తప్పుబట్టిన పీడీపీ, విద్యార్థి సంఘాలు
- దర్యాప్తునకు డిమాండ్

జమ్మూకాశ్మీర్ : ఆర్ఎస్ఎస్ అనుబంధ విద్యార్థి విభాగం ఏబీవీపీ చేపట్టిన ఒక కార్యక్రమం సందర్భంగా జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం వివాదాస్పద ఆదేశాలను జారీ చేసింది. సదరు కార్యక్రమానికి టీచర్లు, విద్యార్థులను పంపించాలంటూ పూంచ్ విద్యాశాఖను ఆదేశించింది. దీంతో జమ్మూకాశ్మీర్ యంత్రాంగం తీరుపై విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది రాజకీయంగానూ దుమారం రేపుతున్నది. ఈ చర్యను పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ), విద్యార్థి సంఘాలు తప్పుబట్టాయి. దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశాయి.గణతంత్ర దినోత్సవానికి ముందు ఈనెల 23న ఏబీవీపీ పూంచ్‌లో 'తిరంగ' ర్యాలీని చేపట్టింది. జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం ఆదేశాలతో ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ముందు రోజే ఆదేశాలు జారీ అయ్యాయి. ఇద్దరు టీచర్లతో 40 నుంచి 50 మంది విద్యార్థులను పంపించాలంటూ ఆ ఆదేశాల్లో ఉన్నది. ఏబీవీపీ సైద్ధాంతిక కార్యక్రమానికి హాజరయ్యేలా నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం విద్యార్థులను బలవంతం చేసిందని పీడీపీ ఆరోపించింది. విద్యను ప్రచార సాధనంగా వాడుకుంటున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై విచారణ జరిపించాలని పూంచ్‌లోని ఒక ప్రముఖ ట్రైబల్ స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఏబీవీపీ ర్యాలీలో పాల్గొనేలా ప్రభుత్వ ప్రయివేటు స్కూళ్లను పూంచ్ సీఈఓ, డీఎంలు ఎలా ఆదేశిస్తారని గుజ్జర్ బకెర్వాల్ స్టూడెంట్స్ అలయన్స్ దర్యాప్తునకు డిమాండ్ చేసింది. దీంతో జమ్మూకాశ్మీర్‌లో విద్యా శాఖ పనితీరు, దాని కార్యకలాపాలపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ఎన్నికైన ప్రభుత్వం తీరు కూడా ఇప్పుడు విమర్శలపాలవుతున్నది. బీజేపీకి సానుకూలంగా వ్యవహరిస్తున్నదనే ఆరోపణలను ఎదుర్కొంటున్నది.

పూంచ్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు ప్రభుత్వం నుంచి అందిన లేఖ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. పూంచ్ చీఫ్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (సీఈఓ)కు.. ఆ జిల్లా అదనపు మేజిస్ట్రేటు ఈ లేఖను రాశారు. దీంతో ఏబీవీపీ ర్యాలీలో పాల్గొనేలా పూంచ్‌లోని తొమ్మిది ప్రయివేటు, ప్రభుత్వ స్కూళ్లకు ఆదేశాలు అందాయి.

దేశం కోసం దీన్ దయాళ్ ఏమైనా ప్రాణత్యాగం చేశారా?

- పథకాలకు ఆయన పేరెందుకు పెట్టారు? : మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర పథకాలకు దీన్ దయాళ్ పేరు పెట్టడం పట్ల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయనేమైనా దేశం కోసం ప్రాణ త్యాగం చేశారా? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ పేరు పెడితే డబ్బులు ఎలా ఇవ్వరో చూస్తామని హెచ్చరించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదని చురకలంటించారు. ఇందిరమ్మపై అవహేళనగా మాట్లాడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఇందిరమ్మను మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయ్ కాళీమాతతో పోల్చారని గుర్తుచేశారు. గడిచిన 10 నెలల్లో రాష్ట్రం నుంచి కేంద్రం జీఎస్టీ రూపంలో రూ.37 వేల కోట్లు వసూలు చేసిందనీ, మరి కేంద్రం తెలంగాణకు ఇచ్చిందెంత అని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులున్నా ఒక్క రూపాయి అదనంగా తెచ్చారా? అని నిలదీశారు.

కేటీఆర్.. ఏ ఊరుకు వెళదామంటూ సవాల్

కేటీఆర్ ఏ ఊరుకు వెళదామన్న తాను సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. ఒక్క లబ్దిదారునికి అన్యాయం జరిగినా అప్పుడు తమను అడగాలని సూచించారు. బీఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం చేసిన తర్వాత కూడా తాము సంక్షేమ పథకాలను కొనసాగిస్తుంటే కేటీఆర్ అసహనానికి గురవుతున్నారని ఎద్దేవా చేశారు.

మువ్వన్నెల జెండాకు అవమానం

- సంగారెడ్డిలో తలకిందులుగా ఎగరవేత
- రంగారెడ్డిలో జాతీయ గీతం పాడుతుండగా జారిపడిన జెండా



నవతెలంగాణ-వట్‌పల్లి/కొందుర్గు

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పలు జిల్లాల్లో ఎగరవేసిన జాతీయ జెండాలకు అవమానం జరిగింది. సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం మర్వెల్లి గ్రామంలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మువ్వన్నెల జెండాకు అవమానం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు చేశారు. అయితే జెండా ఆవిష్కరిస్తుండగా.. తలకిందులుగా ఎగిరింది. గమనించిన స్థానికులు వెంటనే కిందికి దింపి జెండాను సరిచేసి మళ్లీ ఆవిష్కరించారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎగురవేసిన జాతీయ జెండా జాతీయ గీతం పాడుతుండగా జారిపోయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు సరిచేసి మళ్లీ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా మండల అధికారులు లక్ష్మీ అనురాధ మాట్లాడుతూ.. రెగ్యులర్‌గా జెండా పనులు చూసే వ్యక్తి అందుబాటులో లేకపోవడంతో కొత్తవారు, అందులో అనుభవం లేని వ్యక్తి కట్టడంతో ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపారు.

పాలమూరును ఎండబెట్టింది నువ్వు కాదా..?

- పథకాలు ఇవ్వాలంటే దరఖాస్తులు అవసరమా ?
- కలెక్టర్లతో తమ్ముడికి సలాం కొట్టిస్తున్నావ్ : సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం

నవతెలంగాణ-గజ్వేల్



పాలమూరు జిల్లా ఎండిపోవడానికి సీఎం రేవంత్ రెడ్డి, మారిన పార్టీల ప్రభుత్వాలే కారణమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. 'కేసీఆర్ హయాంలో పాలమూరు ఎండిపోయిందని' సీఎం రేవంత్ రెడ్డి కోస్గి మండలం చంద్రవంకలో చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం ముగింపు అభినందన సభకు ఆయన హాజరై మాట్లాడారు. కొడంగల్‌లో ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని, దమ్ము ధైర్యం ఉంటే చర్చకు రావాలని సవాల్ చేశారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీల వల్లనే పాలమూరు పూర్తిగా ఎండిపోయిందని, రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఆకుపచ్చగా పాలమూరును తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. ఈ విషయంలో పాలమూరులో దైవంగా కొలిచే గురుమూర్తి గుడి వద్దకు సీఎం రేవంత్ రెడ్డి వస్తే తాను కూడా వస్తానని, దీనిపై చర్చకు సిద్ధమని స్పష్టంచేశారు. కేసీఆర్ హయాంలో పాలమూరులో ప్రాజెక్టులు నిర్మించి ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించామన్నారు. రైతులకు బేడీలు వేయించి జైల్లో పెట్టించిన ఘనత రేవంత్ రెడ్డికి ఉందని అన్నారు. రైతుల గురించి మాట్లాడే హక్కు సీఎంకు లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్తుంది తప్ప చేతలు కాదన్నారు. రైతు రుణమాఫీకి రెండు లక్షల కోట్లకు పైగా చెక్కును సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు అందించారని, డమ్మీ చెక్కులిచ్చిన చరిత్ర ఆయనకే దక్కిందని విమర్శించారు. రాష్ట్రంలో మరో 10 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. ప్రభుత్వ పథకాలను అందించేందుకు ధరఖాస్తులు తీసుకొని చేతులు దులిపేసుకుంటున్నారని, మళ్లీ మళ్లీ దరఖాస్తులు తీసుకుంటూ కార్యాలయాల చుట్టూ తిప్పుతూ జిరాక్స్ సెంటర్లకు గిరాకీ తెచ్చి పెడుతున్నారని ఆరోపించారు. ఒక్క ఇందిరమ్మ ఇల్లుగాని, ఒక రేషన్ కార్డ్ అయినా ఇచ్చావా అని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిపోయిందని చెప్తున్న సీఎం.. హైదరాబాద్‌కు ఎందుకు 20 టీఎంసీల నీరు తీసుకెళ్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాది పాలనలో 400 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. సొంత తమ్ముడికి కలెక్టర్లతో సలాం కొట్టిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నా రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఆయన మంత్రా, ఎమ్మెల్యేనా, ఏమైనా జెడ్పీటీసీనా అని, మీ తమ్ముడు వస్తే కలెక్టర్లు వచ్చి ఎందుకు సమాధానం చెప్పాలన్నారు. 50 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్, టీడీపీ పాలనలో కేవలం ఐదు మెడికల్ కాలేజీలు వస్తే, పదేండ్ల కేసీఆర్ పాలనలో 32 మెడికల్ కాలేజీలు తెచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చెరువులో.. అదృశ్యమైన విద్యార్థి మృతదేహం

- ఈనెల 20న ఇంటి నుంచి హాస్టల్‌కు బయల్దేరిన విద్యార్థి
- హాస్టల్‌లో బ్యాగ్ పెట్టి గుట్టుచప్పుడు కాకుండా బయటికి..


(ఫైల్)

నవతెలంగాణ-మునిపల్లి

గురుకుల పాఠశాల నుంచి అదృశ్యమైన ఓ విద్యార్థి.. చెరువులో విగతజీవిగా కనిపించాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాలలో జరిగింది. మునిపల్లి ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ మండలం అంతసాగర్ గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి చిన్న కుమారుడు మహేందర్ రెడ్డి లింగంపల్లి గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ (బైపీసీ) రెండో సంవత్సరం చదువుతున్నాడు. కాగా, సంక్రాంతి పండుగ సెలవుల్లో ఇంటికి వచ్చిన మహేందర్.. ఈనెల 20న తిరిగి హాస్టల్‌కు వెళుతున్నానని ఇంట్లో చెప్పి బయలుదేరాడు. లింగంపల్లి హాస్టల్‌కు వచ్చి గుట్టుచప్పుడు కాకుండా వెంట తెచ్చుకున్న లగేజ్ బ్యాగ్ హాస్టల్‌లోని తన రూమ్‌లో పెట్టి ఎవ్వరికి చెప్పకుండా హాస్టల్ నుంచి వెళ్ళిపోయాడు. రెండ్రోజుల తర్వాత ఓ అధ్యాపకుడు మహేందర్‌రెడ్డి తండ్రికి ఫోన్‌చేసి పరీక్షలు ఉన్నాయి మీ అబ్బాయిని హాస్టల్‌కు పంపండి అని చెప్పాడు. దాంతో ఆ విద్యార్థి తల్లిదండ్రులు షాక్‌కు గురై.. జనవరి 20నే తమ కుమారుడు హాస్టల్‌కు వచ్చాడని.. మీరు రాలేదని ఎలా అంటున్నారని అధ్యాపకులను ప్రశ్నించారు. వెంటనే లింగంపల్లి గురుకుల పాఠశాలకు చేరుకొని హాస్టల్ రూమ్‌లో పరిశీలించగా.. వెంట తెచ్చుకున్న బ్యాగ్ హాస్టల్లోనే ఉన్నది. దాంతో బంధుమిత్రులకు ఫోన్లు చేసి ఆరా తీయగా ఆచూకీ లభించలేదు. ఈక్రమంలో ఈనెల 23న మునిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విద్యార్థి ఆచూకీ కోసం తనిఖీలు చేపట్టే క్రమంలో సదాశివపేట పట్టణంలోని ఓ చెరువులో ఆ విద్యార్థి మృతదేహం లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

శ్రీచైతన్య విద్యా సంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యా సంస్థలకు సంబంధించిన సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ రద్దు చేసింది. శుక్రవారం ఈ కిచెన్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ కిచెన్ నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఫుడ్ సరఫరా చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్ని హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నారు. వేల మందికి భోజనాన్ని తయారు చేస్తున్న కిచెన్ అపరిశుభ్రంగా ఉండడంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కిచెన్‌లో పాడైపోయిన ఆహార పదార్థాలు నిల్వ ఉన్నట్టు గుర్తించారు. సుమారు 125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు గుర్తించిన అధికారులు, కిచెన్‌ను సీజ్ చేయాలనీ, ఫుడ్ లైసెన్స్‌ను రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు అధికారులు మాదాపూర్ (ఖానామెట్)లోని చైతన్య విద్యా సంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను రద్దు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. కిచెన్‌లో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘించి వంట తయారు చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దేశ ప్రజల చూపు 'చంద్రవంచ' వైపు

- వ్యవసాయాన్ని పండుగగా మార్చాం
- పరిశ్రమలు వస్తుంటే బీఆర్ఎస్ కండ్లు మండుతున్నాయి
- విద్యా ఉద్యోగాల్లో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెడతాం
- సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు అంకితం
- కాంగ్రెస్ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు : ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి
- ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దేశ ప్రజల చూపు తెలంగాణ వైపు మళ్లేలా పథకాలను ప్రారంభించి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచామని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను, కొత్త రేషన్ కార్డులను లబ్దిదారులకు సీఎం అందజేశారు. మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూ.11.80కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2023 దాకా కొడంగల్‌కు జరగాల్సిన స్థాయిలో న్యాయం జరగలేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ తమ చిత్తశుద్ధిని నిరూపించు కుంటున్నామని అన్నారు. పదేండ్లుగా పక్కా ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజాధనాన్ని లూటీ చేసి కోట్లాది రూపాయలను బీఆర్ఎస్ నాయకులు వెనకేసుకున్నారని విమర్శించారు. విద్యా ఉద్యోగాల కల్పనలో అగ్రభాగాన నిలిచా మని, అధికారంలోకి రాగానే 55,163 మందికిపైగా ప్రభుత్వ ఉద్యోగాలిచ్చినట్టు తెలిపారు. కొడంగల్ గడ్డమీది నుంచి గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తాను ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించాలని పని చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు కండ్లుమండి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమికి విత్తనం ఎంత అనుబంధమో.. రైతులకు సంక్షేమ పథకాలు సైతం అంతే అనుబంధంగా ఉంటాయని అన్నారు.

వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దే..

గిట్టుబాటు ధర, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. అప్పట్లో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామని అన్నారు. గతేడాది ఆగస్టు 15న 25 లక్షల మంది ఖాతాల్లో రూ.21 వేల కోట్లు వేసినట్టు తెలిపారు. ఇలా రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదని అన్నారు. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచామని, ఏడాదికి ఎకరాకు రూ.12వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి రూ.20వేల కోట్ల చొప్పున రైతు భరోసాను చెల్లించ బోతున్నట్టు చెప్పారు. ఇవాళ ఆదివారం కాబట్టి రైతుభరోసా డబ్బులు జమకావని, అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని స్పష్టం చేశారు. అలాగే, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు చొప్పున 10 లక్షల కుటుంబాలకు ఇవ్వనున్నట్టు తెలిపారు.

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి

ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదని ఎన్నికల వాగ్దానాలను అమలుచేస్తూ నిరూపించు కున్నామని సీఎం తెలిపారు. గత పదేండ్లలో పేదలకు ప్రభుత్వ ఇండ్లు రాలేదని అన్నారు. గ్రామాల్లో ఎవరికైనా డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు వచ్చాయా అని ఆయన ప్రశ్నించారు. పేదలు ఇల్లు నిర్మించకుంటే రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేండ్లపాటు రేషన్‌కార్డులు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. బడుగు,బలహీన వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించి పేదల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్ ధరలను నియంత్రిస్తూ రూ.500కే గ్యాస్ పంపిణీ చేసేలా నిర్ణయం చేశామన్నారు. ఆలయాలకు వెళ్లాలన్నా, పోవాలన్నా రవాణా చార్జీలతో ఇబ్బందులు పడుతున్న మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా కోటి 23 లక్షల మందికి ప్రయాణ భారం తగ్గించామని తెలిపారు. ఆర్టీసీకి రూ.4000 కోట్లు చెల్లించామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అంటేనే కాంగ్రెస్ గుర్తుకు వస్తుందన్నారు. అందుకే రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకుపైగా నిర్మించి పేదల సొంతింటి కల నిజం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి ,మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ,తిరుపతిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కాళేశ్వరం మూడేండ్లకే కూలింది..

పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేయలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేండ్లకే కూలిందని అన్నారు. కాళేశ్వరం కూలిపోయినా..

ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. ప్రాజెక్టులు, పరిశ్రమల కోసం భూ సేకరణ చేస్తుంటే.. ప్రజలకు మాయమాటలు చెప్పి రెచ్చగొడుతున్నారని అన్నారు. కుటుంబం అంతటికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదని స్పష్టంచేశారు. కేసీఆర్ తన కుటుంబానికి, బంధువులకు పదవులు ఇచ్చారని, కేసీఆర్ కుమార్తె ఎన్నికల్లో ఓడిపోతే వెంటనే ఎమ్మెల్సీ చేశారని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రతిపక్ష నాయకునిగా ఉండి అసెంబ్లీకి రాని పరిస్థితి ఉందని, బాధ్యత నిర్వర్తించనప్పుడు ఆ పదవిలో ఎందుకని ప్రశ్నించారు.

కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి

- పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలి
- రుణమాఫీ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ : సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వాహనాల ర్యాలీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొత్త వ్యవసాయ మార్కెట్ విధానం రద్దు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) తెలంగాణ కమిటీ డిమాండ్ చేసింది. పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టంతో పాటు రుణమాఫీ చట్టాన్ని చేయాలని కోరింది. ఈ డిమాండ్లతో ఎస్కేఎం జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ నుంచి ఇందిరాపార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభకు ఎస్కేఎం రాష్ట్ర కన్వీనర్ పశ్యపద్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్త వ్యవసాయ మార్కెట్ విధానం పూర్తిగా రైతాంగాన్ని దెబ్బతీసేదిగా ఉందని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న వ్యవసాయ మార్కెట్లను తొలగించి భారీ ఎత్తున పంటలను సేకరించే కార్పొరేట్ కంపెనీలకు అవకాశం కల్పించడం ఈ కొత్త వ్యవసాయ మార్కెట్ విధానం ఉద్దేశమని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ధ్వంసం చేసే ఆలోచనతో కేంద్ర పాలకులు తీసుకువచ్చిన విధానమిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక మూడు చట్టాలను తిరిగి డొంక తిరుగుడు పద్ధతుల్లో అమలు చేసేందుకే ఈ విధానాన్ని తీసుకొస్తున్నారని విమర్శించారు.

ఈ విధానంలో నెలకు 6 కిలోల బియ్యాన్ని రేషన్‌షాపుల ద్వారా అందించే ఆలోచన లేదని తప్పుపట్టారు. వ్యవసాయ మార్కెట్లను రైతుల దగ్గరకు తీసుకురాకుండా ఉన్న మార్కెట్లను తొలగించి అదానీ, అంబానీల ద్వారా ధాన్యం సేకరించాలనే ఆలోచన రైతు వ్యతిరేకమైందని చెప్పారు. కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కూడా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానాన్ని రద్దు చేసే వరకు అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలబడాలని కోరారు.

ఫిబ్రవరి 8, 9 తారీకులలో ఎంపీలకు విజ్ఞాపన పత్రాలు అందజేస్తూ కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయటానికి పార్లమెంటులో చర్చించమని కోరుతామనీ, మార్చి 5 నుంచి 13 వరకు నిరంతర సామూహిక ధర్నాలను నిర్వహిస్తామని గ్రామస్థాయి వరకు ఉద్యమాన్ని తీసుకెళ్లటానికి ప్రయత్నాలను ముమ్మరం చేస్తామనీ దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని నిరంతరం కొనసాగించాలని జాతీయ కౌన్సిల్లో నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కేఎం నాయకులు విస్సా కిరణ్, కన్నెగంటి రవి, ఎస్ వెంకట్ రెడ్డి, సంధ్య, అనురాధ, అరుణ, హరిత, నరేంద్ర ప్రసాద్, నరసింహులు, శంకర్, భిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.కాంతయ్య, కార్మిక సంఘాల నేత కొండల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి పర్యటనలో ఉద్రిక్తత

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఘర్షణ
- పోలీసుల లాఠీచార్జి
- ఎమ్మెల్యే పల్లాపై కోడిగుడ్లు, టమాటాలు, రాళ్లతో దాడి
- ఉద్రిక్తతతో కార్యక్రమానికి మంత్రి గైర్హాజరు

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణ సమీపంలోని ఎర్రకుంటతండాలో ఆదివారం నిర్వహించిన ప్రభుత్వ పలు పథకాల ప్రారంభోత్సవ సభలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణ తలెత్తి ఒకరిపై ఒకరు కుర్చీలతో దాడి చేసుకున్నారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు లాఠీచార్జి చేశారు. ఒక దశలో ఏం జరుగుతుందో తెలియని స్థితిలో పోలీసులు విచ్చలవిడిగా లాఠీని ఝులిపించారు. దాంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. దాంతో పరిస్థితి అనుకూలంగా లేదని తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాలేదని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఆదివారం జనగామ జిల్లా ఎర్రకుంటతండాలో నాలుగు ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొనాల్సి ఉంది. మంత్రి గ్రామానికి రానుండటతో ఆ గ్రామంలోని బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. కాగా, కార్యక్రమానికి మంత్రి రాకముందే స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తండాకు వచ్చారు. ఈ క్రమంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన బీఆర్ఎస్ శ్రేణులను విడిచిపెట్టాలని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. దాంతో అప్పటికే ఆ కార్యక్రమం వద్దనున్న కాంగ్రెస్ శ్రేణులు సైతం నినాదాలు చేశారు. ఆగ్రహించిన ఇరు పార్టీల శ్రేణులు కుర్చీలు విసిరి వేసుకోవడంతో ఘర్షణ మొదలైంది. దాంతో పోలీసులు వారిపై లాఠీచార్జి చేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు పోలీసులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. దాంతో అక్కడున్న మైక్‌ను తీసుకొని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడేందుకు ప్రయత్నిస్తుండగా.. ఆయనపై ఒక్కసారిగా కోడిగుడ్లు, టమాటాలు, రాళ్లు విసిరారు. ఈ దాడిలో ఎమ్మెల్యే తప్పించుకోగా అక్కడే ఉన్న ఒక జర్నలిస్టుకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుందని గమనించిన పోలీసులు.. ఎమ్మెల్యేను అక్కడినుంచి బలవంతంగా తీసుకెళ్లి కారులో పంపించేశారు. అనంతరం అక్కడున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అక్కడి నుంచి వెళ్లగొట్టడంతో పరిస్థితి సర్దుమణిగింది. ఈ ఉద్రిక్తత పరిస్థితుల్లో మంత్రి రాకపోవడంతో అక్కడున్న అధికారులు నామమాత్రంగా కార్యక్రమాన్ని నిర్వహించి ముగించారు.

రోల్‌మోడల్‌గా తెలంగాణ



- అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు
- 27 రోజుల్లో రూ.2 లక్షల రుణమాఫీ
- మహిళా సాధికారతకు సర్కార్ పెద్దపీట
- రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తితో ముందుకు : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తున్నది. ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజాప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా నిలుస్తోంది. 2024 వర్షాకాలంలో రికార్డు స్థాయిలో 1.59 కోట్ల టన్నుల వరి ధాన్యం పండింది. దేశంలోనే తెలంగాణ అత్యధిక ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా నిలిచింది. ప్రభుత్వం తన మాటకు కట్టుబడి 27 రోజుల్లోనే రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేసింది" అని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం గవర్నర్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. "భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు. రైతుల సంక్షేమం కోసం అవసరమైన సహాయ, సహకారాలు అందించడానికి వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా సాధికారితే లక్ష్యంగా ప్రభుత్వం వారికి పెద్దపీట వేస్తోంది. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూర్చే రూ.500కే ఎల్పీజీ సిలిండర్ పథకం కింద రూ.433.2 కోట్ల సబ్సిడీని అందించింది. రాష్ట్రంలోని స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జీ) 1,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సంక్షేమ గురుకుల, హాస్టల్ విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచింది. దావోస్ సదస్సులో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ రికార్డు సృష్టించింది" అని గవర్నర్ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రస్తావించారు. "స్వేచ్ఛ ప్రత్యేక హక్కుకాదు... అది బాధ్యత" అన్న అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, న్యాయం, సామరస్యం, అభివృద్ధి వైపు తెలంగాణ పయనిస్తోంది" అని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలందించిన పలువురు అధికారులకు ఈ సందర్భంగా గవర్నర్ పురస్కారాలు అందజేశారు.



అమరులకు సీఎం నివాళులు

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సికింద్రాబాద్‌లోని అమరవీరుల సైనిక్ స్మారక్ వద్ద నివాళులర్పించి రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

మండలానికో ఊరంటే ఏడాదైనా పూర్తి కావు

- ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



మండలానికో ఊరు పేరిట ప్రభుత్వ పథకాలను అమలు చేయడం ప్రజలను మోసం చేయడమేననీ, ఈ రీతిన అమలు జరిపితే 60 ఏండ్లైనా పూర్తికావని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. "మండలానికి ఒక గ్రామంలోనే మీ కాంగ్రెస్ మ్యానిఫెస్టో పంచిందా? "అందరికీ అన్నీ" మాట మరిచి, నేడు "కొందరికే కొన్ని" పేరిట మభ్యపెడితే కాంగ్రెస్ నయవంచనను తెలంగాణ ప్రజలు క్షమించరు. ఎన్నికలప్పుడు అబద్ధపు హామీలను ప్రచారం చేసి "వన్ ఇయర్" తరువాత "వన్ విలేజ్" అనడం ప్రజలకు వెన్నుపోటు పొడవడమే. ప్రతిపక్షంగా ఇంకో నాలుగేండ్లు ఓపిక పట్టడానికి మేము సిద్ధం. కానీ ఏరు దాటక తెప్ప తగలేసే మీ ఏడాది దగా పాలన చూసిన తర్వాత ఆగడానికి ప్రజలు మాత్రం సిద్ధంగా లేరు. పథకాలు రాని గ్రామాల్లో ప్రజలు తిరగబడతారు" అని కేటీఆర్ హెచ్చరించారు.

మంద కృష్ణకు కేటీఆర్ శుభాకాంక్షలు

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. "అణగారిన వర్గాల ధిక్కారానికి ప్రతీకగా నిలిచి, తన రాజీలేని పోరాటంతో సామాజిక న్యాయ సాధన కోసం ఉద్యమిస్తున్న మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం ఆయా వర్గాలకు దక్కిన గౌరవం" అని కేటీఆర్ పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com



76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను లిటిల్ ఏంజెల్స్ కాన్వెంట్ స్కూల్లో ఘనంగా నిర్వహించినట్టు స్కూల్ డైరెక్టర్లు డాక్టర్ స్నేహ, డాక్టర్ సౌమ్య, ప్రిన్సిపాల్ డైరెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో



నవతెలంగాణ-ఎల్బీనగర్
ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు డివిజన్‌లలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, బద్దుల వెంకటేష్ యాదవ్, బద్దుల వేణు గోపాల్ యాదవ్, పన్యాల జైపాల్ రెడ్డి, శ్వేత, శశికళ, రామకృష్ణా రెడ్డి, జైహింద్, చంద్ర యాదవ్, విశ్వేశ్వర్ రెడ్డి, నరేష్, శ్రీను, విజయ్, శివకుమార్, వినోద్, ప్రగతి, రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్వే నంబర్ 7 ఫారెస్ట్ ల్యాండే...



- ఫారెస్ట్ ల్యాండ్‌ను కొని మోసపోవద్దు
- రంగారెడ్డి జిల్లా ఫారెస్ట్ అధికారి విజయానంద్

నవతెలంగాణ-హయత్‌నగర్

ఫారెస్ట్ ల్యాండ్‌ను ప్రైవేట్ ల్యాండ్‌గా చూపిస్తు సుమారు 50 వేల మందిని హై కోర్ట్ న్యాయవాది షేక్ జిలాని మోసం చేశారని, ఆ ల్యాండ్ ను కొని ఎవ్వరూ మోసపోవద్దు అని రంగారెడ్డి జిల్లా ఫారెస్ట్ అధికారి విజయానంద్ హెచ్చరించారు. ఆదివారం మన్సూరాబాద్‌లో ఉన్న జాతీయ హరిణ వనస్థలిలో రెవిన్యూ అధికారులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎఫ్‌ఓ, ఎంఆర్‌ఓలు మాట్లాడుతూ సరూర్ నగర్ మండలం మన్సూరాబాద్‌లోని సర్వే నంబర్ 7లో 582 ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ ఉందన్నారు. ఆ ల్యాండ్‌ను షేక్ జిలాని తమ తల్లి యూసఫ్ ఖాన్‌తో పాటు ఆయన భార్య తులసమ్మ అలియాస్ సుల్తానాలు అమాయకులకు గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్, నోటరీ ప్లాట్ల ఫేక్ డాక్యుమెంట్ రాయించి అమ్ముతూ మోసాలకు పాల్పడుతున్నారని అధికారులు తెలిపారు. ఫారెస్ట్ ల్యాండ్‌లో ఎలాంటి ప్లాట్లు లేవని, ఎవ్వరు కూడా ఆ డాక్యుమెంట్స్ కొని మోసపోవద్దని సూచించారు. కోర్టు నుండి, జిల్లా కలెక్టర్ నుండి తమకు అనుకూలంగా ఆర్డర్ వచ్చిందని, గణతంత్ర దినోత్సవ సందర్భంగా సర్వే నంబర్ 7లో జెండా ఎగరేయపోతున్నట్లు పెద్ద ఎత్తున ప్లాట్‌లకు చెందిన వాళ్ళు అక్కడికి రావాలని ఈ కేసు వాదిస్తున్న అడ్వకేట్ మహ్మద్ జిలాని అనే వ్యక్తి పేరుతో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వీడియోలు వస్తున్నాయని అలాంటి ప్రచారాలు నమ్మొద్దని వివరించారు.

ఎన్నో ఏళ్ల నుండి సర్వే నంబర్ 7లోని 582 ఎకరాల భూమి ఫారెస్ట్ భూమిగా నోటిఫైడ్ రికార్డులలో ఉందన్నారు. అమాయకులకు డాక్యుమెంట్స్ రాసి ఇచ్చి రిజిస్ట్రేషన్స్ కావడం లేదని ఇప్పటి వరకు 280 పిటిషన్స్ దాఖలు చేశారని, ఒక్కో పిటిషన్‌లో 150 కి పైగానే పిటిషనర్స్ ను పెట్టి పిటిషన్స్ వేసినట్లు గుర్తుచేశారు. వేసిన ప్రతీ పిటీషన్‌ను కోర్టు కొట్టివేసిందని తెలిపారు. ఈ భూమని ఎవ్వరు కొనవద్దని, కొన్నవారు నష్టపోయినట్లేనని అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే వారికి న్యాయం జరిగే అవకాశం ఉంటుందని వెల్లడించారు. అలా కాదని ఫారెస్ట్ భూమిలోకి ఎవరైనా వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సుమారు 40 వేల నుండి 50 వేల మందికి ఈ డాక్యుమెంట్స్ విక్రయించినట్లు తెలుస్తుందన్నారు. సమాచారం తెలుసుకున్న ఎల్బీనగర్ జోన్ డీసీపీ, అడిషనల్ డీసీపీ, వనస్థలిపురం ఏసీపీ ఘటనా స్థలానికి చేరుకుని సుమారు 70మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి. సాయిప్రకాశ్, సెక్షన్ ఆఫీసర్ విద్యాసాగర్, నవీన్ రెడ్డి, కృష్ణవేణి, సుజాత, ఉమాదేవి పాల్గొన్నారు.

హక్కులు, విధులను తెలియజేసేదే

గణతంత్ర దినోత్సవం



నవతెలంగాణ -నాగోల్
నాగోలు డివిజన్ పరిధిలోని బండ్లగూడలో ఉన్న జి.యస్.ఐ శిక్షణా సంస్థ ప్రధాన కార్యాలయంలో 17 దేశాలకు చెందిన 19 మంది అంతర్జాతీయ ట్రైనీల సమక్షంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నట్లు భారతీయ భూ వైజ్ఞానిక సర్వే శిక్షణ సంస్థ ప్రజా సంబంధాల అధికారి మల్లేష్ గంజి తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ జనరల్, హెడ్ డాక్టర్. ఎస్. రవి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణా సంస్థ అధ్యాపకులు, అధికారులు, ఉద్యోగులు, ట్రైనీలు, 17 దేశాలకు (బెలారస్, ఇథియోపియా, ఈక్వెడార్, ఫిజీ, ఘనా, ఇరాన్, కజకిస్తాన్, నమీబియా, నైజీరియా, పాలస్తీనా, సియెర్రా లియోన్, దక్షిణ సూడాన్, శ్రీలంక, తజికిస్తాన్, టాంజానియా, ఉగాండా మరియు జాంబియా) చెందిన 19 మంది అంతర్జాతీయ ట్రైనీలు పాల్గొన్నారు.





నవతెలంగాణ- నాగోల్
నాగోలు పోలీస్ స్టేషన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగోల్ ఎస్హెచ్‌ఓ ఏ సూర్య నాయక్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ ంలో ఎస్సై బి రమేష్, ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



నవతెలంగాణ-ఎల్బీనగర్
వనస్థలిపురం లేబర్ అడ్డా కమిటీ ఆధ్వ ర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెం డాను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కిసరి నర్సిరెడ్డి, సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య, అడ్డా అధ్యక్షులు అంజయ్య, అడ్డా సహాయ కార్యదర్శి బి. కాశయ్య, సుమన్, భార తమ్మ, జయమ్మ, లక్ష్మి, ఋషి పాల్గొన్నారు.





నవతెలంగాణ-హయత్‌నగర్
76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ కోర్ట్ ఆవరణలో ఇంచార్జి 14వ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, జూనియర్ సివిల్ జడ్జి శ్రేద్దా సెహెగల్, 9వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ప్రతీక్ సీహెగ్‌లు జాతీయ జెండా ఎగురవేశారు. అదేవిధంగా మన్సూరాబాద్ వీకర్ సెక్షన్ కాలనీలో జాతీయ జెండాను ఎల్బీనగర్ జోన్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, కాలనీ అధ్యక్షుడు కసాని అశోక్ యాదవ్‌లు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భిక్షపతి గౌడ్, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - చంపాపేట్
మలక్‌పేట్ నియోజకవర్గంలోని మహబూబ్ మెన్షన్ మార్కెట్‌లో సీఐటీయూ ఆటో స్టాండ్ వద్ద రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు ఏం. బాలు నాయక్, సీఐటీయూ ఆటో స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి సలీం, మాధవ్, వెంకటేష్, రవి పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఎల్బీనగర్
వనస్థలిపురం రైతు బజార్ దగ్గర చిల్లర వ్యాపారస్తుల, తోపుడుబండ్ల కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ జెం డాను ఎగురవేశారు. సీఐటీయూ సీని యర్ నాయకులు బ్రహ్మాచారి బిజిఎం రెడ్డి, భగవంతు రెడ్డి, ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య, నగేష్, రుషి శ్రీను, అధ్యక్షులు భారతమ్మ వెంకటయ్య రమేష్, జయమ్మ భార తమ్మ, అద్దాల, లక్ష్మి, వరలక్ష్మి, వెంకటమ్మ, భారతి పాల్గొన్నారు.



నవతెలంగాణ - చంపాపేట్
ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ నాగరాజు..పోలీస్ సిబ్బందిలతో కలిసి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.



నవతెలంగాణ- బడంగ్‌పేట్
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడ పరిధిలో ఉన్న బోయపల్లి ఎంక్లేవ్ పార్క్ స్థలంలో జాతీయ జెండాను 4వ డివిజన్ కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకటరెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-సిటీబ్యూరో
76వ రిపబ్లిక్ డే సందర్భంగా ఎల్బీనగర్ జోన్‌లోని పలు డంపింగ్ యార్డ్‌లలో తెలంగాణ స్వచ్ఛ ఆటో టిప్పర్ మరియు కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కలమడుగు రాజేందర్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కాట్రావత్ గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల అర్జున్, యూనియన్ నాయకులు గుండ్లకొండ బాలు, రాజు నాయక్, ప్రభాకర్, జగపతి నాయక్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తుర్కయంజాల్
భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తుర్కయంజాల రైతు సేవ సహకార సంఘం, తొర్రూరు బ్రాంచ్ నందు సంఘ డైరెక్టర్ వొంగేటి లక్ష్మారెడ్డి (రంగారెడ్డి జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు) జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మెన్ కొత్త రామ్ రెడ్డి, సంఘ డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, కూతాడి నర్సింగ్ రావు, శీలం లక్ష్మమ్మ , కొండ్రు స్వప్న శ్రీనివాస్, చాపల యాదగిరి, సామ సత్యనారాయణ రెడ్డి, సంఘ సిబ్బంది మహేందర్ రెడ్డి, వినోద్ కుమార్, నల్లబోలు అనిల్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ - హస్తినాపురం
76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో, వార్డ్ కార్యాలయం వద్ద కార్పొరేటర్ సుజాత నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈలు కేదారేశ్వరి, మల్లికార్జున గౌడ్, జీహెచ్‌ఎంసీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మమత, రేణుక, విష్ణు, శ్రీనివాస్, వివిధ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, కాలనీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- బడంగ్ పేట్
మహేశ్వరం నియోజక వర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరామ్ కాలనీలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా భవిష్య ఉన్నత పాఠశాలలో మూడు వందల మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థులు తిరంగా ర్యాలీ నిర్వహించారు.

నవతెలంగాణ- అబ్దుల్లాపూర్‌మెట్
గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్‌లో హమాలి వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ అధ్యక్షతన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాది రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర నర్సింగ్ నాయక్, ఫ్రూట్ మార్కెట్ యూనియన్ అధ్యక్షులు ఎండి షరీఫ్, ప్రధాన కార్యదర్శి చిన్న గౌడ్, కోశాధికారి మేతరి పోచయ్య, హిందుస్థాన్ షరీఫ్, దేవేందర్, అలీమ్ భాయ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-మీర్‌పేట్
మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కమిషనర్ రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్, మాజీ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్స్, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.





నవతెలంగాణ - దిల్ సుఖ్‌నగర్
ఆర్కేపురం డివిజన్ చిత్రాలేవుట్ కాలనీలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అధ్వర్యంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఆయచితం శ్రీధర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, బీఆర్ఎస్ నేతలు, ఉద్యమ కారులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, మారోజు రామాచారి, కొండ్రు శ్రీనివాస్, నాయకులు సిద్దగొని వెంకటేష్ గౌడ్, ముచ్చింతల జగన్ తదితరులు పాల్గొన్నారు.
ఓల్డ్ మలక్ పేటలో హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ షకీల్ అధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చేకొలేకర్ శ్రీనివాస్, హైదరాబాద్ డీసీపీ అధ్యక్షుడు సమీర్ హుల్లా, డివిజన్ కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు.





నవతెలంగాణ - మీర్ పేట్
76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్‌లో అంబేద్కర్ కార్యాలయం ఎదుట కార్పొరేటర్ తీగల మాదవి సాయినాథ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ సంఘం కార్యాలయానికి 25కుర్చీలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి చారి, రాజలింగం, బిసిడబ్ల్యూ నాయకులు నర్సింహా, ఎస్ఎఫ్ఐ నాయకులు అరవింద్, నరేష్, మనోజ్, జీవన్, రంజిత్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - హస్తినాపురం
హస్తినాపురం డివిజన్ పరిధిలోని సాగర్ రింగ్ రోడ్ సమీపంలో ఉన్న అక్షర జూనియర్ కళాశాలలో 76వ గణతంత్రదినోత్సవ సందర్భంగా చైర్మెన్, ప్రిన్సిపాల్ సి.లవకుమార్ రావులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ ఎస్. నరేష్ రెడ్డి, కరస్పాండెంట్ పి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ బి.నర్సింహ, డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ బి.శ్రీశైలం, అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-మలక్‌పేట్
నియోజకవర్గ పరిధిలోని వెతికి మజీద్ లేని డివిజన్, అక్బర్ బాగ్, ఎల్ సి హెచ్ కాలనీ, ప్లే గ్రౌండ్, ఓల్డ్ మలక్పేట్ తదితర చోట్ల గణతంత్ర దినోత్సవం సందర్భంగాఎమ్మెల్యే బలాల జాతీయ జెండాను ఎగురవేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com

విద్యుత్ సరఫరాలో అంతరాయం

• ఏఈ సాంబశివ రావు



నవతెలంగాణ - జవహర్ నగర్

వచ్చే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మరమ్మతుల దృష్ట్యా 33/11 కేవీ బాలాజీ నగర్ సబ్-స్టేషన్ నుంచి వెలువడే 11 కేవీ శివాజీ నగర్ ఫీడర్‌లో ఏబీ స్విచ్ ఏర్పాటు చేస్తున్నందున సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని బాలాజీ నగర్ ఏఈ సాంబశివరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంతోష్ నగర్, సుక్కమ్మ కాలనీ, విఘ్నేశ్వర కాలనీ, శివాజీ నగర్, సుభద్రమ్మ కాలనీ, భద్రయ్య వెంచర్, శ్రీరామ్ నగర్‌లలో మూడు గంటలు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మేడ్చల్ పెద్ద చెరువు అభివృద్ధికి రూ.4.50 కోట్లు కేటాయింపు

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పెద్ద చెరువు అభివృద్ధికి రూ.4కోట్ల 50లక్షలు నిధులను మున్సి పల్ బడ్జెట్‌లో ప్రవేశపెట్టనున్నట్లు 6వ వార్డు కౌన్సిలర్ రామన్నగారి మణికం ఠ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జరగనున్న మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో రూ.4కోట్ల 50లక్షల నిధులను కేటాయించ నున్నట్లు తెలిపారు. పెద్ద చెరువులో డ్రయినేజీ నీరు కలవకుండా డ్రయినేజీ డైవర్షన్ చేయడానికి నిధులను వెచ్చించనున్నారని పేర్కొన్నారు. మేడ్చల్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల భూగర్భ జలాల సమృద్ధిగా ఉండేం దుకు తోడ్పడుతున్న పెద్ద చెరువులోకి కింది బస్తీతో పాటు పాత ఊరికి చెందిన వందలాది ఇండ్ల మురికి నీరు కలుస్తుందని తెలిపారు. మురికి నీరు పెద్ద చెరువులో కల్వకుండ చూడాలని ప్రజల డిమాండ్ మేరకు మురికి కాలువల డైవర్షన్, పెద్ద చెరువు పైన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు టాయింపునకు సహకరించిన కాంగ్రెస్ మేడ్చల్ నియోజక వర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధిలో జిల్లా ముందంజ

• మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ • ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
• పోలీసుల గౌరవ వందనం, అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అన్ని రంగాల్లో అభివద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉందనీ, మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం, సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శామిర్‌పేటలోని కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మాట్లాడారు. ఏడాది కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివద్ధి, సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. జిల్లాను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్ళి అభివద్ధిలో ముందుంచేందుకు కషి చేయాలని అధికారులను కోరారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కలెక్టర్ గౌతమ్ ప్రశంసాపత్రాలను అందచేశారు. విద్యార్థులు చేసిన సాంస్కతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లా కలెక్టరేట్ ఏవో రామ్మోహన్‌రావు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలను అందజేస్తాం



మేయర్ శాంతి, పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్

నవతెలంగాణ - జవహర్ నగర్

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేస్తామని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఆదివారం శామీర్‌పేట్ మండలంలోని పొన్నాల గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, వేణుగోపాల్ గౌడ్‌తో కలిసి లబ్ధిదారులకు నియమక పత్రకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతల ప్రేమల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్, నాయకులు నాయకపు భాస్కర్, సాయికుమార్, మహిళా నాయకురాలు రజిత గోపాల్, జోగి సునీత, అనంతలక్ష్మి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ - మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు మామిం డ్ల రాహుల్ యాదవ్ ఆధ్వర్యంలో వారి తండ్రి మామిండ్ల చంద్రయ్య జ్ఞపకార్థంగా రావల్‌కోల్ ప్రీమియర్ లీగ్ పేరుతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. కాగా విజేతలుగా నిలిచిన వెంకట్ వారియర్స్ టీమ్‌కు రూ.20 వేలు, రన్నర్‌గా నిలిచిన సాయి హంటర్స్ టీమ్‌కు రూ.10వేలు చొప్పున కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్యతిథిగా హాజరై అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజ యాదవ్, ప్రశుల్ యాదవ్, అయాన్ చంద్రయాదవ్, మయూక్ యాదవ్, బీజేవైఎం నేషనల్ ట్రెజరర్ పీఎం సాయిప్రసాద్, టీపీసీసీ కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగమణి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు రమణారెడ్డి, ఆర్.మల్లారెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి, మాజీ సర్పంచ్ సురేందర్, నాయకులు మల్లారెడ్డి, మాధవ రెడ్డి, రాముగౌడ్, శ్రీనివాస్, రాజయ్య, గోపి యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగకు 'పద్మశ్రీ' పట్ల హర్షం



నవతెలంగాణ-బోడుప్పల్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడంతో బీఆర్ఎస్ నాయకులు ఉప్పరి విజయ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం విజయ్ మాట్లాడుతూ..30 ఏండ్లుగా తన జాతికి జరుగుతున్న నష్టంపై అలుపెరుగని పోరాటాలు చేశారన్నారు. మాదిగల కోసమే కాకుండా సమాజంలో అన్యాయానికి గురైన ప్రతి వర్గం తరుపున పోరాటం సాగించారని తెలిపారు. హృద్రోగ చిన్నారుల పక్షాన పోరాడి ఆరోగ్య శ్రీ పథకానికి అంకురార్పణ చేశారని తెలిపారు. దివ్యాంగులు, వృద్ధులు, వితంతువుల సమస్యపై పోరాడి విజయం సాధించారని అన్నారు. కుల వివక్షతలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు సాగించి సామాజిక ఉద్యమాల పితామహుడిగా పేరొందిన మంద కృష్ణకు పద్మశ్రీ పురస్కారం రావడం సంతోషంగా ఉందన్నారు.

బ్రాడ్వే కాలనీ అధ్యక్షులుగా మలయ్య



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని బ్రాడ్వే కాలనీ అధ్యక్షుడిగా మల్లయ్య ఎన్నికయ్యారు. ఆదివారం కాలనీ సమావేశాన్ని కాలనీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మలయ్య, ప్రధాన కార్యదర్శిగా శాంతన్ గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సంయుక్త కార్యదర్శిగా శ్రీరాములు గౌడ్, ఉపాధ్యక్షులు కమలేష్ సింగ్, కోశాధికారిగా శ్రీనివాస్ రాజులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మహేష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ పార్కులో సౌత్ కమలానగర్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కాప్రా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య సమస్యలపై లయన్స్ క్లబ్ చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు. క్యాంపులో కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ డాక్టర్ అనిల్ కళ్ళ పరీక్షలు ,ట్రస్ట్ డాక్టర్లు జనరల్ పరీక్షలు దంత పరీక్షలు చేశారు. ఏఎస్ రావు నగర్ డాక్టర్ కేర్ హెూమియో హాస్పిటల్ డాక్టర్లు పరీక్షలు చేసి ఉచితంగా మందులిచ్చారు .105 మంది పాల్గొని అన్ని పరీక్షలు చేయించుకున్నారు. 9 మందికి కాటరాక్ట్ ఆపరేషన్లు చేయిస్తున్నారు . కాంపులో ట్రస్ట్ నాయకులు జీవిరావు ,దేవిరెడ్డి ,ఉమామహేశ్వరరావు ,సునీల్ , తోపాటు కాలనీ ప్రెసిడెంట్ కే యాదగిరి , సెక్రటరీ వెంకటహరి ,కార్తీక పాల్గొన్నారు. కాప్రా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి ట్రస్ట్ సభ్యులను అభినందించారు.

జేఎన్‌జే సొసైటీ ఆధ్వర్యంలో పేట్ బషీరాబాద్ స్థలంలో సొసైటీకి కేటాయించిన స్థలంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కమిటీ నేతలు. హాజరైన సభ్యులు.
నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్ర ఆదాయాన్ని బట్టి సంక్షేమ పథకాలు అమలు చేస్తాం



ప్రభుత్వ సలహాదారుడు కే. కేశవరావు

నవతెలంగాణ-ఘట్కేసర్

రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని బట్టి సంక్షేమ పథకాలను పూర్తి చేయనున్నట్లు ప్రభుత్వ సలహాదారుడు కే. కేశవరావు తెలిపారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఘణపురంలో ఆదివారం నాలుగు గ్యారంటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅధితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదాయం సరిపోకపోతే సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తారని, రాష్ట్రానికి వచ్చే ఆదాయం బట్టే సంక్షేమ పథకాలను కాలానుగణంగా పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తుందన్నారు. ప్రజలు సమన్వయం పాటించాలని కోరారు. ఆరు గ్యారంటీలపై ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని వాటిని నమ్మొద్దని సూచించారు. కలెక్టర్ గౌతం మాట్లాడుతూ.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కాగా ఘణపూర్‌లో రైతు భరోసా 117 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 17మంది, ఇందిరమ్మ ఇండ్లు 117, రేషన్‌కార్డులు 176 మందికి మొత్తం 427 మందికి ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజాపాలన ప్రత్యేకాధికారి శశాంక, జిల్లా అధికారులు చంద్రకళ. సుగుణబాయి, సాంబశివరావు, ప్రశాంత్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేషాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీరెడ్డి. ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మమత, బీ-బ్లాక్ అధ్యక్షుడు వేమ ల మహేష్ గౌడ్, మామిండ్ల ముత్యాల్ యాదవ్, బొక్క సంజీవరెడ్డి, హౌజింగ్ ఈఈ రమణమూర్తి, తదితరులు ఉన్నారు.

పొన్నాలలో 4ప్లాగ్ షిప్ పథకాలు ప్రారంభించిన కేకే



శామీర్‌పేట

శామీర్ పేట మండలం పొన్నాల గ్రామంలో ప్రభుత్వం అందించే ఫ్లాగ్ షిప్ పథకాలను లబ్దిదారులకు అందించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ గ్రామంలో అర్హులను మీరే గుర్తించాలని, అర్హులకు మాత్రమేపథకాలు అందేలా చూడాలన్నారు. అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 4 ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ ఇవ్వడం ప్రారంభమైందన్నారు. మూడు చింతలపల్లి మండలంలోని కేశవరంలో 4ఫ్లాగ్ షిప్స్ స్కీమ్స్ ప్రారంభించి లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, తహశీల్దార్లు యాదగిరి రెడ్డి, వెంకట నర్సింహా రెడ్డి , ఎంపిడిఓలు వత్సలా దేవి, మమతా భాయి,శ్రీనివాస్ రెడ్డి, రమేష్, ఉన్నారు.

పదవి లేకున్నా ప్రజా సేవలోనే ఉంటా



కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్
కాలనీవాసుల సహకారంతో 500 మందికి అన్నదానం
కార్పొరేటర్‌కు ఘనంగా సత్కారం

నవతెలంగాణ-జవహర్ నగర్

పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా సేవలో ఉంటానని జవహర్ నగర్ 22వ డివిజన్ కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్ అన్నారు. నేటితో జవహర్ నగర్ పాలకవర్గం పదవీ కాలం ముగిసింది. ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి ఐదేండ్లుగా ఎలాంటి అవినీతి లేకుండా అభివృద్ధే లక్ష్యంగా సేవలందించిన లావణ్య సతీష్ గౌడ్ దంపతులను ఆదివారం 22వ డివిజన్ నాయకులు నవరస గార్డెన్‌లో సన్మాన సభ ఏర్పాటు చేసి సత్కరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలు చూపించిన అభిమానం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. పదవి లేకున్నా ప్రజల సమస్యల పరిష్కారం కృషి చేస్తానన్నారు. అనంతరం కాలనీవాసుల సహకారంతో ఖాజా ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, నాయకులు ఖాజా, కాయిత రాజు యాదవ్, ఆంజనేయులు, నాయకపు భాస్కర్, కన్నెబోయిన రాజు, మిట్టు, సాయి కృష్ణ, స్థానిక నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



డాక్టర్ సృజనకు గంగి మల్లేష్ జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-కీసర

తెలంగాణ ఐకాన్, మిసెస్ ఇండియా మలబార్ గోల్డ్ కిరిటాన్ని సాధించిన డాక్టర్ సృజన పుట్టినరోజు సందర్భంగా రాంపల్లి దాయరా మాజీ సర్పంచ్ గంగి మల్లేష్, అవని రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ అధినేత పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉన్నత విద్యలు అభ్యసించి 2020లో మిస్సెస్ తెలంగాణ ఐకాన్‌గా గెలిచిన సృజన, 2021లో మిసెస్ ఇండియా మలబార్ గోల్డ్ కిరిటాన్ని సొంతం చేసుకుని మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు. రోబో టచ్ మోడల్, కమల్ కన్స్ట్రక్షన్స్ అంబాసిడర్, అవని రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్, ఎంఎం ఇండస్ట్రీస్, జి ఎస్ కె ఇన్ఫ్రా డెవలపర్స్ వంటి పేరున్న సంస్థల బ్రాండ్ అంబాసిడర్‌గా గుర్తింపు పొందారని అన్నారు. సమాజ సేవలో ముందున సృజన ప్రజల హృదయాల్లో స్థానం ఏర్పరచుకున్నారని కొనియాడారు. అవని రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ ఎంఎం ఇండస్ట్రీస్ జి ఎస్ కె ఇన్ఫ్రా డెవలపర్స్ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుట్టిన రోజున పేద పిల్లలకు దుప్పట్లు ఇవ్వడం సంతోషం అన్నారు.



హైదరాబాద్ వైద్య, ఆరోగ్యశాఖకు ప్రసంశలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

విధి నిర్వహణలో భాగంగా హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖకు ప్రసంశలు దక్కాయి. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా డీఎంఅండ్‌హెచ్ డాక్టర్ జె.వెంకటి ఉత్తమ జిల్లా అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అలాగే గోల్కొండ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ మురళీధర్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ డి.ఎం.సుబాన్, డాక్టర్ రాజ్యలక్ష్మి, డెమో రాములు, పీహెచ్ఎన్ (ఎన్‌టీ) డి.ఆర్.ఉమ, ఎంపీహెచ్ఎస్ (ఎఫ్) ఆర్.సుగుణ, స్టాఫ్ నర్సు మౌనికా ప్రియదర్శిని, జూనియర్ అసిస్టెంట్ కె.మౌనిక, డీఈఓ బి.శరత్‌బాబు, ఎంపీహెచ్‌ఏ (ఎఫ్) వాణి, ఆశాలు కవిత, శైలజ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రంలో పని చేస్తూ ఉద్యోగ బాధ్యతల పట్ల ఎంతో క్రమశిక్షణతో ఉత్తమ సేవలందించిన సీనియర్ ల్యాబ్ అటెండెంట్ మహ్మద్ మహబూబ్ అలీ, అక్బరీబేగంలకు ఉత్తమ సేవా పురస్కారం అవార్డు లభించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరికి డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకట్ ప్రసంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వీరిద్దరినీ రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ రాజేశం, సిబ్బంది అభినందించారు.

టీజీఎంఈయూ క్యాలండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, ఎస్‌టీడీసీ-డీటీసీఓ బ్రాంచ్ ఆధ్వర్యంలో ముద్రించిన టేబుల్-వాల్ క్యాలండర్‌ను రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఎ.రాజేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షులు రవికుమార్ సంతోజు క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ రాజేశం, ఎపిడమాలజిస్ట్ డాక్టర్ రాజేశ్వరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కోశాధికారి మహబూబ్ అలీ, యాసీన్, ఖాదర్, అనురాధ, రాణీబాయ్‌తో పాటు రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను సద్వినియోగం చేసుకోవాలి



- రాష్ట్ర క్షయ నియంత్రణ విభాగం జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రం సంచాలకులు డాక్టర్ ఎ.రాజేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

భారత రాజ్యాంగం మనకిచ్చిన హక్కులను సక్రమంగా వినియోగించుకుంటూ భాధ్యతగా దేశ ఖ్యాతిని ఇనుమడింపజేసేలా నడుచుకోవాలని రాష్ట్ర క్షయ నియంత్రణ విభాగం జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రం సంచాలకులు డాక్టర్ ఎ.రాజేశం అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం రాజేశం మాట్లాడారు. భారత రాజ్యాంగం జాతీయ సమైక్యత, సమగ్రతను సంరక్షిస్తూ సౌభ్రాతత్వాన్ని పెంపొందిస్తుందన్నారు. 2025వ సంవత్సరానికి అత్యంత ప్రాధాన్యత ఉందనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు క్షయ నిర్మూలన లక్ష్యాన్ని ఈ ఏడాదిలోనే అధిగమించి క్షయ రహిత భారత్‌ను నిర్మించేందుకు నడుం బిగించాల్సి ఉందని స్పష్టం చేశారు. ఎపిడమాలజిస్ట్ డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ క్షయ భాదితులకు పౌష్టికాహారం అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.

మేడ్చల్ మున్సిపాలిటీలో జాతీయ జెండాకు అవమానం



నవతెలంగాణ- మేడ్చల్

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్న సందర్భంలో మేడ్చల్ మున్సిపల్ జాతీయ జెండాకు అవమానం జరిగింది.ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని వివేకనందా విగ్రహం సమీపంలో మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేశారు.వెంటనే గుర్తించిన సదరు నాయకులు సరిచేసి తిరిగి ఎగురవేశారు.ఇదంత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి సమక్షంలోనే జరగడం గమనర్హం.

9

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్

సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com

సేయింట్ పీటర్స్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ మేడ్చల్

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మైసమ్మ గూడ లోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా కళాశాల సెక్రటరీ టీవీ రెడ్డి జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి(ఏగరవేసి)

లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పద్మానగర్‌లోని లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ రఘు జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పాఠశాల విద్యార్థుల కి మిఠాయి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు చేసిన సంస్కృతిక, నృత్య కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

దోమల బెడద జనం బేజార్

- కంటి మీద కునుకు కరువయిందంటున్న స్థానికులు
- దోమల నివారణలో జీ హెచ్‌ఎంసీ విఫలం సురభి రవీందర్ రావు
- దోమల నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేపడుతున్నిప్పటికి వాటికి డోస్ సరిపోవడం లేదు
- గుర్రపు డెక్క పూర్తిగా తొలగించడం ఒకటే మార్గం
- దోమల లార్వా నిర్మూలనకు మెడికేశన్ మార్పు చేస్తాం సీనియర్ ఎంటమాలజిస్ట్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రతి రోజూ సాయంత్రం మొదలు రాత్రి మొత్తం, దోమలతో సహజీవనం చేస్తూ.. కంటి మీద కునుకు లేకుండా నిద్రకు దూరమై అనారోగ్యాల పాలవుతున్నామని కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలని డివిజన్ ప్రజలు మొర పెట్టుకుంటున్నారు. దోమల బాధ భరించలేక ఎల్లమ్మ చెరువు పరిసరాలలోని, తొమ్మిది కాలనీల అసోసియేషన్ సభ్యులు, ప్రజలు రోడ్డెక్కి నిరసన తెలిపే స్థాయిలో దోమలు విజృంభిస్తున్నాయి. ఎంటమాలజీ సిబ్బంది క్రమంగా గుర్రపుడేక్క తొలగించినప్పటికి.. ఎక్కడిదక్కడే ఉండటం ఆశర్యం కలిగిస్తుందని ప్రజలు వాపోతున్నారు. డివిజన్ వ్యాప్తంగా ప్రతి ఇంట్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుందని డివిజన్ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఇండ్లకు దోమ కాటు నుంచి రక్షణ పొందడానికి, తమ ఇండ్లలోని డోర్స్ అండ్ విండోస్‌కీ మస్కిటోమేష్‌లు ఏర్పాటు చేసుకున్నప్పటికీ దోమల బెడద తప్పడం లేదన్నారు. అలాగే వాటి నివారణకు ఆలౌట్, మస్కిటో అగరవత్తులు వంటివి ఎన్ని రకాలు ఉపయోగించినా లాభం లేదని అసహనం వ్యక్తం చేశారు. తెల్లవార్లూ దోమలతో సహజీవనం చేస్తూ.. జాగారం చేయవలసిన దుస్థితి నెలకొనడంతో, అనారోగ్యాల పాలవుతున్నామని డివిజన్ ప్రజలు తమ బాధలు నవతెలంగాణ ప్రతినిధితో పంచుకున్నారు.

దోమల నిర్మూలనలో మలేరియా విభాగం విఫలం..



కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలని డివిజన్‌లో, దోమలు విజృంభిస్తున్నారు. ప్రజలకు ప్రశాంతతను దూరం చేయడమే కాకుండా.. ప్రజలను అనారోగ్యాలకు గురి చేస్తూ, ఆస్పత్రుల పాలు జేసి, ఆర్థికంగా నష్టం చేకూర్చడం జరుగుతుంది. ఇక్కడి ప్రజలు ఉద్యోగాలు, కూలీలు, చేసుకుని జీవించే వారు. వారు అనారోగ్యాలకు గురవడంతో రోజువారీ పనుల్లోకి వెళ్లకపోవడం వల్ల, వారి జీతాల్లో కోతలు ఉండటంతో అప్పుల పాలు కావాల్సిన దుస్థితి ఏర్పడింది. కాబట్టి జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ, మలేరియా విభాగం అధికారులు యుద్ధప్రాతిపదికన దోమల నిర్మూల నకు చర్యలు చేపట్టి వాటి నుంచి విముక్తి కలిగించాలి.

-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు

కూకట్‌పల్లి జోనల్ ఇన్‌చార్జి సీనియర్ ఏంటమాలజీస్ట్, డీసీ. ఉదయకుమార్‌ను వివరణ కోరగా..

దోమల నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహిస్తామని, ఐతే ఈ దోమలకు ఫాగింగ్ చేయడంవల్ల వాటి మీద ప్రభావం చూపడంలేదని, అందుకే దోమల వ్యాప్తి పెరిగిపోతుందన్నారు. రెగ్యులర్‌గా ఫాగింగ్ నిర్వహించడంతో దోమలపై మందు ప్రభావం ఉండటంలేదు. అయితే కాలనీ పరిసరాలలో మొత్తం ఆరు చెరువులు ఉండటం, అందులో గుర్రపు డెక్క, మురుగు నీరు కలిసిపోవడం వల్ల దోమల లార్వా పెరిగిపోయి... వాటి వ్యాప్తి పెరుగుతుందని.. చెరువులో గుర్రపు డేక్క పూర్తిగా తొలగిస్తే దోమల నివారణ సాధ్యమవుతుంది. కాబట్టి త్వరలోనే పూర్తిగా చర్యలు తీసుకుంటామని జోనల్ ఇన్‌చార్జి సీనియర్ ఏంటమాల లజిస్ట్, డీసీ.ఉదయ్ కుమార్ తెలిపారు.



టీవీఆర్ విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్... టీవీఆర్ సత్యవాణి విద్యానికేతన్ ఎస్ ఆర్ నాయక్ నగర్, టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ నందు ఘనంగా నిర్వహించారు.

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. విచ్చేసిన ముఖ్య అతిథులను టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి దీప్తి రెడ్డి స్వాగతం పలికారు .టీవీఆర్ మోడల్ హై స్కూల్ కి " మారుతీ ప్రేమ్ సాగర్ "ఎస్ ఆర్ నాయక్ నగర్ సత్యవాణి విద్యా నికేతన్ స్కూల్‌కి " ఎస్ఐ సత్యనారాయణ" ముఖ్యఅతులుగా పాల్గొని జెండా ఎగరవేశారు. విద్యార్థిని విద్యార్థులు దేశభక్తితో స్వతంత్ర సమరయోధులను తలపిస్తూ సంస్కృతిక నృత్య ప్రదర్శనలు, హిమాలయ పర్వతాలను తలపించే పిరమిడ్స్ చేస్తూ.. వాటిపై జెండాను నిలిపి దేశభక్తిని చాటారు. ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ... ప్రతి పౌరుడు రాజ్యాంగబద్ధంగా నడుస్తూ మానవ హక్కులను సక్రమ పద్ధతిలో ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

రిపబ్లిక్ డే రోజున మారుతి సాగర్" గారి చేతుల మీదుగా " చిల్డ్రన్స్ ప్లే పార్క్ " ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ " ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థుల కొరకు ఆట వస్తువులతో, రబ్బర్ మ్యాట్ వేసి సుమారు రూ.9 లక్షలు వెచ్చించి ఒక పార్కును ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని, చదువులలో రాణించేందుకు టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి కోటి రెడ్డి విచ్చేసిన తల్లిదండ్రులకు , విద్యార్థిని , విద్యార్థులకు గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధ్యాపక బృందానికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

దీక్ష పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సంబరాలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారంలోని దీక్ష పాఠశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా పాఠశాల చైర్మెన్ పి శివయ్య మువ్వన్నెల జెండాను ఎగరవేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వాతంత్ర్య కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస , శాంతి సంఘీభావం సార్వత్రిక సబ్ సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తితో కూడిన విన్యాసాలు , సంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ ఆటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించినట్లు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వీరేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జగదాదిత్య, చందన, గ్యాస్ ప్రిన్సిపల్ వీరేశం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత లోడింగ్ అన్ లోడింగ్, హమాలీ యూనియన్ అడ్డా దగ్గర, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్, టీఎస్ ఐఐసీ జీడిమెట్ల కమిషనర్ నజీర్ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో, సెంట్రింగ్ కార్మికుల అడ్డాలో, ఈఎస్ఐ చౌరస్తా ఆటో స్టాండ్ దగ్గర, షాపూర్ నగర్ మార్కెట్ ఆటో స్టాండ్, దేవేందర్ నగర్ ఆటో స్టాండ్, జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో డీసీఎం టాటా ఏసీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. రైతు బజార్ స్ట్రీట్ వెండర్స్ దగ్గర, సీఐటీయూ షాపూర్ నగర్ ఆఫీస్ దగ్గర, సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు కీలు కాని లక్ష్మణ్, ఈ దేవదానం, కోశాధికారి కే శీను, సీఐటీయూ మండల నాయకులు పసుల అంజయ్య, జి వెంకన్న పాల్గొని జాతీయ జండా ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్ష, కార్యదర్శులు కీలకాని లక్ష్మణ్, దేవదానం మాట్లాడుతూ.. కార్మికులందరూ ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. ఆ రోజుల్లో బ్రిటిష్ తెల్లదొరల నుండి దేశాన్ని రక్షించిన దాంట్లో మొదటి పాత్ర కార్మికులదే అన్నారు. కార్మికులతో పాటు అనేకమంది మేధావులు, కర్షకులు, విద్యార్థులు, అనేకమంది పోరాటాల అనంతరం దేశానికి స్వతంత్రం రావడం జరిగింది. స్వతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు గడుస్తున్నా దేశంలో పేదరికం విద్య, ఉపాధి దొరకకా, దేశ ప్రజలందరూ ఇబ్బందులకు గురవతున్నారని అన్నారు. కాబట్టి శ్రమికులందరూ ఐక్యంగా ఉండి మన హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

క్యాట్ లెవల్ పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్పల్లి పరిధిలోని, వివేకానందనగర్ శ్రీ చైతన్య స్కూలు విద్యార్థులు అన్నింటా అగ్రగామిగా నిలుస్తున్నారని ప్రిన్సిపాల్ నీలిమ అన్నారు. 2024-25 సంవత్సరానికి గాను నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (క్యాట్) లెవల్ ఫలితాల్లో తమ స్కూల్ నుంచి136 మంది విద్యార్థులు సత్తా చాటారని తెలిపారు. ఇలాంటి క్యాట్ టెస్ట్‌లో విద్యార్థులు పాల్గొంటే విద్యార్థిల్లోని ప్రతిభ వెలికితీయడానికి ఆస్కారం ఉంటుందని, వారిలోని ఆత్మస్థైర్యం పెంపొందించబడుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మూడు విభాగాలుగా, వారికి మూడు వేల రూపాయలు, రెండు వేల రూపాయలు, వెయ్యి రూపాయల నగదు పురస్కారంతో పాటు, మెరిట్ సర్టిఫికేట్లు, మెడల్స్ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యా సంస్థలు వివేకానంద నగర్ రెసిడెన్షియల్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ నీలిమ, ఏజీఎం. శివరామకృష్ణ, ఆర్ల పద్మజ, శ్రీనివాస్ రెడ్డి, జోనల్ కో ఆరిడోనేటర్ మురళీకృష్ణ, ఇన్‌చార్జి శాంతిబాబులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

సెయింట్ ఆంథోని పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..



నవతెలంగాణ-దుండిగల్ కొంపల్లి

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని.. ఆదివారం కొంపల్లి, సుచిత్రలలోని సెయింట్ ఆంథోని పాఠశాలలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎస్.పి సుందర రాజు జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు చేసినట్టు సంస్కృతిక, నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ పి సరిత, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులుపాల్గొన్నారు.

కలికోట ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్ పల్లి నియోజికవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కలికోట శంకర్ అధ్వర్యంలో.. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మూసా పేట్ శ్రీహరి నగర్‌లో కలికోట శంకర్, ముఖ్యఅతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం పాల్గొని జాతీయ జెండాన్ని ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బి బ్లాక్ అధ్యక్షుడు వేణు, సాధు ప్రతాప్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజపుత్ శ్రవణ్, చన్ను, వినయ్, పెంటయ్య, మహేష్, హుస్సేన్, బాలరాజ్, సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభివృద్ధి పనులపై హర్షం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎమ్మెల్యే కృష్ణారావు చేస్తున్న అభివృద్ధి పనులపై యువత హర్షం వ్యక్తం చేశారు. కూక లిహౌసింగ్ బోర్డు 1 , 2 ఫేజ్ వాసుల కోసం, ఆహ్లాదకరమైన గ్రీనరీ పార్క్ ఆట స్థలాలు అందుబాటులోకి తీసుకువచ్చిన ఏమ్మెల్యేకి, 1 ,2 వ ఫేజ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జాన్ మోజెస్ ఆధ్వర్యంలో.. స్థానిక యూత్ సభ్యులు, ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కేపీహెచ్‌బీ కాలనీలోనే 1, 2 ఫేజ్ అతిపెద్ద వెంచర్లని, వాటికి అందమైన పార్క్ ఆట స్థలాలను అభివృద్ధి చేసిన ఘనత ఏమ్మెల్యేకే దక్కుతుందన్నారు. హౌసింగ్ బోర్డు అధికారులు గ్రీన్ బెల్ట్ కింద చూపిన సుమారు రెండున్నర ఎకరాల స్థలాన్ని, తరువాత కాలంలో విక్రయించేందుకు యత్నించగా.. స్థానికంగా ఉన్న సంక్షేమ సంఘం పెద్దలు, సీనియర్ సిటిజన్స్, అసోసియేషన్ ప్రతినిధులు, కోర్టును ఆశ్రయించి భూములను అమ్మకుండా అడ్డుకున్నారని వారికి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే 2018లో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోనే, పార్కును నిర్మించే విధంగా మాధవరం కృష్ణారావు చర్యలు తీసుకోవడం. అప్పటి హౌసింగ్ బోర్డు వీసీ చిత్రా రామచంద్రన్‌ను ఒప్పించి, రెండున్నర కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు. పార్కు పనులను చేపట్టేలా ఎంఎల్ఏ చేసిన కృషికి నేడు ఫలితం దక్కిందన్నారు. 2021 వ సంవత్సరంలో పార్కు, స్థానిక యువత మహిళలకు అనువుగా ఆటస్థలాలు, వేరు వేరుగా రెండు ఓపెన్ జిమ్‌లను, షటిల్ కోర్టు, వాకింగ్ ట్రాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేయమని 1 వ 2 వ ఫేస్ యూత్ అసోసియేషన్ ఆర్కిటిక్ రాజీవ్ చేజెర్ల తో ,పార్క్ ప్లాను చేయించి ఇవ్వడంతో. దానికి స్పందించిన ఎమ్మెల్యే మరో మూడు కోట్ల రూపాయల ఎంఎల్ ఏ నిధులను మంజూరు చేసి, పనులను పూర్తి చేయించిన ఘనత మాధవరంకే దక్కిందని యూత్ అసోసియే షన్ ప్రతినిధులు తెలిపారు.



జాతీయ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కొంపల్లి కార్యాలయము ఆవరణలో మున్సిపల్ చైర్ పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం దూలపల్లి వార్డ్ కార్యాలయం యందు జాతీయ పతాక ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె .శ్రీహరి, వైస్ చైర్-పర్సన్ రాత్లవాత్ గంగయ్య నాయక్, కౌన్సిల్ సభ్యులు కొ-ఆప్షన్ సభ్యులు, శ్రీమతి సన్న కవిత శ్రీశైలం యాదవ్ మాజీ ఎంపీపీ డిప్యూటీ ఇంజనీర్ ఆర్.నరేష్, మున్సిపల్ మేనేజర్. యస్. వెంకటేశం, కార్యాలయ అధికారులు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీ రోడ్ నెంబర్ 1 - గాంధీ విగ్రహము కేపీహెచ్‌బీ మెయిన్ రోడ్ ఆటో స్టాండ్, హైదరనగర్ బస్సు స్టాప్ దగ్గర వివిధ ప్రాంతాల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు జెండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో, బాలాజీ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శిరీష బాబురావు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పాల్గొన్నారు, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా స్వతంత్రం సాధించుకున్నామన్నారు. అలాగే మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం రోజు దేశమంతా మువ్వన్నెల పతాకంతో రెపరెపలాడించి.. రాజ్యాంగం రూపొందించిన అంబేద్కర్ వంటి మహానుభావులు కృషిని భావితరాలకు తెలిసేలా చేయాలన్నారు.

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి..

దుండిగల్ : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మల్లంపేట్, కేవీర్ వ్యాలీ కాలనీ వాసులు నిర్వహించిన గణతంత్ర వేడుకలలో ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పద్మ రావు, విజయ్ చంద్ర, శామీర్ పెట్ ప్రకాశ్ రావు, వెంకట్ రెడ్డి, గాండ్ల శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



దుండిగల్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జెండా ఆవిష్కరణ..

దుండిగల్ : గణతంత్ర దినోత్సవ సందర్భంగా.. మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ రావు, మున్సిపల్ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గండి మైసమ్మ తాసిల్దార్ సయ్యద్ మతిన్, మున్సిపల్ మేనేజర్ లక్ష్మయ్య, రెవిన్యూ ఆఫీసర్ ప్రభాకర్, మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్, వార్డ్ ఆఫీసర్లు, మమున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే

కూకట్‌పల్లి: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఎమ్మెల్యే కృష్ణారావు, కూకట్‌పల్లి డివిజన్ శేషాద్రినగర్ కమ్యూనిటీ హాల్ దగ్గర గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యేతో పాటు స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, సంతోష్, ప్రభాకర్ తదితరులు అనంతరం కూకట్‌పల్లి డివిజన్ యం.ఎల్.ఎ క్యాంపు కార్యాలయం (మెట్రో దగ్గర) గణతంత్ర దినోత్సవ వేడుక ల్లో జాతీయ జెండా ఎమ్మెల్యే కృష్ణారావు ఆవిష్కరించారు.





భారత రాజ్యాంగం అమలైన రోజు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించారు.

నవతెలంగాణ-బాలానగర్



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి వివిధ ప్రాంతాల్లో త్రివర్ణ పతాక జెండాలను ఎగురవేశారు.

నవతెలంగాణ-బాలానగర్

మన రాజ్యాంగం ఎంతో గొప్పది

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ డివిజన్‌లోని ఎన్‌బీటీనగర్, శ్రీరామ్‌నగర్, మేయర్ క్యాంప్ కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. మేయర్ మహిళా సంఘాల నాయకులతో, కార్మికులతో, విద్యార్థులతో జాతీయ గీతాపాన్ని ఆలాపించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని వాటి విలువలను రాబోయే తరం వారికి తెలియజేసి రాజ్యాంగ బద్ధమైన జీవనాన్ని కొనసాగించేలా మార్గదర్శకాలు తీసుకోవాలని సూచించారు.

బోరబండ బస్‌స్టాప్ వద్ద గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్ బస్ స్టాప్ వద్ద జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ అజహరుద్దీన్ స్థానిక కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసివుద్దీన్ సతీమణి హబీబా సుల్తానాతో కలిసి జాతియ జెండ ఎగరవేసి 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు బస్తీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళాలు పెద్ద ఎతున్న పాల్గొన్నారు.

బాలకృష్ణకు పద్మ భూషణ్.. ఓయూలో సంబురాలు



- సినీ నటుడిగా, సేవాకుడిగా బాలకృష్ణ సేవాలు ఎనలేనివి: తలారి.శ్రీనివాసరావు

నవతెలంగాణ-ఓయూ

సినీమా నటుడు, హిందుపూర్ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకుడు నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డ్ ఇవ్వడం హర్షణీయమని తలారి.శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఆర్ట్స్ కళాశాల ఎదుట సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్, స్కూల్ ఆఫ్ సీబీఎన్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. అనంతరం స్వీట్స్ పంచుకున్నారు. ఓయూ పీహెచ్డీ విద్యార్థి చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తలారి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బాలకృష్ణ తండ్రికి తగ్గ తనయుడు అని, ఇటు సినీ నటుడుగా, అటు ప్రజాప్రతినిధిగా రాణిస్తూ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా విశేష వైద్య సేవాలు అందిస్తున్న భోళా శంకరుడు బాలకృష్ణ అని అన్నారు. పాత్ర ఏదైనా ఇట్టే ఒదిగిపోయే దానిలో జీవించి ప్రాణం పోసే గొప్ప నటుడని పేర్కొన్నారు. కేంద్రం ఇదే స్ఫూర్తితో సీనియర్‌ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కోరారు. బాలకృష్ణకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినయ్, రాజు, రాము, అనిల్, రాణి, పద్మ, గోపి, వినోద్, అమ్ములు పాల్గొన్నారు.



యూసఫ్‌గూడా చెక్ పోస్ట్ వద్ద గల ఎస్‌జీబీ ప్రయివేట్ పాఠశాలలో జూబ్లీ హిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పాఠశాలలో ఉపాధ్యాయులు, పిల్లలతో కలిసి 76 రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

అభివృద్ధి, సంక్షేమ పథకాలు పక్కాగా అమలు

- సర్కారు బడులు, విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి
- ప్రభుత్వ ఫథకాలు అర్హులైన లబ్దిదారులకు అందించే ప్రయత్నాలు: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విధినిర్వహణలో ఉత్తమ సేవలకుగాను అధికారులకు ప్రశంస పత్రాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందనీ, హైదరాబాద్ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ శెట్టి అన్నారు. 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్లు కదిరవన్ పలాని, ముకుంద రెడ్డి, డీఆర్వో వెంకటాచారితో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని అధికారులకు, ఉద్యోగులకు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.



విద్య, వైద్య శాఖ..

విద్యాశాఖ ఆధ్వర్యంలో 691 ప్రభుత్వ పాఠశాలలు, 235 ఎయిడెడ్ పాఠశాలల్లో మొత్తం 93,125 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామన్నారు. అలాగే ఎయిడెడ్ పాఠశాలల్లో 60 వేల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమంలో భాగంగా 384 ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా 363 పాఠశాలల్లో అన్ని పనులు పూర్తి చేశామన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు 9 లక్షల 31 వేల 339 పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, రెండు జతల స్కూల్ యూనిఫామ్స్ అందించామన్నారు. విద్యార్థుల హాజరు ప్రతి రోజు 75 శాతం పెంచడంతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా 'కాఫీ విత్ కలెక్టర్' కార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయులను ప్రోత్సహించుతూ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టామన్నారు. డీఎస్సీ-2024లో 630 మంది ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేశామన్నారు.

ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లాలో 91 యూపీహెచ్‌సీఎస్, 169 బస్తీ దవాఖానాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రభుత్వం రూ.5 లక్షల నుంచి 10 లక్షల పెంపుతో ఇప్పటివరకు 64,803 మందికి రూ.173 కోట్ల 25 లక్షల వివిధ వైద్య చికిత్సలలకు చెల్లించామన్నారు. ఈ పథకంలో అదనంగా 163 కొత్త చికిత్సలు జోడించాయన్నారు.

రెవెన్యూ శాఖ

జిల్లాలో అర్హులైన 2,49,023 మందికి ఆసరా పింఛన్లు వివిధ క్యాటగిరీల వారీగా ప్రతినెలా రూ.55 కోట్ల 55 లక్షల 71 వేలు అందిస్తున్నామన్నారు. కల్యాణలక్ష్మి ద్వారా 32,18,72,940 రూపాయలు, షాదీ ముబారక్ పథకం కింద 12,620 మందికి 126,34,63,920 రూపాయలు విలువగల చెక్కులు అందించామన్నారు. సీఎం ప్రజావాణిలో 2023 డిసెంబర్ నుంచి ఈనెల 21వరకు జిల్లాలో 957 దరఖాస్తులు రాగా, అందులో 895 దరఖాస్తులను పరిష్కరించామని, కలెక్టరేట్ ప్రజావాణిలో 5,889 అర్జీలు అందగా వాటిలో 4,739 అర్జీలు పరిష్కరించామన్నారు. ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన 6 హామీల అమలులో భాగంగా మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలలో 2 వేల 613 మంది లబ్దిదారులకు లబ్ది చేకూరే విధంగా చర్యలు చేపట్టమన్నారు. మహాలక్ష్మి పథకంలో ఉచిత ప్రయాణ సౌలభ్యంలో భాగంగా జిల్లాలో 27 కోట్ల 6 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకోవడంతో ఇప్పటివరకు 609 కోట్ల 73 లక్షల రూపాయలు ప్రయాణ చార్జీల రూపంలో మహిళలు ఆదా చేసుకున్నారన్నారు. గృహ జ్యోతిలో 2 లక్షల 79 వేల 147 లబ్దిదారులకు రూ.108 కోట్ల 25 లక్షల మేర సబ్సిడీ అందించామన్నారు. మహిళా, శిశు, వికలాంగుల, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలోని 28వేల 486 గర్భవతులు, బాలింతలకు సేవలు అందిస్తున్నామనీ, 1 లక్ష 16 వేల 550 మంది పిల్లలకు మెరుగైన సేవలు కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో 3-6 ఏండ్ల వయస్సు గల 58,094 మంది పిల్లలు లబ్ది పొందుతున్నారనీ, 7 నెలల నుంచి 3 ఏండ్ల పిల్లలకు బాలామృతం అందిస్తున్నామన్నారు. ఆపదలో ఉన్న 2,339 మహిళలకు వైద్యం, నివాసం, కౌన్సిలింగ్ అలాగే పోలీస్ సహకారం అందించామనీ, 93 మంది బాధిత వ్యక్తులకు ఇప్పటివరకు దాదాపు రూ.3.23కోట్లు మేర ఆర్థిక సహాయం అందించామన్నారు. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం ద్వారా ఇప్పటివరకు 362 మంది పిల్లలకు ఆర్థిక సహాయంతో పాటు అక్రమ రవాణా బాధితులు 133 మందికి ఆర్థిక సహాయం అందించామన్నారు.

వయోవృద్ధుల ఆస్తుల పరిరక్షణకు కోర్టు..

వయోవృద్ధుల ఆస్తుల పరిరక్షణకు ప్రతి శుక్రవారం కోర్టు నిర్వహించి, వయోవృద్ధుల నిర్వహణ, వారి రక్షణలో భాగంగా 280 కేసులు పరిష్కరించామన్నారు. ఐసీపీఎస్ స్పెషల్ డ్రైవ్‌లో పోలీస్, రెవెన్యూ అలాగే కార్మిక శాఖల సమన్వయంతో 227 మంది బాల, బాలికలు, 62 పిల్లల తల్లులు, అలాగే 41 మంది వయోవృద్ధులను రక్షించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న పలు పాఠశాలలు, వసతీ గృహాల్లో విద్యార్థులకు నూతన మెనూ పక్కాగా అమలు చేస్తూ గుణత్మాక విద్యను అందచేస్తున్నామన్నారు. అనంతరం విధినిర్వహణలో ఉత్తమ సేవలకుగాను పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, రెవెన్యూ అధికారులు పోలీస్ అధికారులు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు































నవతెలంగాణ-బేగంపేట

రామ్ గోపాల్ పేటలో

రామ్ గోపాల్ పేట డివిజన్‌లో రాజస్థాన్ సేవా సంఘటన్, రాజస్థాన్ యువ సంఘటన్, ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ సేవా సంఘటన అధ్యక్షులు బద్రివిశాల్ మండే, ఓం ప్రకాష్ ముందడ, హరి కిషన్ బంగ్, గోపాల్ బంధావే, గోవింద్ మడి తదితరులు జెండా ఎగరవేశారు.

సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో..

దేశ స్వాతంత్ర్యం కోసం అనేకమంది మహనీయులు ప్రాణాలను త్యాగం చేశారని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. 76వ రిపబ్లిక్ డే సందర్భంగా సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆయన జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జాతీయ గీతాలాపన చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గాంధీ హాస్పిటల్ వద్ద నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకలలో వివిధ దేశ భక్తుల వేషధారణలతో పాల్గొన్న చిన్నారులు అలరించారు.

కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి కోట నీలిమ

గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి కోట నీలిమ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్, శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్

రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని డెవలప్‌మెంట్ ఆఫీస్, పాన్ బజార్, గుండా ఈశ్వరయ్య స్మారక ఉన్నత పాఠశాల, రాణిగంజ్, యాదయ్య మెమరీయల్ స్కూల్ డివిజన్‌లోని తదితర ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జరిపుకున్నారు.

కార్పొరేటర్ కొంత దీపిక నరేష్

మోండా డివిజన్‌లో పలు ప్రాంతాలలో కార్పొరేటర్ కొంత దీపిక నరేష్ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జెండాను ఎగరవేశారు.

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఎమ్మెల్యే శ్రీ గణేష్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ నియోజకవర్గంలోని వెస్ట్ మారేడ్పల్లి, రసూల్ పూర, అన్నా నగర్, బ్రూక్ బాండ్ కాలనీ, ఓల్డ్ గాంధీ నగర్ బొల్లారం పలుచోట్ల జాతీయ జెండా ఎగురవేసారు. అందరికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

డా. బొట్టు ప్రభాకర్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉద్యమకారుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డా. బొట్టు ప్రభాకర్ ఆదివారం మారేడ్పల్లి, జూబ్లీ బస్టాండ్, భూసారెడ్డి గౌడ కోర్టు కాంపౌండ్ ఏరియాలో జాతీయ జెండాను ఎగరవేశారు.

నరేష్ ఆధ్వర్యంలో

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెరమాల వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ పి.నరేష్ అంబేద్కర్‌నగర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

జంపన ప్రతాప్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ బోర్డు పరిధిలోని 1, 2, 3, 6వ వార్డులలోని పలు కాలనీలలో జాతీయ పతాకం ఎగరవేశారు. అనంతరం చిన్నారులకు స్వీట్స్, ఫ్రూట్స్, ఛాకొలెట్స్ పంచారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

పి.విజయరెడ్డి

76వ గణతంత్ర దినోత్సవాన్ని సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయరెడ్డి అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం విద్యార్థులకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు.

కొమ్మినేని వికాస్

బంజారాహిల్స్‌లోని లోక్ జనశక్తి పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మినేని వికాస్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నవతెలంగాణ-ఓయూ

జెండా ఎగురవేస్తున్న కృష్ణ మాదిగ

పార్సిగుట్ట ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో డప్పు మల్లికార్జున్ మాదిగ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు.

అడ్డగుట్ట సీపీఎం ఆధ్వర్యంలో

76వ గణతంత్ర దినోత్సవాన్ని అడ్డగుట్ట సీపీఐ(ఎం) ఆఫీస్‌లో సీపీఐ(ఎం) నాయకులు ఘనంగా నిర్వహించారు. సీపీఐ(ఎం) నాయకులు అజయ్ బాబు మాట్లాడుతూ.. మన రాజ్యాంగం 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభలో ఆమోదించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏ మజిబాబు శారద ఫాతిమా, శ్రీశైలం పరిసరాములు. నవీన్, మల్లమ్మ హసీనా, చన్ పాల్గొన్నారు.

తెలుగుదేశం అధ్వర్యంలో

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నామాలగుండు చౌరస్తాలో తెదేపా సీతాఫలమండి డివిజన్ అధ్యక్షుడు జీవీ క్రిష్ణ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ విచ్చేసి జాతీయ జెండాని ఆవిష్కరించారు.

డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోత శోభన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, జీహెచ్‌ఎంసీ స్వచ్ఛత సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఓయూలో ఘనంగా జరిగాయి. ఓయూ ఆర్ట్స్ కళాశాల భవనంపై వీసీ ప్రొ.కుమార్ మొలుగరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. భారత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని అందించాయని గుర్తు చేశారు.ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతిగా గర్విస్తున్నానన్న ప్రొ. కుమార్.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

అమీర్‌పేట్‌లో

సనత్‌నగర్ బస్టాండ్ వద్ద, అమీర్‌పేట్ డివిజన్‌లోని సత్యం థియేటర్ సర్కిల్‌లో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకలలో మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని, ముందుగా జాతీయ నాయకుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

అంబేద్కర్‌నగర్‌లో

జూబ్లీహిల్స్ శాసనసభ్యులు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను షేక్ పేట్ డివిజన్ అంబేద్కర్‌నగర్‌లో జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.

కృష్ణానగర్ లేబర్ అడ్డా వద్ద

జూబ్లీహిల్స్ శాసనసభ్యులు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మా గంటి గోపీనాథ్ , యూసఫ్ గూడా డివిజన్ కృష్ణానగర్ లేబర్ అడ్డా వద్ద జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.

యూసఫ్ గూడ బస్తీ చౌరస్తాలో

జూబ్లీహిల్స్ శాసనసభ్యులు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్, యూసఫ్ గూడ బస్తీ చౌరస్తాలో జాతీయ జెండాను వేసి 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

డిప్యూటీ కమిషనర్ జెకియా సుల్తానా

యూసుఫ్ గూడా జీహెచ్‌ఎంసీ సర్కిల్ 19 ఆఫీసులో డిప్యూటీ కమిషనర్ జెకియా సుల్తానా అధికారులు, సిబ్బందితో కలిసి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ పాల్గొన్నారు.

ఇమామ్ గూడ చౌరస్తా వద్ద

శ్రీనగర్ కాలనీ డివిజన్ ఇమామ్ గూడ చౌరస్తా వద్ద, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ పాల్గొని, డివిజన్ అధ్యక్షులు అప్పు ఖాన్, మధు యాదవ్, బాబు, అవినాష్ గౌడ్, కార్యకర్తలతో కలిసి 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

రహమత్ నగర్ చౌరస్తాలో

జూబ్లీహిల్స్ శాసనసభ్యులు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్, రహమత్ నగర్ చౌరస్తాలో జాతీయ జెండాను ఎగరవేసి 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే ఎస్ రెడ్డి, అరుణ్ కుమార్ ,రాకేష్, ఫయాజ్, తరుణ్, రఘు, విజయ్, జగ్గు, చాపల కృష్ణ, ఫ్రాంక్లిన్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోరబండ బస్ స్టాప్ వద్ద

జూబ్లీహిల్స్ శాసనసభ్యులు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్, బోరబండ బస్ స్టాప్ వద్ద జాతీయ జెండా ఎగరవేసి 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

జవహర్ నగర్ వీడియో గల్లీ కమాన్ వద్ద

జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, వెంగళరావు నగర్ డివిజన్, జవహర్ నగర్ వీడియో గల్లీ కమాన్ వద్ద, జాతీయ జెండా ఎగరవేసి 76వ గణతంత్ర వేడుకలను, జై భజరంగ్ యూత్ అసోసియేషన్ వారితో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు భారీగా పాల్గొన్నారు.





















ఉత్తమ ఉద్యోగికి సన్మానం



నవతెలంగాణ-అల్వాల్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ 2024-2025 కార్యక్రమాలలో విశేష కృషి చేసినందుకుగాను ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన వెంకటేష్‌ను ఘనంగా సన్మానించారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలలో అత్యంత నిబద్ధతతో పనిచేసి మున్సిపాలిటీకి మంచి పేరు తెచ్చారని ఎమ్మెల్యే కొనియాడారు. ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డి.సి. శ్రీనివాస్ రెడ్డి, ఏ.ఎం.ఓ.హెచ్. రజిని, ఎస్.ఎస్. ప్రభాకర్ పాల్గొన్నారు.

విక్రమ్‌సింగ్‌మాన్‌కు రాష్ట్రపతి విశిష్ట సేవాపతకం



నవతెలంగాణ-సిటీబ్యూరో

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన హైదరాబాద్ సిటీలోని లా అండ్ ఆర్డర్ అదనపు సీపీ విక్రమ్ సింగ్ మాన్ ఐపీఎస్‌కు ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి పతకాన్ని అందుకున్నారు. అలాగే ప్రజా పాలన -ప్రజా విజయోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో ఆయన చేసిన కృషికి తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రశంసలూ అందుకున్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ
- జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్న విద్యార్థులు
- జెండాను ఆవిష్కరించిన రాజకీయ, యువజన, కార్మిక, కర్షక సంఘాల నేతలు



జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా కార్యాలయంలో నాయకులు గురుబ్రహ్మారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్పా శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి పిట్టల నాగరాజు, నాయకులు రామ్మోహన్ రావు, సబితారెడ్డి, నరసింహారావు, తాహిర్, దినేష్, షరీఫ్ తదితరులు ఉన్నారు. -నవతెలంగాణ, చర్లపల్లి



నాచారంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లెల నర్సింగ్ రావు, రాగిరి మోహన్ రెడ్డి, వీర ప్రతాప్ రెడ్డి, సన్నయిలు బాలరాజు, రాజు, సోమయ్య, లింగంమల్లు, వీరయ్య, నరేష్ , ఎల్లేష్, చిన్ని, అంజయ్య, శేఖర్, పాషా, సంజీవ్, సిద్దులు, బాబు, బిక్షపతి, శంకర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ,చర్లపల్లి



రామంతపూర్ లోని స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ రావర్తి సురేష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. -నవతెలంగాణ,ఉప్పల్



శ్రీ హెల్త్ కేర్ ఆసుపత్రి లో ఘనంగా గణతంత్ర వేడుకలు
76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉప్పల్‌లోని శ్రీ హెల్త్ కేర్ ఆస్పత్రిలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆసుపత్రిలో డాక్టర్ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. -నవతెలంగాణ,ఉప్పల్



చర్లపల్లి ఐలా కార్యాలయంలో చైర్మెన్ జె.రోషిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎ.ప్రభాకర్, సంయుక్త కార్యదర్శి జి.హనుమాన్ ప్రసాద్, కోశాధికారి వెంకటరామిరెడ్డి ఉన్నారు. నవతెలంగాణ,చర్లపల్లి



జవహర్ నగర్ లోని శ్రీరామ్ నగర్ కాలనీ 12వ డివిజన్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు.-నవ తెలంగాణ - జవహర్ నగర్



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సంతోష్ నగర్ కాలనీ 9వ డివిజన్ లో సంగారెడ్డి శారద మనోహర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. -నవ తెలంగాణ - జవహర్ నగర్



మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి జాతీయ జెండావిష్కరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కల్యాణి ఎల్లయ్య మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం అని, రాజ్యాంగా ఫలాలు అన్ని వర్గాలకు అందేలా మీడియా పాత్ర ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎస్.రాము యాదవ్, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, సలహాదారులు, కో ఆర్డీనేటర్,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆటలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి :మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి

ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మేడిపల్లి సీఐ ఆర్.గోవింద్ రెడ్డి అన్నారు. ఆదివారం మేడిపల్లి ప్రెస్‌క్లబ్ ఆవరణలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా జర్నలిస్టులకు నిర్వహించిన ఆటల పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు కల్యాణి ఎల్లయ్య, చిర్ర శ్రీధర్ రెడ్డి,కోశాధికారి ఎస్.రాములు యాదవ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. -నవతెలంగాణ-బోడుప్పల్



దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో అహ్మద్ గూడ వార్డు ఆఫీస్ లో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, వైస్ చైర్మన్ శ్రీ నరేందర్ రెడ్డి , కౌన్సిలర్ లు పాల్గొన్నారు. నవతెలంగాణ, కీసర



గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాగారం మున్సిపాలిటీ కార్యాలయం రాంపల్లి వార్డు కార్యాలయంలో కమిషనర్ భాస్కర్ రెడ్డి జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ..ఐదేండ్లు అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. -నవతెలంగాణ,కీసర




గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం నాచారం డివిజన్ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ విగ్రహ వద్ద అభిషేక్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిపబ్లిక్ దే వేడుకలలో జాతీయ జెండాను రాగిరి మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమం లో అనిత పద్మ రెడ్డి, ప్రకాష్ , రవీందర్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, నవీన్ కుమార్, సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్, వీర ప్రతాప్ రెడ్డి, వరలక్ష్మి, కల్పన తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ, చర్లపల్లి



గణ తంత్ర దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి డివిజన్ లోని పలు కాలనీ, బస్తీలు, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, హనుమాన్ వ్యాయమ శాలలో, ఆర్ కె నగర్ ఆటో స్టాండ్, పారిశుధ్య కార్మికులతో కలిసి ఏర్పాటు చేసిన జెండాను మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు వి రాంబాబు, సురేష్ చౌదరి, పవన్, రమేష్, ప్రవీణ్, రెడ్డి, శివనంద్, సుధాకర్ గుప్తా, రవి, ఆటో స్టాండ్ నాయకులు రంగా రావు, జీవన్, పెంటయ్య, ముని, రవి, నందు, సతీష్, వినోద్, శ్రీకాంత్, రాంచేందర్, శంకర్, బాలకృష్ణ, రమేష్, ప్రవీణ్, నందు, రవి, జై కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. -నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మల్కాజిగిరి సర్కిల్ ఓల్డ్ నేరేడ్‌మెట్ మూడు గుళ్ల వద్ద మున్సిపల్ కార్మికులు సీఐటీయూ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి, గుంటి లక్ష్మణ్ పాల్గొని జెండాను ఎగురాశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి నాయకులు నాగరాజు, ఆంజనేయులు, కిషోర్, బిసిడబ్ల్యు నాయకులు బబ్బూరీ కొండల్, అనురాధ, రేణుక, కళావతి, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-నేరేడ్‌మెట్



రాజీవ్ గృహకల్పలోని ఆర్‌జీకే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ఆటలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ అక్కింటి శైలజ రెడ్డి నాయకులు సత్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు పదవి అధ్యక్షులు ఎద్దుల శీను గౌడ్ మహిళా అధ్యక్షురాలు దీప్తి రెడ్డి మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పొట్ట రామచందర్ 9 అవార్డు ఉపాధ్యక్షులు విగ్నేష్ బద్రు నాయక్ సాయి కాలనీవాసులు ఉన్నారు. నవతెలంగాణ, పోచారం



కాప్రా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవం వేడుకలకు కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ జి. అంజయ్య ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సైలు నిర్మల వెంకన్న, సాయిలు, TUWJU- IJU రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వేముల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, కోశాధికారి రుద్రగోని నర్సింగ్ గౌడ్,ఉపాధ్యక్షుడు ఆదిమూలం శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి వి.సురేష్, సీనియర్ జర్నలిస్టులు కేసి మోహన్, కే.సహదేవ చారి, సీర శ్రీనివాస్, గడ్డమీది బాలరాజు,లక్కిడి బాల్ రెడ్డి, శ్రీనివాస్, విజయ్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ, కాప్రా

అమ్మే తొలి గురువు : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ- సిటీబ్యూరో

ఎవరికైనా అమ్మే తొలి గురువు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. నెక్లెస్ రోడ్డులో ఆదివారం భరతమాతకు మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా ప్రతి ఏడాది నెక్లెస్ రోడ్డులో భరతమాతకు మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా మోడీ ముందుకు వెళ్తున్నారన్నారు. అంబేద్కర్ భావాన్ని మరింత ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం ప్రారంభమైన సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ఏడాది పాటు నిర్వహిస్తామన్నారు. దేశవ్యాప్తంగా జాతీయ భావనను పెంపొందించేలా చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందన్నారు. అది రామ జన్మభూమి అంశం కావచ్చు.. పోఖ్రాన్ అణు పరీక్ష కావచ్చని వివరించారు. కార్గిల్ యుద్ధంలో సైనికులకు అండగా నిలవడం, ఆర్టికల్ 370 రద్దు, సర్జికల్ స్ట్రైక్, హర్ ఘర్ తిరంగా వంటి ఏ కార్యక్రమమైనా భారతీయ సంస్కృతిని కాపాడేందుకు చేపట్టిందేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సంగీత దర్శకుడు ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఎంఎం కీరవాణి, మాడుగుల నాగఫణి శర్మ, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. కాగా కిషన్ రెడ్డి.. తొలుత పద్మభూషణ్ అవార్డుకు ఎంపికైన నటుడు నందమూరి బాలకృష్ణను తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బాలకృష్ణ చిన్న వయస్సులోనే లవకుశ సినిమాలో అద్భుతమైన నటన చేశారని కొనియాడారు. హీరోగా, ప్రజాప్రతినిధిగా, 15 సంవత్సరాలుగా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ గా వేలాదిమందికి క్యాన్సర్ నుంచి విముక్తి కల్పించారని కొనియాడారు. అన్ని రంగాల్లో విశేషమైన సేవలందించిన బాలకృష్ణకు కేంద్రప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించడం సంతోషకరమన్నారు. అందుకే స్వయంగా కలిసి అభినందించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.



సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సీపీఐ నేత కామ్రేడ్ నారా నర్సింహా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్. బోస్, సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ.దామోదర్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, నాయకులు మహేష్, కాప్రా మండల కార్యదర్శి మిరియాల సాయిలు లతో పాటు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ, కాప్రా

ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో గణతంత్ర దిన్సోత వేడుకులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో 76వ భారత గణతంత్ర దినోత్సవాలు ఘనంగా జరిగాయి. కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మువ్వెన్నల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 ఏండ్లుగా భారత గణతంత్ర దినోత్సవాలను జరుపుకుంటున్నామనీ, ఈ సుదీర్ఘ కాలంలో దేశం ఎన్నో రంగాల్లో గణనీయమైన ప్రగతిని సాధించిందన్నారు. స్పేస్ టెక్నాలజీలో ప్రపంచంలోనే నాలుగవ దేశంగా దేశం ఎదిగిందన్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఆర్. వెంకట్రామన్ చేతులమీదుగా ప్రారంభమైన ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా మూడున్నర దశాబ్దాల కాలంలో దేశంలోని వేలాదిమంది ఇంజనీర్లతో పాటుగా ఇతర రంగాల్లో పనిచేస్తున్న అధికారులకు పవర్ అండ్ ఎనర్జీ, మేనేజ్ మెంట్ అండ్ టెక్నాలజీ, క్వాలిటీ అండ్ ప్రొడక్టివిటి , ఎన్విరాన్ మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తదితర అనేక విషయాలకు సంబంధించిన వాటిపై నిపుణులతో కూడిన శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్స్ డాక్టర్లు కృష్ణ ప్రసాద్ రావు, విద్యాసాగర్ రావు, వెంకట్ రెడ్డి, చంద్రకళ, యు. విద్యాసాగర్ రావు, డ్. శ్రీధర్ బాబు, ప్రవీణ్ కుమార్ అమర్ నాథ్ లతో పాటుగా కాలేజీ చీఫ, డిప్యూటీ చీఫ్ లక్ష్మీకాంత రావు, పి. రాజారావు , అనితా అగర్వాల్, రాజశేఖర్ రెడ్డి, కాలేజ్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని శ్రీ సాయి నగర్ లోని తెలంగాణ స్టేట్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించి, జాతీయ జెండా ను ఎగురు వేశారు. ఈ కార్యక్రమం లో హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ నాయకులు, సభ్యులు, పాల్గొన్నారు. నవతెలంగాణ,నేరేడ్ మెట్



తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల నరేష్ ముదిరాజ్ నేతృత్వంలో మల్కాజిగిరి గౌతమ్ నగర్ 141 డివిజన్‌లో మిర్జాలగూడ చౌరస్తాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి పలకల ప్రణయ చంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనూష, రాధిక, వర్షిత్, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు. నేరేడ్‌మెట్

లయోలా అకాడమీలో ఘనంగా ముగిసిన 9 వ స్నాతకోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

లయోలా అకాడమీలో 9వ స్నాతకోత్సవం జనవరి 25 న అకాడమీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మెన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, గౌరవ అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, ప్రొఫెసర్ కె. శశికాంత్ హాజరయ్యా రు. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రతినిధులు అతిథులను ఎన్.సి.సి. విద్యార్థుల గౌరవవందనం, పూర్ణ కుంభంతో స్నాతకోత్సవ ప్రాంగణానికి స్వాగతం పలికారు. కార్యక్రమం ప్రార్ధనాగీతం, అతిధుల జ్యోతి ప్రజ్వలన మరియు కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ డా. ఎ. ఫ్రాన్సిస్ జేవియర్ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభించారు. ప్రిన్సిపల్ ఫాదర్ డా. ఎన్. బి. బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఆయారంగాలలో అభివృద్ధి చెంది బావితరాలకు ఆదర్శంగా నిలవాలని అభిలషించారు. కార్యక్రమం లో ముఖ్య అతిధి ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి మాట్లాడు తూ విద్యార్థులు తమ జీవితంలో క్రమశిక్షణతో మెలగాలని, ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంచుకుంటూ విద్యార్థులు జీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని. తద్వారా తల్లిదండ్రులకే కాక దేశానికి కూడా గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. గౌరవ అతిధి ప్రొఫెసర్ కె. శశికాంత్ మాట్లాడుతూ లయోలా అకాడమీ తమ విద్యార్థులకు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఉన్నత విద్యను అందిస్తుందని దీని ద్వారా ఇతర కళాశాలలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాలకు చెందిన 33 మందికి విద్యారులకు గోల్డ్ మెడల్స్, 987 మంది డిగ్రీ, 180 మంది పిజి విద్యార్థులకు ఈ స్నాతకోత్సవంలో డిగ్రీలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఫాదర్ డా. తోమాస్, వైస్ ప్రిన్సిపల్స్ ఫాదర్ డా. ఎ.ఎమ్. జోసెఫ్, ఫాదర్ అరుల్ జోతి, ఫాదర్ అంతోని ప్రభు, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ పి.సుధాకర్, శిరీష, స్టూడెంట్ కౌన్సిల్ ఇంచార్జ్ సరస్ చంద్ర,అకాడమీ డీన్స్, హెచ్ఓడిల అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినంధించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 269వ అన్నదానం



నవతెలంగాణ-ముషీరాబాద్

భాగ్యనగరం రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల మీద జీవనం సాగి స్తున్నారు. ఆకలితో అలమటిస్తున్న నిరాశ్రయులు, అనాథలు, అభాగ్యులను స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 269వ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై.సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని. సేవా సభ్యులు భార్గవి, అఖిల్, హరీష్, ఇర్ఫాన్ , సాయిరాం, ఆశిష్ వర్ధన్, క్రాంతి కుమార్, వంశీ, శుభం పాల్గొన్నారు.

'స్వప్నాల ప్రేమికుడు' పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబాపై యువ కవులు రాసిన కవితా సంకలనం 'స్వప్నాల ప్రేమికుడు' అనే పుస్తకాన్ని ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, కవి విమర్శకులు ఎ.కె.ప్రభాకర్, రచయిత్రి కరుణ తాయమ్మ, సాయిబాబా తమ్ముడు రాందేవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, గిరిజన, ఆదివాసీ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసి, రాజ్యపు కుట్రలకు బలై, అక్రమ కేసుల్లో పదేళ్ల జైలు శిక్ష అనుభవించి నిరపరాధిగా విడుదలైన సాయిబాబా తన చివరి శ్వాస వరకు ప్రజల కోసమే తపించాడని, అలాంటి వ్యక్తి ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. దొంతం చరణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యువ కవులు వేల్పుల మహేష్, పేర్ల రాము, లావణ్య ఉదయ్, హతిరాం, డేవిడ్, శ్రీనిధి, అనుష తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుందాం

డాక్టర్ జయ సూర్య, హైదరాబాద్ జిందాబాద్ నగర అధ్యక్షులు వీరయ్య



నవతెలంగాణ-అంబర్‌పేట

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకొని, భావితరాలకు అందించాలని డాక్టర్ జయ సూర్య, హైదరాబాద్ జిందాబాద్ నగర అధ్యక్షులు వీరయ్య పిలుపునిచ్చారు. నల్లకుంట సిటిజన్ అసోసియేషన్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో నల్లకుంటలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ జయ సూర్య మాట్లాడుతూ దేశంలో అవినీతి పెరుగుతున్నదని, పౌరులు తమ బాధ్యతలు నిర్వహించాలని హెచ్చరించారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న విజయాలను స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా గుర్తు చేసుకుంటున్నామన్నారు. అందరూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని, అమలు చేయాలన్నారు. సామాజిక సేవకులు, రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్ రాజీవ్ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు రిటైర్డ్ సీఈ రామకృష్ణారావు, ఆంధ్ర బ్యాంకు రిటైర్డ్ డీజీఎం కృష్ణ బాబు , ఇరిగేషన్ గజిటెడ్ ఆఫీసర్ రిటైర్డ్ భవాని శంకర్, ఎంసీపీఐ నాయకులు శ్రీనివాసరావు, అశ్విన్, హర్ష, కిషన్‌రావు, విలాస్ రావు, వీరయ్య, రఘు, రమణ, కిరణ్, సుకుమార్, శంకర్, సోమేశ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

భారతదేశాన్ని అగ్ర దేశంగా తీర్చిదిద్దాలి



● బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత లేని దేశంగా, ఆకలి - అజ్ఞానం-అసమానతలు, దోపిడి, పీడన వివక్ష , అణచివేతలు లేని దేశంగా భారత దేశాన్ని అగ్రదేశంగా తీర్చిదిద్దాలని అందుకు విద్యార్థులు యువకులు కృషి చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. విద్యానగర్‌లోని బాలుర హాస్టళ్ళ నందు జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆర్.కృష్ణయ్య జాతీయ జెండా ఎగురవేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన ఇంకా 48 శాతం మంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్, జిల్లాపల్లి అంజి, అనంతయ్య రవి కుమార్ యాదవ్, పగిళ్ళ సతీష్, కె. వంశీ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం విజన్‌కి అనుగుణంగా నార్త్‌సిటీ డీపీఆర్‌లు

● మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎయిర్‌పోర్టు కనెక్టివిటీతో సహా హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణ కింద 5 కారిడార్లకు డీపీఆర్ ను సిద్ధం చేసి కేంద్రానికి పంపించా మనీ, సీఎం విజన్‌కి అనుగుణంగా మేడ్చల్, షామీర్ పేట్ కారిడార్లకూ డీపీఆర్‌లు రూపొందిస్తున్నామని హెచ్ఎంఆర్ఎల్, హెచ్ ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. ఆదివారం బేగంపేట్ మెట్రో రైల్ భవన్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. మెట్రో రైల్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లా డుతూ డీపీఆర్‌లకు త్వరితగతిన అనుమతులిచ్చి, మెట్రో నిర్మాణానికి మార్గం సుగమం చేయాల్సిందిగా కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరినట్టు మెట్రో ఎండీ తెలిపారు. ఇప్పటికే పాతనగరంలోని మెట్రో పనులకు సంబంధించి ప్రభావిత ఆస్తుల కూల్చివేతలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. మెట్రో విస్తరణ పనులు వేగవంతమవుతున్న నేపథ్యం లో హెచ్ఎంఆర్ ఎల్ ఇంజనీర్లు, ఉద్యోగులు పునరంకితం కావాలని, నగరాభివృద్ధిలో కొత్త శక్తితో పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో మెట్రో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జలమండలిలో గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఆదివారం జరిగిన ఈ వేడుకలకు ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఈడీ మయాంక్ మిట్టల్, ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ఆపరేషన్స్ డైరెక్టర్-1 అమరేందర్ రెడ్డి, సీజీఎంలు, జీఎం లు, ఉద్యోగులు, అధికారులు, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసి యేషన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, యూనియన్ల ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

● జాతీయ జెండా ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ కేంద్ర సంఘం నాంపల్లి కార్యాలయ ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని(ముజీబ్), రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, నగరశాఖ అధ్యక్షులు శ్రీకాంత్, నాగిరెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, నాల్గవ తరగతి ఉద్యోగుల అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్, దాస్య నాయక్, ఖాదర్, కేంద్ర సంఘం నాయకులు నజీర్ అహ్మద్, గోవర్ధన్ రెడ్డి, ఉమాదేవి, శైలజ, శ్రీనివాస గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మన పూర్వీకుల పోరాటం, త్యాగాలతోనే దేశానికి స్వతంత్రం సిద్ధించిందనీ, వారి వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని తెలంగాణ ఉద్యోగులు ప్రజలకు సేవలు చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే ఉద్యోగుల సమస్యలన్నీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలియజేశారు.

వెల్లివిరిసిన గణతంత్ర శోభ


కోఠిలోని డీఎంహెచ్ఎస్ ఆవరణలో


శ్రీ వైష్ణవి పాఠశాలలో


గోషామహల్ నియోజకవర్గంలో


సుల్తాన్ బజార్‌లోని విశ్వహిందూ పరిషత్ వద్ద


నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో


ఐఎంఎ తెలంగాణ కార్యాలయంలో


మహిళా విశ్వవిద్యాలయంలో


ఇసామియా బజార్‌లో


వీఎస్ పబ్లిక్ స్కూల్‌లో


గోషామహల్ ప్రభుత్వ పాఠశాలలో

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కోఠిలోని డీఎంహెచ్ఎస్ ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవంలో ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, డీఎం ఈ డాక్టర్ నరేంద్ర కుమార్, డీహెచ్ డాక్టర్ రవీందర్ నాయక్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, టీఎన్జీవో యూనిట్ అధ్యక్షుడు ప్రభాకర్, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంగళహాట్ శ్రీ వైష్ణవి పాఠశాలలో

మంగళహాట్ శ్రీ వైష్ణవి పాఠశాలలో జెండా ఎగురవేసిన పాఠశాల చైర్మెన్ సీజ్మెర్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, ఆర్ అంకిరెడ్డి తదితరులు

గోషామహల్ నియోజకవర్గంలో

గోషామహల్ నియోజకవర్గంలో76వ గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్ కుమార్ దూత్, తెలంగాణ శేఖర్ చారి, మహమ్మద్ సల్మాన్, మహమ్మద్ సామి తదితరులు

సుల్తాన్ బజార్‌లోని విశ్వహిందూ పరిషత్ వద్ద

సుల్తాన్ బజార్‌లోని విశ్వహిందూ పరిషత్ వద్ద 76వ గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రచార ప్రముఖ పి.బాలస్వామి. తదితరులు

నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో

నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో 76వ గణతంత్ర దినోత్సవం లో పాల్గొన్న సూపరింటెండెంట్ డాక్టర్ నజియా నౌషిన్ సిద్ధిక, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఐఎంఎ తెలంగాణ కార్యాలయంలో

ఐఎంఎ తెలంగాణ కార్యాలయంలో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవంలో భాగంగా ఐఎంఎ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ భానుశాలీ, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అశోక్, ఐఎంఏ పిపిడబ్ల్యు స్కీమ్స్ చైర్మెన్ డాక్టర్ సంపత్‌రావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ విజయరామారావు, డాక్టర్ సురేంద్రనాథ్, డాక్టర్ టి. దయాళ్ సింగ్‌లు హాజరయ్యారు.

వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో

వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో వందేళ్ళు పూర్తి చేసుకున్న కాలేజీ ఆవరణలో చారిత్రాత్మకమైన దర్బార్ హాల్ ముందు ఆవరణలో విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య సూర్యా ధనంజయ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ సూర్య ధనంజయ్ యూని వర్సిటీ స్పెషల్ ఆఫీసర్ ఆచార్యా సరస్వతమ్మ అకడమిక్ స్టాఫ్ అఫైర్స్ డైరక్టర్ డాక్టర్. లోకపావని, హాస్టల్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్, విజయ లక్ష్మి ,అన్ని డిపార్ట్మెంట్ల శాఖ ద్యక్షులు, అధ్యాపకులు వేడుకను విజయవంతం చేశారు.

ఇసామియా బజార్‌లో

ఇసామియా బజార్‌లో సుల్తాన్‌బజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహక, పీహెచ్ఎస్ విజయమ్మ, సుల్తాన్‌బజార్ పీహెచ్ఎస్ భాగ్యలక్ష్మి వైద్య సిబ్బంది తదితరులు

వీఎస్ పబ్లిక్ స్కూల్‌లో

వీఎస్ పబ్లిక్ స్కూల్లో రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి హనుమంతరావు, డి మైథిలీ శరణ్ జీకే దాతర్ సజయ్, డాక్టర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

గోషామహల్ ప్రభుత్వ పాఠశాలలో

జీహెచ్ఎస్ గోషామహల్ ప్రభుత్వ పాఠశాలలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీమన్నారాయణ ఉపాధ్యాయులు ధారాసింగ్, లక్ష్మీనారాయణ ,అనిత, కవిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

సుల్తాన్ బజార్ కోఠిలో

సుల్తాన్ బజార్, కోఠి ప్రాంతాల్లో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొన్న మత్స్యశాఖ సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్, కాంగ్రెస్ నాయకులు ఆర్ ఏ వినోద్ కుమార్, చేతన్, నర్సింగ్ రావు తదితరులున్నారు.




భారత్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో


గోల్నాకలో


నల్లకుంటలో

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


రెడ్ బిల్డింగ్ చౌరస్తాలో


రామంతపూర్ సరస్వతి అపార్టుమెంట్ లో

నవతెలంగాణ-అంబర్‌పేట

భారత్ నగర్ కమ్యూనిటీ హాల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కమిటీ సభ్యులు, బస్తీ వాసులు.. బస్తీ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, బస్తీ చైర్మెన్లు శ్రీహరి, ధనంజయ కమిటీ సభ్యులుఏ సత్యనారాయణ, ఎడెల్లి భాను ప్రకాష్, భాస్కర్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

గోల్నాకలో

గోల్నాకలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలినేని రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

రెడ్ బిల్డింగ్ చౌరస్తాలో

బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని రెడ్ బిల్డింగ్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్య అతిథి హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బీ. పద్మ వెంకట్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, సీనియర్ నాయకులు టి.శ్రీనివాస్ యాదవ్, రాజు, వెంకట్, శ్రీహరి, సోను, కిషోర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నల్లకుంటలో

నల్లకుంటలో పీసీసీ కార్యదర్శి లకుపతి యాదగిరి గౌడ్, కాంటెస్ట్ కార్పొరేటర్ జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, పంజాల వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రామంతపూర్ సరస్వతి అపార్టుమెంట్ లో

రామంతపూర్ సరస్వతి అపార్టుమెంట్ లో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న ప్రముఖ న్యాయవాది కడారి మధుసూదన్‌రెడ్డి, అపార్టుమెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రిపబ్లిక్ డే


తెలంగాణ ఒలంపిక్స్ సంఘం ఆధ్వర్యంలో


గడ్డం రాజేష్ ఆధ్వ ర్యంలో


డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ ఆధ్వర్యంలో


ముషీరాబాద్ డివిజన్‌లో

నవతెలంగాణ-ముషీరాబాద్

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీనియర్ నాయకులు గడ్డం రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి ముషీరాబాద్ లో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, కెనడి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, ఆఫీస్, హరికృష్ణ, దినేష్ తదితరులు పాల్గొన్నారు

డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ ఆధ్వర్యంలో

76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ కో కన్వీనర్ కాటమోని వెంకటేశ్ గౌడ్, సభ్యులు కిషోర్, గౌస్, ప్రేమ్ కుమార్, అబ్దుల్ కరీం, సాయి రామ్ తడితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ డివిజన్‌లో

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో పలు డివిజన్‌లో ఇందిరా పార్క్ చౌరస్తా, గాంధీ నగర్, రాంనగర్, రాంనగర్ రామాలయం రోడ్డులో జరిగిన జండా వందన కార్యక్రమంలో పాల్గొని జండా ఆవిష్కరించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగేష్ ముదిరాజ్ బీఆర్ ఎస్ నాయకులు తదితరులు

తెలంగాణ ఒలంపిక్స్ సంఘం ఆధ్వర్యంలో

తెలంగాణ ఒలంపిక్స్ సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ ఒలింపిక్, సంఘం, ట్రెజరర్ డి సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొనారు. జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు అందరికీ క్రీడాకారులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం


సేవకనగర్‌లో..


కిషన్‌బాగ్ బీఆర్ఎస్ కార్యాలయంలో


నెహ్రూ జూ లాజికల్ పార్కు లో..


సీఐటీయూ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-ధూల్‌పేట్

గోషామహల్ డివిజన్ సేవకనగర్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బస్తీ వాసులతో కలిసి జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముంద్రాయి శ్రీనివాస్, తదితరులు

కిషన్‌బాగ్ బీఆర్ఎస్ కార్యాలయంలో

కిషన్‌బాగ్ బీఆర్ఎస్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు సాయి కిరణ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. బహదూర్‌పురా నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనాయత్ అలీ బాక్రి, పార్టీ నాయకులు సయ్యద్ అహ్మద్, ఖలేద్ ఖాన్ మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ రషీద్, మహమ్మద్ యూసుఫ్, మహమ్మద్ అక్రం, ఉమేష్ మహేష్, తదితరులు

నెహ్రూ జూ లాజికల్ పార్కులో..

నెహ్రూ జూ లాజికల్ పార్కు లో జాతీయ జెండా ఆవిష్కరించిన జూ క్యురేటర్ జె వసంత, అధికారులు..

సీఐటీయూ ఆధ్వర్యంలో ..

బేగం బజార్ లేబర్ అడ్డా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరించిన షా హినాయత్ గంజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య జోన్ కన్వీనర్ జంగయ్య, స్థానిక నాయకులు..

భావి భారత పౌరులు అరాచకాలు అన్యాయాలపై పోరాడాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

బావి భారత పౌరులు అరాచకాలు అన్యాయాలపై పోరాడాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు పురుషోత్తం పిలుపునిచ్చారు. సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర సెంటర్ ఆఫీస్ చిక్కడపల్లి బీబీ పవన్ నందు 76వ గణతంత్ర దినోత్సవ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బొడ్రామోని పురుషోత్తం హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి బి.సుజాత సహాయ కార్యదర్శి పి. సంధ్యారాణి నాగేంద్రమ్మ, విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.భాను ప్రసాద్, సూర్యాపేట జిల్లా కార్యదర్శి పి. సురేష్, సరూర్‌నగర్ మండల కార్యదర్శి సిహెచ్ రాజ్, బాలాపూర్ మండల కార్యదర్శి బి.నవీన్, బాలపూర్ మండల విద్యార్థి సంఘ అధ్యక్షులు లావణ్య. తెలంగాణ సెంటర్ ఆఫీస్ ఆఫీస్ బేరర్ పాల్గొన్నారు.

త్వరలో సెట్విన్ కేంద్రం ఏర్పాటు

● సంస్థ చైర్మెన్ ఎన్.గిరిధర్ రెడ్డి



నవతెలంగాణ-ధూల్‌పేట్

జహీరాబాద్‌లో త్వరలో సెట్విన్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ చైర్మెన్ ఎన్ గిరిధర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ ప్రధాన కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె. వేణుగోపాల్ రావుతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఎకౌం ట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, ట్రైనింగ్ ఇన్‌చార్జి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల శ్రీనివాస్ ఆమరణ నిరాహార దీక్ష..

● తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని కోరుతూ ఆదివారం ప్రజాఏక్త పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును ప్రభుత్వం కొనసాగించాలని కోరారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు దేశ చరిత్రతో పాటు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెలో అమరుడిగా నిలిచిన మహోన్నత నాయకుడని అని అన్నారు. ప్రభుత్వం అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగిస్తామని ప్రభుత్వం ప్రకటన చేసే వరకు తన ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు ఫౌండేషన్ చైర్మెన్ ఉప్పల రామేశం, తెలుగు భాష ప్రయుక్త అభిమానులు, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆమె... తన కడుపు మాడ్చుకొని పిల్లల కడుపునింపుతుంది. కట్టుకున్న వాడు పట్టనట్టు తిరుగుతున్నా ఓపికతో కుటుంబాన్ని నెట్టుకొస్తుంది. సమాజం ఎంతగా అవహేన చేస్తున్నా పిల్లల కోసం అన్నీ భరిస్తుంది. సొంత గూడు కోసం కలలు కుంటుంది. తన వాళ్ళ కోసం ఎంతైనా శ్రమిస్తుంది. అదే మహిళ తన శ్రమను దోచుకుంటున్నారని గుర్తించిన రోజు తిరగబడుతుంది. సమానత్వం కోసం దిక్కులు దద్దరిల్లేలా నినదిస్తుంది. తనూ ఓ మనిషినే అంటూ సాధికారతకై ఉద్యమిస్తోంది. అలా ఐక్యతతో వారు ఉద్యమించేందుకు చేయూతగా నిలుస్తోంది అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా). ఐద్వా జెండ నీడలో వేలాది మంది మహిళలు ఏకమై తమ సమస్యలపై ఉద్యమిస్తున్నారు. హింసకు వ్యతిరేకంగా ప్రశ్నిస్తున్నారు. మనువాదం పేర అడుగడుగున్నా తమను అణిచివేయాలని చేస్తున్న పాలకులపై గళం విప్పుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా సీపీఐ(ఎం) అండతో తమకంటూ సొంత గూడును సాధించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ఆమె పోరాటాలకు అండ ఐద్వా జెండ





మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సమస్యలు మరింత ఎక్కువయ్యాయి. దేశ వ్యాప్తంగా లైంగిదాడులు, హింస పెరిగిపోయింది. తాము ఎందుకు అణిచివేయ బడుతున్నామో తెలియకుండానే మహిళలు శ్రమ దోపిడికి గురవుతున్నారు. అలాంటి మహిళల్లో చైతన్యం కల్పించేందుకు ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యాభైవేల కరపత్రాలు వేసి ప్రచారం చేశారు. బతుకమ్మా అంటూనే మహిళలను బలితీసుకుంటున్నారని మహిళలకు రక్షణ కల్పించాలంటూ నినదిస్తున్నారు. మనుధర్మం పేరుతో మహిళను కించపరచడాన్ని ప్రశ్నిస్తున్నారు.

అవగాహన కల్పిస్తూ...

బిల్కిస్‌బానోపై సామూహిక లైంగిక దాడికి పాల్పడిన దుర్మార్గులను విడుదల చేసినపుడు తిరగబడ్డారు. మణిపూర్‌లో మతోన్మాదులు ఓ మహిళను నగ్నంగా ఊరిగించిన నాడు మండిపడ్డారు. కోల్‌కతా డాక్టర్‌పై జరిగిన అమానుషానికి ఎదురుతిరిగారు. ఇటువంటి హింస నుండి మహిళలను రక్షించుకోవడం, ప్రజల్లో, యువతలో అవగాహన కల్పించడం తమ బాధ్యతగా భావించింది ఐద్వా. అందుకే మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది కాలేజీల్లో, హాస్టళ్లలో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు. 33 శాతం రిజర్వేషన్ కోసం ఏండ్ల నుండి కొట్లాడుతున్నారు. మహిళా సంఘాల ఉద్యమాలకు ప్రభుత్వం దిగొచ్చింది. కానీ దాన్ని ఆచరణలో మాత్రం చూపడం లేదు. జనగణనకు, నియోజక వర్గాల పునర్విభజనకు మహిళా రిజర్వేషన్‌ను ముడి పెట్టి కాలయాపన చేస్తోంది. దీన్ని వెంటనే అమలు చేయాలని పార్లమెంటు సమావేశాల సందర్భంగా పాద యాత్రలు చేశారు. సామాన్య, మధ్య తరగతి ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు. ■



నిజమైన సాధికారతకై...



ఐద్వా ఆధ్వర్యంలో మహిళలను పోగేసి ఎన్నో పోరాటాలు చేస్తున్నాం. నిజమైన సాధికారతకై ఉద్యమిస్తున్నాం. మహిళా సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిత్యం కృషి చేస్తున్నాం. కాయా కష్టం చేసి సంపాదించుకున్న డబ్బు కొద్దిగైనా పొదుపు చేసుకోవాలనే ఉద్దేశంలో రాష్ట్రంలో లక్షల మంది మహిళలు పొదుపు గ్రూపులు ఏర్పాటు చేసుకున్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 55 వేల గ్రూపులు ఏర్పాటు చేసుకున్నారు. కానీ వీరికి లోన్లు ఇవ్వకుండా బ్యాంకులు ఇబ్బంది పెడుతున్నాయి. ఈ సమస్యపై ఐద్వా ఎన్నో పోరాటాలు చేసింది. మేనేజర్‌లతో మాట్లాడి లోన్లు ఇప్పించి మహిళలు ఆర్థికంగా బలపడేలా కృషి చేస్తున్నాం. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చింది చాలా సంతోషం. కానీ నేటికీ బస్సులు వెళ్లని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ప్రజలకు సరిపడా బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారు. అందుకే బస్సుల సంఖ్య పెంచాలని డిపో మేనేజర్లకు వినతిపాత్రాలు ఇచ్చాము. జనగాం జిల్లాలో ఓ గ్రామంలో ఐద్వాగా పోరాటం చేసి బస్సు సాధించుకున్నాం. అలాగే ఇండ్ల కోసం మహిళలు ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారు. పోరాటాలు చేస్తున్నారు. త్యాగాలు చేసి జైలుకు కూడా పోతున్నారు. న్యాయం కోసం మహిళలు చేసే ప్రతి పోరాటంలో సీపీఐ(ఎం) అండగా వుంటుంది.

- మల్లు లక్ష్మి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి

బస్సు సాధించుకున్నాం



మా తమ్మడిపల్లి(జీ) గ్రామంలో ఎప్పుడూ బస్సు సమస్య ఉండేది. స్కూల్ ఓపెన్ చేసినప్పుడు మాత్రమే బస్సు ఉండేది. వేసవి సెలవులు ఇచ్చినప్పుడు తిరిగి వచ్చేది కాదు. ప్రతి ఏడాది డిపోకి వెళ్ళి మాట్లాడితే అప్పుడు పంపించేవారు. వేసవిలో విద్యార్థులు ఫీజులు కట్టేందుకు టౌన్‌కు వెళ్లాల్సిందే. ఆ సమయంలో బాగా ఇబ్బంది ఉండేది. ఆటోల వాళ్ల డిమాండ్ చేసేవారు. అందుకే ఎలాగైనా మా ఊరికి బస్సు సాధించుకోవాలని అనుకున్నాము. అప్పట్లో నేను ఐద్వా మండల కార్యదర్శిగా ఉన్నాను. మొదటి సారి ఈ సమస్యపై పేపర్లో ప్రకటన ఇచ్చాం. యూట్యూబ్‌లో కూడా మాట్లాడాం. తర్వాత ఊరి మహిళలతో పాటు విద్యార్థినులు కూడా మా ఉద్యమంలో పాల్గొన్నారు. ఎందుకంటే బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ఆడపిల్లలను తల్లిదండ్రులు కాలేజీలకు పంపలేకపోతున్నారు. చివరకు డిపో మేనేజర్ స్పందించారు. విశ్వనాథపురం, సీగారం, తానేదార్‌పల్లి, సూరారం, షాపల్లి గ్రామల నుండి మా ఊరికి బస్సు వస్తుంది. మా ఒక్క ఊరికి బస్సు వస్తే ఇన్ని గ్రామాలను కవర్ చేయవచ్చు. ప్రస్తుతం తమ్మడిపల్లి వరకు రోజూ బస్సు వస్తుంది. అయితే ఒక్క బస్సు మాత్రమే పెట్టారు. ఇంకో బస్సు కావాలని అడుగుతున్నాం.

- ఎండి. షబానా, జనగాం జిల్లా కార్యదర్శి (ఐద్వా)

సీపీఐ(ఎం) అండతోనే...



2022 మార్చి 28 నుండి భూపోరాటం మొదలుపెట్టాం. నాపైన నాలుగు కేసులు పెట్టారు. లోకల్ రాజకీయ నాయకుల నుండి ఒత్తిడి, రౌడీ షీటర్ల నుండి బెదిరింపులు మొదలయ్యాయి. అయినా భయపడలేదు. సీపీఐ(ఎం) పార్టీ మాకు అండగా ఉంది. వారిచ్చిన ధైర్యంతో పోరాటం కొనసాగించాం. రాజీవ్‌గృహకల్ప నిర్మాణం పూర్తి కాలేదు. అయినా 300 కుటుంబాలు అందులో ఉంటున్నాయి. స్థలాల్లో గుడిసెలు వేసుకొని మరో 300 కుటుంబాలు ఉంటున్నాయి. నాలుగేండ్ల నుండి ఇన్ని కుటుంబాలు ఉంటున్నా ప్రభుత్వం స్పందించలేదు. పైగా మాపై లాఠీ ఛార్జీ చేస్తున్నారు. ప్రతి ఏడాది వరదలు వస్తున్నాయి. ఇంట్లో సరుకులు మొత్తం కొట్టుకుపోయి తిండి లేక ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం స్పందించలేదు. దాంతో భూపోరాట కమిటీ ఆధ్వర్యంలో వంటలు వండి అందరికీ పెట్టుకున్నాం. సీపీఐ(ఎం) పార్టీనే మాకు అన్ని విధాలుగా అండగా నిలబడింది. చివరకు పోరాడి ఇల్లు సాధించుకున్నాం. పట్టాలు, కరెంటు మీటర్ల కోసం ఇప్పుడు కొట్లాడుతున్నాం. అవి కూడా సాధించుకొని తీరతాం.

- అప్పాజీ వాణి, కిలోవరంగల్, మల్లుస్వరాజ్యం నగర్

మేము ఇక్కడే ఉంటాం



ఎన్నో ఏండ్ల నుండి కిరాయికి ఉంటున్నాం. మాకు వచ్చే కొద్ది జీతం కిరాయికి, కరెంటు బిల్లులు కట్టడానికే సరిపోతుంది. ఇక పిల్లల్ని ఎలా చదివించాలి. అందుకే రెండేండ్ల నుండి ఇండ్ల స్థలం కోసం పోరాటం చేస్తున్నాం. 2023లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భూపోరాటం జరుగుతుందని తెలుసుకుని మేమూ ఇందులోకి వచ్చాము. పార్టీ నాయకులు మాకు అన్ని విధాలుగా అండగా నిలబడుతున్నారు. ఐదారు నెలల నుండి ఇక్కడే ఉంటున్నాం. మొన్నటి వరకు చీకట్లో పాములు, తేళ్ల మధ్య బతికాం. ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదు. అందుకే మా సొంత ఖర్చులతో బోర్లు, కరెంటు ఏర్పాటు చేసుకున్నాం. ఇప్పుడు రోడ్లు కూడా వేసుకుంటున్నాం. వర్షాకాలం ఇబ్బంది అని అందరం ఒక దగ్గర ఉండేలా ఒక హాలు కూడా ఏర్పాటు చేసుకున్నాం. ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించలేదు. మా ఐక్యమత్యాన్ని చూసి స్థానిక ప్రజాప్రతినిథులు మాత్రం మీకు ఇళ్లు ఇస్తాం అంటున్నారు. ఇచ్చే వరకు మేము సీపీఐ(ఎం) అండతో ఇక్కడే ఉంటాం.

- భాగ్యలక్ష్మి, గోదావరిఖని, మల్లుస్వరాజ్యం నగర్

హుస్సేన్ సాగర్‌లో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ హుస్సేన్ సాగర్‌లో రెండు బోట్లలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. బాణసంచా పేలి రెండు పడవల్లో మంటలు చెలరేగి దగ్ధమయ్యాయి. వివరాల్లోకి వెళితే.. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారీగా బాణాసంచా కాల్చడంతో అదుపుతప్పి సాగర్‌లో ఉన్న రెండు బోట్లపై పడి మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా వ్యాపించిన మంటల్లో రెండు బోట్లు కాలి బూడిదయ్యాయి. ప్రమాద సమయంలో బోట్లలో సుమారు 20 మంది ఉండగా, ఇద్దరికి గాయాలయినట్టు సమాచారం. కాగా, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సంగీత దర్శకులు ఎం.ఎం. కీరవాణి పాల్గొన్నట్టు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఎవరైనా గాయపడ్డారా తదితర వివరాలు తెలియాల్సి ఉంది.



కనీస మద్దతు ధరపై చట్టం చేయాలి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తమ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)పై కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.అదే విధంగా మార్కెట్ విధాన ముసాయిదాను వెనక్కి తీసుకోవాలని కోరారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్రానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ట్రాక్టర్లతో రైతులు నిరసన తెలపాలని సంయుక్త కిసాన్ మోర్చా జనవరి 8న పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, బీహార్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో ట్రాక్టర్/వాహనం/మోటార్ సైకిల్ మార్చ్‌లు నిర్వహించారు. ఈ మార్చ్‌ల్లో రైతులతో పాటు కార్మికులు, యువత, విద్యార్థులు, మహిళలు, వ్యవసాయ కార్మికులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఎన్‌పీఎఫ్ఎఎం రద్దు చేయకపోతే అఖిల భారత గ్రామీణ హర్తాళ్ నిర్వహిస్తామని ఎస్కేఎం హెచ్చరించింది. మార్చి 5 నుంచి రాష్ట్ర కేంద్రం, జిల్లా, సబ్ డివిజన్ స్థాయిలో ఆందోళనలు కొనసాగుతాయని ఎఐకేఎస్ నేత కృష్ణప్రసాద్ తెలిపారు. ఫిబ్రవరిలో ఎంపీల నివాసాలు, కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కాగా, 2024 ఫిబ్రవరి 13 నుంచి పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరిలో రైతులు నిరసన కొనసాగిస్తున్నారు. పంటలకు కనీస మద్దతు ధరతోపాటు రుణమాఫీ, రైతులు, కార్మికులకు పెన్షన్లు, 2021లో లఖింపూర్ ఖేరీ హింసా బాధితులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే 2020 నుంచి 2021 వరకు ఢిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన నిరసనల కంటే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సంయుక్త కిసాన్ మోర్చా తాజాగా హెచ్చరించింది.

విద్యుత్ బస్సులతో ఆర్టీసీకి ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

తయారు చేస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వం ఫేమ్-1లో ఒక్క బస్సుకు రూ.కోటి రాయితీ ఇచ్చింది. ఫేమ్-2లో రూ.30 లక్షలకు పైగా రాయితీలు ఇచ్చింది. ఆ రాయితీలు ఏదో మాకే ఇస్తే, మరింత తక్కువ ఖర్చుతో మేమే ఎలక్ట్రిక్ బస్సుల్ని తయారుచేసుకొని, ప్రజలకు సేవలు అందిస్తామని దేశంలోని ఆర్టీసీలు మొత్తుకుంటున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం రాయితీల వెసులుబాటును కేవలం ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలకు మాత్రమే ఇచ్చి, తయారైన బస్సుల్ని ఆర్టీసీలో అద్దెకు పెట్టుకోవాలంటూ దేశవ్యాప్తంగా ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే దేశంలోని ఆర్టీసీల్లో కాలం చెల్లిన డొక్కు బస్సులు నడుస్తున్నాయి. రాష్ట్రంలోనూ దీనికి మినహాయింపు ఏమీ లేదు. ఆ బస్సుల స్థానంలో కొత్త బస్సుల్ని కొనాల్సిన ఆర్టీసీ యాజమాన్యం, అందుకు భిన్నంగా కేంద్రం పంపుతున్న విద్యుత్ బస్సుల్ని అద్దె ప్రాతిపదికన నడిపేందుకు సిద్ధమవుతున్నది. విద్యుత్ అద్దె బస్సులను నడిపేది ప్రయివేటు డ్రైవర్లు, నిర్వహణ కూడా ప్రయివేటు వారిదే. కానీ ఆర్టీసీలకు సంబంధించిన డిపోలు, గ్యారేజీలను మాత్రం వాడేసుకుంటారు. వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త డిపోలు, గ్యారేజీలను నిర్మించేందుకు పాలనా అనుమతులు కూడా ఇచ్చేసింది. ఈ నిర్ణయం ఆర్టీసీ ప్రయివేటీకరణ కోసం కాదని యాజమాన్యం ఊరు పేరు లేకుండా ఇచ్చిన ఓ సుదీర్ఘ వివరణలో విద్యుత్ బస్సులు అద్దె ప్రాతిపదికన సంస్థలోకి వస్తున్నాయా? లేక ఆర్టీసీ నిర్వహణలోనే ఉంటాయా? అద్దె బస్సుల పార్కింగ్ ఎక్కడ చేస్తారు? చార్జింగ్ కేంద్రాలను ఎవరు నిర్వహిస్తారు? ఆర్టీసీ గ్యారేజీలను ప్రయివేటు వ్యక్తులు వాడుకుంటారా... లేదా? ఆ బస్సులను నడిపేది ఆర్టీసీ డ్రైవర్లా...ప్రయివేటు డ్రైవర్లా? అనే ప్రశ్నలకు వివరణ కానీ స్పష్టత కానీ ఇవ్వలేదు. ప్రయాణీకులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అంటూ ట్యాగ్‌లైన్ తగిలించి, ఆర్టీసీలోకి ప్రయివేటు విద్యుత్ బస్సుల్ని ఆహ్వానిస్తున్నామని చెప్పకనే చెప్పారు. ఆర్టీసీ కార్మిక సంఘాలు విద్యుత్ బస్సుల్ని వ్యతిరేకించట్లేదు. వాటిని ఆర్టీసీల్లోకి చొప్పించే ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తున్నాయి. ఆర్టీసీ పరిరక్షణ కోసం ప్రత్యక్షపోరుకు సిద్ధమవుతున్నాయి.



పొంచిఉన్న 'పునరుత్పాదక' ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పేరు బాగా వినిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం దీని అమలు కోసం విధానాన్నే రూపొందించి, అమలు దిశగా అడుగులు వేస్తున్నది. ఇది కూడా పక్కన ప్రస్తావించిన ఆర్టీసీ కత లాంటిదే! ప్రభుత్వరంగ సంస్థ ఉంటుంది. కానీ అన్నీ ప్రయివేటుపరం అయిపోతాయి...మన బీఎస్ఎన్ఎల్ లాగా...! రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ (పునరుత్పాదక ఇంధనం) పాలసీ-2025 ప్రకారం 2034-35 నాటికి వ్యవస్థాపిత సామర్థ్యం 66,694 మెగావాట్లు. దీనిలో కేవలం 16,966 మెగావాట్లు మాత్రమే థర్మల్ కేంద్రాల ఉత్పత్తి (దీన్ని కూడా బ్యాకింగ్ డౌన్ చేయవచ్చు). మిగిలిన 49,728 మెగావాట్ల విద్యుత్ మొత్తం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీనే (పునరుత్పాదక ఇంధనం). టీజీ జెన్‌కోలో ప్రస్తుత థర్మల్ విద్యుదుత్పత్తి వ్యవస్థాపిత సామర్థ్యం 4,042.5 మెగావాట్లు. అలాగే టీజీ జెన్‌కో ఆధీనంలో ఉన్న జలవిద్యుదుత్పత్తి వ్యవస్థాపిత సామర్థ్యం 2,441.8 మెగావాట్లు ఉంది. ఒక్క మెగావాట్ సోలార్ విద్యుదుత్పత్తి ఉంది. మొత్తంగా టీజీజెన్‌కో వ్యవస్థాపిత సామర్థ్యం 6,785.3 మెగావాట్లు మాత్రమే. 2034-35 నాటికి మరో పదివేల మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి సామర్థ్యం పెంచుతామని పాలసీలో పేర్కొన్నారు. అయితే ఈ పెంపుదల ప్రభుత్వరంగంలోనా...లేక ప్రయివేటులోనా....అనే స్పష్టత ఇవ్వలేదు. ఈ పాలసీ ప్రకారం 2034-35 నాటికి ప్రయివేటురంగంలో దాదాపు 50వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్రయివేటు, కార్పొరేట్ సంస్థల చేతికి వెళ్తుంది. ప్రభుత్వ విద్యుత్ సంస్థలు నామమాత్రంగా మిగులుతాయి. ఇప్పుడున్న సిస్టంను ముట్టుకోకుండానే, పూర్తి విద్యుత్‌రంగాన్ని ప్రయివేటుపరం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేస్తున్న ఎత్తుగడగా ఇది కనిపిస్తున్నది. పునరుత్పాదక ఇంధనంలో ఎక్కడా ప్రభుత్వరంగం షేర్ లేదు. జెన్‌కో ఆధ్వర్యంలో ఉన్న జలవిద్యుదుత్పత్తి వ్యవస్థాపిత సామర్థ్యం 2034-35 నాటికి కూడా అదే 2,441.8 మెగావాట్లుగానే ఉంటుంది. అత్యధికంగా ప్రయివేటు, కార్పొరేట్‌రంగంలో సోలార్ విద్యుదుత్పత్తిని ప్రోత్సహిస్తారు. 2034-35 నాటికి సోలార్ వాటా 26,374 మెగావాట్లుగా ఉంటుందని అంచనా వేశారు. అంతమొత్తంలో సోలార్ విద్యుదుత్పత్తి చేపట్టాలంటే కనీసం లక్ష ఎకరాలకు పైగా భూమి అవసరం అవుతుంది. క్లీన్ అండ్ గ్రీన్ పాలసీలో ప్రభుత్వం చెప్పిన లెక్క ప్రకారం ఒక మెగావాట్ సోలార్ విద్యుదుత్పత్తికి 4 ఎకరాల భూమి అవసరం. దీనికోసం ప్రభుత్వ భూముల్ని మార్కెట్ ధరలో 10శాతం చెల్లిస్తే 45 ఏండ్లపాటు ఆయా కంపెనీలు, సంస్థలకు లీజుకు ఇస్తామని పేర్కొన్నారు. ప్రయివేటు భూముల్లో సోలార్ ప్లాంట్లు నెలకొల్పితే, ఆయా సంస్థలకు భారీ ఎత్తున రాయితీలు, అనుమతులు సులభంగా ఇస్తామనీ, ఆయా భూములకు ల్యాండ్ సీలింగ్ యాక్ట్ నుంచి మినహాయిచి, ఆటోమేటిక్‌గా నాన్ అగ్రికల్చర్ ల్యాండ్స్‌గా కన్వర్షన్ చేస్తామని పాలసీలో పేర్కొన్నారు. 45 ఏండ్ల వరకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను డిస్కంలు చేసుకుంటాయని తెలిపారు. ఇలాంటి మినహాయింపులతో రాష్ట్రంలో భారీ ఎత్తున పునరుత్పాదక ఇంధనం వస్తుందని భావిస్తున్నారు. అయితే ఈ పునరుత్పాదనలో ఎక్కడా ప్రభుత్వరంగం వాటా ఎంత అనే అంశాన్ని మాత్రం పాలసీలో ప్రకటించలేదు. అంటే ఈ పాలసీ పూర్తిగా ప్రయివేటుకోసం ఉద్దేశించిందేనని ప్రభుత్వం చెప్పకనే చెప్పేసింది. ఇప్పుడు చెప్పండి. రాష్ట్ర విద్యుత్ అవసరాల్లో మెజారిటీ వాటా ప్రయివేటు, కార్పొరేట్ సంస్థల చేతిలోకి వెళ్లిపోతే, ప్రభుత్వ విద్యుత్ సంస్థల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. విద్యుత్ ఉద్యోగులు కూడా ఆర్టీసీ కార్మికుల తరహాలోనే రోడ్లపైకి వచ్చి, ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తూ, ఆందోళన బాట పట్టాల్సిన అవసరం ఏర్పడుతున్నది.

ఓపెన్ వర్సిటీ విద్యార్థులకూ ఫీజు రీయింబర్స్‌మెంట్

(మొదటిపేజీ తరువాయి)



చెప్పారు. రాష్ట్రంలోని మేధావులు కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించాలని సూచించారు. పద్మ అవార్డుల్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందనీ, గద్దర్, జయధీర్, గోరేటి వెంకన్న, అందెశ్రీ వంటి ప్రముఖుల పేర్లను తెలంగాణ ప్రభుత్వం పంపినా కేంద్రం పట్టించుకోలేదన్నారు. మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అంబేద్కర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ ఈ ప్రాంగణంలో 30 ఏండ్ల క్రితం అప్పటి సీఎం కోట్ల విజయభాస్కరరెడ్డి అడుగుపెట్టారనీ, ఇప్పుడు అదే హోదాలో రేవంత్‌రెడ్డి వచ్చారని చెప్పారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కార్యకలాపాలను వివరించారు. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేదల పక్షాన పనిచేస్తుందనీ, విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతికుమారి, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వీ బాలకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్వీకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఘు'ణతంత్రం

(మొదటిపేజీ తరువాయి)

గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో దేశం తన శక్తిని, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించింది.

ప్రధాన ఆకర్షణ

ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇండోనేషియాకు చెందిన 352 మంది సభ్యుల కవాతు, బ్యాండ్ బృందం కూడా పరేడ్‌లో పాల్గొంది. శకటాల ఇతివృత్తం 'స్వర్ణ భారతదేశం: వారసత్వం, అభివృద్ధి. ఈ పరేడ్‌లో మొత్తం 31 శకటాలు, 18 మార్చింగ్ కంటింజెంట్లు, 15 బ్యాండ్లు పాల్గొన్నాయి. అదనంగా దాదాపు 5 వేల మంది కళాకారులు 45 నృత్యరీతులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఇండోనేషియాకు చెందిన 152 మంది సాయుధ దళాల సభ్యులు ఈ ప్రత్యేక కవాతులో పాల్గొన్నారు.



కూటి కోసం వలసొచ్చి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పొట్టకూటి కోసం వలసొచ్చి పల్లె పల్లె తిరుగుతూ జీవనం సాగిస్తున్న కూలీలు ఆటోలో వెళ్తుండగా ఇనుప స్తంభాల లోడుతో వచ్చిన లారీ వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు కూలీలు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన వరంగల్ జిల్లా మామునూరు ప్రధాన రహదారిపై ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ జిల్లా లలితా నగర్‌లోని పోలార్‌రోడ్డులో ఉండే సంతోష్ చౌహాన్ కుటుంబం పొట్టకూటి కోసం వరంగల్ గవిచర్ల క్రాస్ రోడ్డు వద్ద వచ్చి ఉంటోంది. అక్కడే ఉంటూ పల్లెలు తిరుగుతూ కొద్ది రోజులుంటూ కత్తులు, గొడ్డళ్లు తయారు చేస్తూ జీవనం సాగిస్తోంది. కాగా, ఆదివారం ఉదయం మామునూరు నుంచి ఆటోలో గవిచర్ల క్రాస్ రోడ్డుకు బయలుదేరింది. ఈ క్రమంలో ఖిలా వరంగల్ మండలం మామునూరు వైపుగా ఇసుక స్తంభాల లోడుతో వస్తున్న లారీ అదుపుతప్పి రెండు ఆటోలను వెనుక నుంచి ఢీకొట్టింది. అనంతరం బోల్తా పడింది. ఈ క్రమంలో లారీలోని ఇనుప విద్యుత్ స్తంభాలు వీరు ప్రయాణిస్తున్న ఆటోపై పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న సంతోష్ (50), అతని కూతురు పూజ (17), చిన్న కుమారుడు కన్నా (7) అక్కడికక్కడే మృతిచెందారు. సంతోష్ భార్య సమత్ (45), పెద్ద కుమారుడు ముఖేష్ తీవ్రంగా గాయపడటంతో వారిని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించి సమత్ మృతి చెందింది. ముఖేష్ చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా ఎస్పీ అంబర్‌ఝా, జిల్లా కలెక్టర్ సత్య శారద, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం పలువురిని కలిచివేసింది.

నల్లగొండ డీఎంహెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్‌కు అభినందనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సకాలంలో స్పందించి సీపీఆర్ చేసిన నల్లగొండ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు. ఆదివారం ఆ జిల్లాలో గణతంత్ర వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో పబ్లిక్ హెల్త్ టెక్నికల్ అసిస్టెంట్ డిప్యూటీ ఇంజనీర్ ఆజం (61 సంవత్సరాలు) అకస్మాత్తుగా కార్డియాక్ స్ట్రోక్‌కు గురయ్యారు. అక్కడే ఉన్న డీఎంహెచ్‌ఓ వెంటనే స్పందించి సీపీఆర్ చేసి ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సీపీఆర్ నేర్చుకోవడం మంచిదని సూచించారు. కరోనా తర్వాత కాలంలో ఎక్కువ మంది కార్డియాక్ స్ట్రోక్‌కు గురవుతున్నారని చెప్పారు.






బీజేపీ మనుగడ హిందూత్వ.. కార్పొరేట్‌పైనే






(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. పలు దేశాల్లో మితవాద శక్తులు అధికారంలోకి వస్తున్న క్రమంలోనే శ్రీలంకలో అనూర కుమార దిసనాయకే అధికారంలోకి వచ్చారని తెలిపారు. బ్రెజిల్, కొలంబియా, ఈక్వెడార్, మెక్సికోల్లో సైతం వామపక్ష శక్తులు అధికారంలోకి వచ్చాయని గుర్తు చేశారు. ఇదే సమయంలో అమెరికాకు సాగిలబడుతున్న మోడీ ప్రభుత్వ విదేశాంగ విధానం ఆ దేశానికి అనుకూలంగా ఉంటోందని విమర్శించారు.

అంతకుముందుతో పోలిస్తే గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 63 సీట్లు తక్కువగా వచ్చినప్పటికీ మిత్రుల సహకారంతో మోడీ మూడోసారి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని కరత్ ఈ సందర్భంగా వివరించారు. అయినప్పటికీ బీజేపీ పరిపాలనలోగానీ, దాని హిందూత్వ ఎజెండాలోగానీ ఎలాంటి మార్పూ లేదన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్న ప్రస్తుత తరుణంలో అందులో పేర్కొన్న ప్రజాస్వామ్య, లౌకిక, సమాఖ్య విలువలకు మోడీ సర్కారు తిలోదకాలిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ, అధికార యంత్రాంగాలను ఇందుకోసం పూర్తిగా వినియోగించుకుంటోందని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లవ్ జిహాద్, ఘర్ వాపసీ లాంటి నినాదాలను మైనారిటీలపై ప్రయోగిస్తోందని తెలిపారు. దేశ సంపదలో 20 శాతాన్ని అంబానీ, అదానీ, మిట్టల్ లాంటి ఐదు సంస్థలే కొల్లగొడుతున్నాయని వాపోయారు. గత మూడేండ్లుగా ఉధృత పోరాటాలు, ఆందోళనల ద్వారా తిప్పికొట్టిన వ్యవసాయ నల్లచట్టాలను 'అగ్రికల్చర్ మార్కెట్ చట్టాల' రూపంలో దొడ్డిదారిన తిరిగి తీసుకొచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూత్వ అజెండాగా పని చేస్తోన్న బీజేపీ సనాతన ధర్మం కోసం పాకులాడుతోందనీ, తద్వారా దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను తీవ్ర వివక్ష, అణచివేతకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీని ఒక సాధారణ బూర్జువా పార్టీగా చూడకూడదనీ, అది ఆరెస్సెస్ వెనకుండి నడిపిస్తోన్న మతోన్మాద పార్టీ అని విశదీకరించారు. అందువల్ల బీజేపీపై ఇటు రాజకీయంగానూ, అటు సామాజికంగానూ, సైద్ధాంతికంగానూ పోరాడాలని కరత్ పిలుపునిచ్చారు. ప్రజల దైనందిన సమస్యలతోపాటు కార్మికులు, కర్షకులకు సంబంధించిన వర్గ సమస్యలపైనా దృష్టి కేంద్రీకరించి ఉద్యమాలకు రూపకల్పన చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.

అమరవీరులకు లాల్‌సలామ్

సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య, మల్లుస్వరాజ్యం, కాసాని ఐలయ్య సహా పలువురికి నివాళి

సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి







మహాసభల నిర్వహణ కమిటీలివే..

ప్రతినిధుల సభ నిర్వహణ కోసం పలు కమిటీలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అధ్యక్షవర్గంగా జి.నాగయ్య, టి.జ్యోతి, పోతినేని సుదర్శన్‌రావు, జాన్‌వెస్లీ, ఎం.అబ్బాస్ వ్యవహరించ నున్నారు. తీర్మానాల కమిటీలో సభ్యులుగా ఎస్.వీరయ్య, ఎస్‌వీ.రమ, పాలడుగు భాస్కర్, టి.సాగర్, బి.రవికుమార్, జె.వెంకటేశ్, తుమ్మల వీరారెడ్డి, సాధుల శ్రీనివాస్ ఉన్నారు. అర్హతల కమిటీ సభ్యులుగా పి.ప్రభాకర్, ఎం.శ్రీనివాస్, రవి, ఎ.వెంకటేశ్, నూర్జహాన్, జి.జయరాజ్ వ్యవహరించ నున్నారు. మినిట్స్ కమిటీలో మల్లు లక్ష్మి, ఆర్.అరుణజ్యోతి, టి.స్కైలాబ్‌బాబు, బి.ప్రసాద్, ఏజే.రమేశ్, ఎం.అడివయ్య ఉన్నారు.

అమరులకు ప్రకాశ్ కరత్ నివాళి



సంగారెడ్డి నుంచి అచ్చిన ప్రశాంత్

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సీతారాం ఏచూరి నగర్‌లోని మల్లుస్వరాజ్యం ప్రాంగణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నది. సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, సుందరయ్య చిత్రపటాలకు సీపీఐ(ఎం) సమన్వయకర్త ప్రకాశ్‌కరత్, పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, విజయ రాఘవన్ పూల మాలలేసి నివాళులర్పించారు. రెండు రోజుల క్రితం మరణించిన సీనియర్ నేత కాసాని ఐలయ్య చిత్రపటానికి రాఘవులు తోపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సంతాప తీర్మానాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.జ్యోతి ప్రకటించారు. ఆ పార్టీ రాష్ట్ర మూడో సభ నుంచి ఇప్పటి వరకు మరణించిన ఆ పార్టీ నేతలకు, రాజకీయ నాయ కులకు, ప్రముఖులకు సంతాపం తెలుపుతూ మహాసభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది. కొద్ది నెలల క్రితం మరణించిన పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య, కేరళ సీపీఐ(ఎం) రాష్ట్ర మాజీ కార్యదర్శి, పొలిట్‌బ్యూరో సభ్యులు కొడయేరి బాలకృష్ణన్, మాజీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎన్.శంకరయ్యల సేవలను మహాసభ స్మరించుకున్నది.

'జోహార్ అమర వీరులకు జోహార్.. జోహార్.. సాధిస్తాం అమర వీరుల ఆశయాలను సాధిస్తాం.. సాధిస్తాం' అని ప్రతినిధులు నినాదాలు చేశారు. అదే సమయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు, కేంద్ర కమిటీ మాజీ సభ్యురాలు మల్లు స్వరాజ్యం, మాజీ ఎంపీ బాసుదేవ ఆచార్యతోపాటు ఏఎల్.తివారీ, జోసఫ్, శివాజీ పట్నాయక్, జతిన్ సోరెన్, సునీల్ చోప్రా, నారాయణ్ రోహిణీ, తెలంగాణకు చెందిన కాసాని ఐలయ్య, పెన్నా అనంతరామ శర్మ, దర్యానాయక్, నాగటి నారాయణ, ఎమ్‌కే.దత్తు, రమణ, దుర్గాదేవి, లక్ష్మీదేవమ్మ, ఆయా జిల్లాలకు చెందిన సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలకు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు మహాసభ సంతాపం తెలిపింది.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, ప్రొఫెసర్ సాయిబాబా, భారతరత్న ఎమ్ఎస్. స్వామినాథన్, ప్రజా గాయకుడు గద్దర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాలమల్లేశ్, ప్రజాపంథా నాయకులు డీవీ.కృష్ణ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నేత రాయల చంద్రశేఖర్, ఎంసీపీఐయూ నేత తాండ్రకుమార్, జైనిమల్లయ్య గుప్తా, వేములపల్లి సత్యావతి, ప్రముఖ గాయకులు, సినీ ప్రముఖులు లతామంగేష్కర్, శ్యాంబెనగల్, కృష్ణ, జమున, సత్యనారాయణ తదితరులను, ప్రకృతి విపత్తులు, ప్రజా పోరాటాల్లో మరణించిన అమరులను మహాసభ స్మరించుకుంటూ సంతాపం వెలిబుచ్చింది.






ప్రశ్న ఉన్నంత కాలం

కమ్యూనిజం ఉంటుంది

సంగారెడ్డి నుంచి అచ్చిన ప్రశాంత్

భగత్‌సింగ్ ఒక్కరే.. చేగువేరా ఒక్కరే...సమాజంలో తమదైన ముద్ర వేశారనీ, ఒక్క కమ్యూనిస్టు లక్ష మందితో సమానమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రశ్న ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుందని నొక్కిచెప్పారు. ఆదివారం సంగారెడ్డిలోని సీతారాం ఏచూరి నగర్‌లోని మల్లుస్వరాజ్యం ప్రాంగణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో భాగంగా ప్రతినిధుల సభలో ఆయన సౌహార్ద సందేశాన్ని ఇచ్చారు. దేశంలో అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కమ్యూనిస్టు ఉద్యమం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ని ఇజాలు వచ్చినా.. ఎన్ని పార్టీలు వచ్చి పోయినా...ఎప్పటికీ సజీవంగా మిగిలి ఉండే ఏకైక సిద్ధాంతం కమ్యూనిజమే అని నొక్కి చెప్పారు. రోజుకోపార్టీ మారేవాళ్ల కమ్యూనిజాన్ని విమర్శిస్తే బాధపడాల్సిన, ధైర్యం కోల్పోవాల్సిన అవసరం లేదన్నారు. జ్యోతిబసుకు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా తృణప్రాయంగా తిరస్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పటిదాకా ఉన్న ప్రధానులు సుందరయ్య, ఏచూరి, సురవరం సుధాకర్‌రెడ్డి కంటే గొప్పవారా? అని ప్రశ్నించారు. ఇప్పుడు మావోయిస్టులను చంపిస్తున్న అమిత్‌షా..తర్వాత పడేది కమ్యూనిస్టు పార్టీల మీదనే అని చెప్పారు. ప్రశ్నించేవాళ్లను చంపడమే అమిత్‌షా పనా? అని నిలదీశారు. దొంగలు, రౌడీలు, మర్డర్లు చేసిన వారిని హోంమంత్రులుగా, ఆర్థిక అవకతవకలకు పాల్పడేవారిని ఆర్థిక మంత్రిగా, విద్యారంగం ద్వారా ఏవిధంగా దోచుకోవాలో తెలిసిన వారికి విద్యాశాఖ మంత్రిగా, వైద్యం ద్వారా ప్రజలను ఏవిధంగా దోపిడీ చేయాలో తెలిసిన వారిని వైద్య శాఖ మంత్రులుగా నియమిస్తున్న కాలంలో మనం ఉన్నామని ఆందోళన వెలిబుచ్చారు. ప్రజల పక్షాన పోరాడేవాళ్లు, నీతినిజాయితీగా ఉండేవాళ్లు నేడు జైళ్లల్లో ఉంటున్నారని వాపోయారు. జైళ్లల్లో ఉండాల్సిన వారు చట్టసభల్లో అడుగుపెట్టి దేశాన్ని ఏలుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందన్నారు. ఏ పోరాటం తీసుకున్నా ప్రాణాలర్పించే వాళ్లు కమ్యూనిస్టులేనన్నారు. దేశంలో కమ్యూనిస్టులంతా ఒక్కటి కావాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. అలాగైతేనే ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలుగుతామని స్పష్టం చేశారు. మన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి జొప్పించేందుకు దేశ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యపోరాటాల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. అంతిమంగా అన్ని ఎర్రజెండా పార్టీలు ఒక్క ఎర్రజెండా పార్టీగా మారాలని కూనంనేని ఆకాంక్షించారు.




కార్మికుల విరాళాలతోనే మహాసభ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పారిశ్రామిక కార్మికులు ఇచ్చిన విరాళాలతోనే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ నిర్వహించడం స్ఫూర్తిదాయకంగా ఉందని ఆహ్వాన కమిటీ చైర్మెన్ చుక్కరాములు చెప్పారు. ఆదివారం సంగారెడ్డిలోని సీతారాం ఏచూరి నగర్‌లో గల మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో జరుగుతున్న ప్రతినిధుల సభలో ఆయన అధ్యక్షోపన్యాసం చేశారు. వర్గ శత్రువుల సహాయం ఏమాత్రం తీసుకోలేదన్నారు. మహాసభల జయప్రదం కోసం రెండు నెలలుగా అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్మిక వర్గం, సీపీఐ(ఎం) నాయకులు, సభ్యులు, ఇతర కార్యకర్తలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మూడు రోజుల ప్రతినిధుల సభ నిర్వహణకు సాండ్విక్, చార్మినార్ వీల్, టీఐడీసీ కంపెనీల కార్మికులు పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. తోషిబా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇతర కంపెనీల కార్మికులు కూడా శక్తిమేరకు సహకారం అందిస్తున్నారని వివరించారు. స్కీం వర్కర్లు, అసంఘటిత కార్మికులు ఇచ్చిన, ఇంటింటి నుంచి సేకరించిన విరాళాలను భవిష్యత్ ఉద్యమానికి వినియోగిస్తామని చెప్పారు. పారిశ్రామిక యూనియన్లు, విద్యార్థి రంగం మీద ప్రణాళికాబద్ధంగా పార్టీ చేసిన ప్రత్యేక కేంద్రీకరణ ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాంతంలో నాయకత్వం అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కాలంలో ట్రేడ్ యునియన్ చేసిన కృషితో అన్ని మండలాలకు ఉద్యమం విస్తరించిందని చెప్పారు. కార్మికుల సమస్యలతో పాటు మెదక్ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పార్టీ ఆధ్వర్యంలో 43 రోజుల పాటు 1,143 కి.మీ మేర మెతుకుసీమ పోరుబాట పాదయాత్ర జరిగిందనీ, మంజీరా జలాలను మెదక్ జిల్లా సాగు, తాగునీటి అవసరాలకు కేటాయించాలని సింగూరు నుంచి అసెంబ్లీ వరకు....దేవాదుల ఎత్తిపోతల ద్వారా సిద్దిపేట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని తపాస్‌పల్లి నుంచి అసెంబ్లీ వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలు, విజయాల గురించి వివరించారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల కోసం సుదీర్ఘ ఉద్యమాలు నడిపి విజయం సాధించామని తెలిపారు. పారిశ్రామిక కార్మికులకు చారిత్రాత్మక వేతన ఒప్పందాలు సాధించటంలో సీపీఐ(ఎం) చేసిన కృషి కార్మికవర్గంపై మంచి ప్రభావం చూపిందని తెలిపారు. భూ సమస్యలు, నిర్వాసితుల సమస్యలపై మల్లన్న సాగర్ పోరాటం, నిమ్జ్ నిర్వాసితుల పోరాటాలు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రభావం కల్గించాయన్నారు. అంటరానితనం. కుల వివక్ష రూపాలపై సీపీఐ(ఎం) చేసిన ప్రతిఘటన ఉద్యమం దళితుల్లో చైతన్యం నింపిందని వివరించారు.

నిజాం కాలంలో పూర్వపు మెదక్ జిల్లాను పాలించిన రాణి శంకరాంబ కుమారుడైన సంఘ పేరు మీద సంగారెడ్డి ఏర్పడిందని చరిత్రకారులు చెబుతున్నారని చెప్పారు. ఇక్రిశాట్, బీడీఎల్, బీహెచ్ఈఎల్, ఓడిఎఫ్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలతో పాటు అనేక ప్రముఖ ప్రయివేటు పరిశ్రమలు సంగారెడ్డి ప్రాంతంలో ఉన్నాయని అన్నారు. పటాన్‌చెరు, బొల్లారం, గుమ్మడిదల, బొంతపల్లి, రామచంద్రాపురం, జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లో దేశంలో అన్ని ప్రాంతాలకు చెందిన కార్మికులు పని చేస్తున్నారనీ, అందుకే ఈ ప్రాంతం మినీ ఇండియాగా పేరుగాంచిందని వివరించారు.

ఈ ప్రాంతంలో 1710 పరిశ్రమల్లో లక్షా 80వేల మంది కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని చెప్పారు. అత్యధిక కంపెనీల్లో వలస కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని తెలిపారు.

సంగారెడ్డి జిల్లాలోని జోగిపేట పట్టణంలో 1922లో మాడపాటి హనుమంతరావు నేతృత్వంలో గ్రంథాలయ ఉద్యమం ప్రారంభమైందని చుక్క రాములు చెప్పారు. ఈ స్ఫూర్తితోనే ఆంధ్ర మహాసభ ఏర్పడిందనీ, వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఆంధ్ర మహాసభ చేసిన పోరాటాలు ప్రేరణగా నిలిచాయని వివరించారు. 1945 కంటే ముందే జోగిపేట ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ శాఖ ఏర్పడిందని అన్నారు. పార్టీ దళాలు, పుచ్చలపల్లి సుందరయ్యతో కలిసి కేవల్ కిషన్ మెదక్ ప్రాంతంలో ఉద్యమాలు నిర్మించాయని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1952లోనే పీడీఎఫ్ అభ్యర్థులు విజయం సాధించారని గుర్తు చేశారు.

ఈ మహాసభల స్ఫూర్తితో రాష్ట్రంలో భవిష్యత్ ఉద్యమాలకు పునరంకితమవ్వాలనీ, వామపక్ష ప్రజాస్వామిక ఉద్యమ శక్తులు బలోపేతం కావడానికి అవసరమైన ప్రాతిపదిక ఏర్పడుతుందని చుక్కరాములు ఆకాంక్షించారు.

అరుణపతాకమా.. రెడ్ సెల్యూట్

సంగారెడ్డి నుంచి అచ్చిన ప్రశాంత్

సంగారెడ్డిలోని సీతారాం ఏచూరినగర్‌లో సీపీఐ(ఎం) నాలుగో రాష్ట్ర మహాసభల ప్రారంభ సూచికగా ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మోహన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులు 'ఓ అరుణ పతాకమా.. మా ఆశయాల నవ చేతనమా.. రెడ్ సెల్యూట్..రెడ్ సెల్యూట్..లాల్ సలాం..లాల్ సలాం' పాటకు శాస్త్రీయ నత్యాన్ని ప్రదర్శించారు. వారి ప్రదర్శన ఆసాంతం ఆకట్టు కున్నది. అనంతరం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ. రాఘవులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా అమరవీరుల స్థూపానికి సీపీఐ(ఎం) కో ఆర్డినేటర్, పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, పొలిట్‌బ్యూరో సభ్యులు విజయరాఘవన్, బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు కే.హేమలత, అరుణ్ కుమార్, పుణ్యవతి, జి.నాగయ్య, చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, టి.సాగర్, డీజీ నర్సింహారావు, జాన్‌వెస్లీ, జ్యోతి, చుక్క రాములు, మల్లు లక్ష్మి, పాలడుగు భాస్కర్, పి.ప్రభాకర్, అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు, మహాసభల ప్రతినిధులు నివాళులు అర్పించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.